ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 296, పేజీలు : 10+6 వెల : 6.50

హైవేల అభివృద్ధి పనులకు ఆమోదం: గడ్కరీ 2లో

7.2 శాతానికి దిగివచ్చిన నిరుద్యోగిత రేటు 5లో

## జడ్జిల బదలీపై నిరసనలు

### జస్టిస్ దేవానంద్, జస్టిస్ రమేష్‌ల బదలీ సిఫార్సును రద్దు చేయాలి

### హైకోర్టుతో సహా విధులు బహిష్కరించిన లాయర్లు

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు నుంచి ఇద్దరు న్యాయమూర్తుల బదలీ వ్యవహారం వివాదంగా మారింది. ఈ వ్యవహారంపై హైకోర్టు న్యాయవాదులు ఆందోళన చేపట్టారు, రాష్ట్ర హైకోర్టు నుంచి న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ డి.రమేష్‌లను బదలీ చేసేందుకు కోలిజియం సిఫార్సు చేసింది. ఈ బదిలీ సిఫార్సు సరికాదంటూ న్యాయవాదులు శుక్రవారం హైకోర్టు విధులను బహిష్కరించారు. కోర్టు వెలుపల తమ నిరసన తెలిపారు. ఏపీ హైకోర్టు నుంచి ఇద్దరు న్యాయమూర్తులు బదిలీ జరిగిన తీరును గమనిస్తే ఇది వివక్షకు సాంకేతమని న్యాయవాదులు ఆరోపించారు. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి బదిలీని వెనక్కి తీసుకున్నారన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల హైకోర్టుల నుంచి ఏడుగురు న్యాయమూర్తులను ఇతర హైకోర్టులకు బదిలీ చేస్తూ గురువారం సిఫార్సు చేసింది. ఇందులో తెలంగాణా హైకోర్టు నుంచి ముగ్గురు, ఆంధ్రప్రదేశ్, మద్రాస్ హైకోర్టుల నుంచి ఇద్దరి చొప్పున న్యాయమూర్తులున్నారు. ఏపీకి చెందిన హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ డి.రమేష్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అవగా, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి కన్నె కంటి లలితను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. జస్టిస్ నాగార్జునకు మద్రాసు హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డిని పట్నా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. కొలిజియం సిఫార్సులను ఏపీ హైకోర్టు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు, బదిలీకి సిఫార్సు చేసిన న్యాయమూర్తులను వెనక్కు తీసుకుని రావాలని న్యాయవాదులు కోరుతున్నారు. హైకోర్టు న్యాయవాదుల డిమాండ్‌కు మద్దతుగా ఏపీలో శుక్రవారం రాష్ట్రమంతటా అన్ని స్థాయిల కోర్టుల న్యాయవాదులు విధులను బహిష్కరించారు.

## పట్టణ సమస్యలకు సత్వర పరిష్కారం

### కనీస మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ

### సమస్యల పరిష్కారం, అభివృద్ధికి ప్రత్యేక యాప్

### రాజమండ్రిలో వేస్ట్ టు ఎనర్జీప్లాంటు ద్వారా 7.5 మెగావాట్ల విద్యుదుత్పత్తి: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** నగరాలు, పట్టణాల్లో కనీస మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ, సమస్యలపై సత్వర పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని పట్టణాభివృద్ధి, పురపాలక శాఖలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఇందులో భాగంటా దీర్ఘకాలంలో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఇందుకోసం ఏపీ సీఎం ఎంఎస్(ఏపీ కన్‌సిస్టెంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) యాప్‌ను అమలులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఈ యాప్‌తో రియల్‌టైం మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. మరో నెలరోజుల్లో ఈ యాప్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో వేస్ట్ నుంచి విద్యుత్తును తయారుచేసే ప్లాంట్లు ఏర్పాటు చురుగ్గా సాగాలన్నారు. రాజమండ్రిలో వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ పరిధిలో 28 స్థానిక సంస్థలను కవర్ చేస్తామన్నారు. ఈ ప్లాంట్ ద్వారా 7.5 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తామన్నారు. శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోన్న యాప్ ద్వారా రోడ్లపై గుంతలు, మరమ్మత్తులు, పచ్చదనం, సుందరీకరణ, వీధిలైట్లు నిర్వహణ, పుట్‌పాత్‌లు, మురుగు కాల్వలో పూడిక తొలగింపు, భూగర్భ మురుగునీటి వ్యవస్థల నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు, వాటి నిర్వహణ, ట్రాఫిక్ జంక్షన్లు, వాటి నిర్వాహణంశాలపై పర్యవేక్షణకు వీలుకుదురుతుందన్నారు. రాష్ట్రంలోని 4,119 వార్డు సచివాలయాల పరిధిలో ఈ మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలన్నారు. వార్డు సచివాలయాల కార్యదర్శులు తమ పరిధిలో ప్రతిరోజు ఉదయం 10గంటల నుంచి 12 గంటలవరకు తనిఖీలు చేయాలన్నారు. తమ పరిధిలోని సుమారు ఆరు/ఏడుకిలో మీటర్ల మేర నిరంతర పర్యవేక్షణతో పాటు పైన పేర్కొన్న వాటిపై నిరంతర తనిఖీలు చేస్తామన్నారు. గుర్తించిన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లేందుకు పౌరులకు ఫోటోలు అప్‌లోడ్ చేసే అవకాశం ఉందన్నారు. కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కూడా తమ దృష్టికి వచ్చిన ప్రతి అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారన్నారు. మున్సిపాలిటీలోను వేస్ట్ ప్రాసెసింగ్ ప్రక్రియలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. గార్బేజ్ స్టేషన్లు కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా చర్యలు ≫2

## నేడు నింగిలోకి 9 ఉపగ్రహాలు

### 'షార్' నుంచి పిఎస్ఎల్‌వి సి-54ప్రయోగం

### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), నవంబరు 25 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు మరో కీలక ప్రయోగానికి సిద్ధమయ్యారు. శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నం సరిగ్గా 11.56 గంటలకు పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా ఒకేసారి తొమ్మిది ఉపగ్రహాలను అంతరిక్షంలోని రెండు వేర్వేరు కక్ష్యలలో ప్రవేశపెట్టేందుకు శాస్త్రవేత్తలు ప్రణాళికలు రూపొందించారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం ఉదయం 10.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రెండు నాలుగుదశల్లో ద్రవ ఇంధనాన్ని నింపడంతోపాటు రాకెట్‌కు సంబంధించిన అన్ని వ్యవస్థలను సరిచూసుకుంటున్నారు. రాకెట్, ఉపగ్రహాలు, ప్రయోగ వేదిక మరియు ట్రాకింగ్ టెలిమెట్రీ, టెలి కమాండ్ వంటి భూకేంద్ర వసతులకు సంబంధించిన అన్ని సాంకేతిక అంశాలను నిశితంగా గమనిస్తున్నారు. ఈప్రయోగంలో ఓషన్‌శాట్ సేవల కోసం ఇఓఎస్-06 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేరుస్తున్నారు. ఈ శక్తివంతమైన ఉపగ్రహం భూపరిశీలన ఉపగ్రహాలలో 6వది. ≫2



శ్రీహరికోటలో మొదటి ప్రయోగ వేదికపై పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్

## డిసెంబర్ 5న ఢిల్లీకి సిఎం జగన్

### జి20 అఖిలపక్ష సమావేశానికి హాజరు

**విజయవాడ, నవంబరు25, ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం ప్రతిష్టాత్మకంగా వచ్చే యేడాది నిర్వహిస్తున్న జీ-20దేశాల సమావేశ పూర్వ సన్నాహక సదస్సు ఈ నెల 5న ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో జరుగుతుంది. ఈ అఖిలపక్ష సమావేశానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజరవుతున్నారు. ప్రపంచంలో ఆర్థికంగా బలీయంగా ఉన్న గ్రూప్ ఆఫ్ ట్వంటీ(జీ-20)దేశాలకు 2022 డిసెంబర్ 1 నుంచి 2023 నవంబర్ 30వరకు భారత్ నేతృత్వం వహించనున్నది. ఇటీవల ఇండోనేసియాలోని బాలిలో జరిగిన జీ-20 దేశాల సమావేశంలో ఈ కూటమికి భారత్ ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్ష బాధ్యతలు ≫2



## రుషికొండలో పర్యావరణ అత్యాచారం

### ప్రకృతి విధ్వంసానికి పాల్పడ్డ జగన్ సర్కార్

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విశాఖలోని రుషికొండలో రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ అత్యాచారానికి పాల్పడిందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ విమర్శించారు. హైకోర్డు అనుమతితో శుక్రవారం ఆయన రుషికొండ తవ్వకాలను, అక్కడి నిర్మాణాలను పరిశీలించారు. రుషికొండకు కొంచెం దూరంలో నారాయణ వాహనాన్ని పోలీసులు ఆపివేశారు. అక్కడి నుంచి ప్రభుత్వ వాహనంలో ఆయన్ని రుషికొండకు తీసు కువెళ్ళారు. మిగతా వారెవ్వరికీ అనుమతి లేదని దూరంగా నిలిపివేశారు. పెద్ద సంఖ్యలో ≫2





సూళ్లూరుపేటలో మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

# నేడు నింగిలోకి 9 ఉపగ్రహాలు

పూర్తి సముద్ర అధ్యయనాల కోసం చేపట్టిన ఓషన్ శాట్ ఉపగ్రహాల్లో రెండవది. సముద్రాల అధ్యయనానికి సంబంధించి వివిధ అంశాలపై సాంకేతికపరమైన విషయాలను పరిశీలించి శాస్త్ర వేత్తలకు ఓషన్ శాట్ సేవలు అందించేలా ఇందులో శక్తివంతమైన ఉపకరణాలు, కెమెరాలు పొందుపరిచారు. ఈ ఉపగ్రహం భారతీయ మత్స్యకారులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు ఇప్పటికే అంచనాలు వేశారు. ఇఓఎస్ 06 శ్రేణిలో మూడవ తరానికి చెందిన ఉపగ్రహం ఇది. మిగిలిన ఎనిమిది సూక్ష్మ ఉపగ్రహాల్లో భూటాన్ దేశం కోసం మన ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన ఐఎన్ఎస్ 2బి ఉపగ్రహం ఉంది. ఆనంద్ అనే మరో చిన్న ఉపగ్రహం భూపరిశీలన కెమెరా యొక్క సామర్థ్యాలు మరియు వాణిజ్య అనువర్తనాలను పరీక్షించడానికి లోఎర్త్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెడుతున్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) పరిజ్ఞానాన్ని పరీక్షించడం కోసం యూఎస్‌కు చెందిన నాలుగు ఆస్ట్రో క్యాస్ట్ ఉపగ్రహాలుకూడా పిఎస్ఎల్‌వి సి-54 ద్వారా అంతరిక్షంలోకి చేరనున్నాయి. ఇదిలావుంటే అత్యంతసూక్ష్మమైన థైబోల్ట్ ఉపగ్రహాలు రెండింటిని ప్రయోగిస్తున్నారు. ఇవి రెండూ కలిసి కేవలం 1.45కిలోలు ఉండటం విశేషం. బహుళ వినియోగదారుల కోసం వేగవంతమైన సాంకేతిక ప్రదర్శనలు అంతరిక్షంలో పరీక్షించడం కోసం ఈ సూక్ష్మ ఉపగ్రహాలు ప్రయోగిస్తున్నారు. ఒక సంవత్సరం పాటు నిర్దిష్ట కార్యకలాపాలను నిర్వహించడానికి ధ్రువ స్పేస్ ఆర్బిటల్ డిప్లాయర్ వ్యవస్థను ఉపయోగించడం ద్వారా ఈ సూక్ష్మ ఉపగ్రహాలు పనిచేస్తాయి. 1117కిలోలు బరువు ఉన్న మన ఓషన్‌శాట్ ఉపగ్రహం ఐదేళ్ల పాటు అంతరిక్షం నుంచి శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తుంది.

**డిసెంబర్‌లో రెండు రాకెట్ ప్రయోగాలు: సోమనాథ్**

డిసెంబర్ నెలలో శ్రీహరికోట నుంచి రెండు రాకెట్ ప్రయోగాలు జరపడానికి సిద్ధమవుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. సూళ్లూరుపేటలో శుక్రవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. అగ్నికుల్ ప్రైవేటు సంస్థకు చెందిన సౌండింగ్ రాకెట్‌ను షార్ నుంచి త్వరలోనే ప్రయోగిస్తామన్నారు.

దీనితో పాటు ఇంతకుముందు విజయవంతం కాలేకపోయిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి) సిరీస్‌లోని రెండవ రాకెట్‌ను కూడా శ్రీహరికోట నుంచి డిసెంబర్‌లోనే ప్రయోగించే అవకాశం ఉందన్నారు. ఫిబ్రవరిలో ఎల్‌విఎం 3భారీ రాకెట్‌ను షార్ నుంచి ప్రయోగిస్తామని, 36 వాణిజ్య ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళుతుందని చెప్పారు. ప్రస్తుతం బూటాన్ దేశానికి భారత్ సహకారంతో ఒక ఉపగ్రహాన్ని రూపొందించి శనివారం మన పిఎస్ఎల్‌వి సి-54 ద్వారా ప్రయోగిస్తున్నామన్నారు. మన ఇఓఎస్ 6తో పాటు మొత్తం తొమ్మిది ఉపగ్రహాలను శనివారం ఒకే రాకెట్‌తో ప్రయోగిస్తుండగా, అందులో వాణిజ్య ఉపగ్రహాలు ఎక్కువగా ఉన్నాయని సోమనాథ్ తెలిపారు.

# సత్వర పరిష్కారం

తీసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడేళ్ళలో టిడ్కో ఇళ్ళ కోసం రూ.4500లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారుల నివేదికను అనుసరించి సీఎం జగన్ తెలిపారు, కనీసంగా మరో రూ.6వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, మంచినీరు, మురుగునీటి శుద్ది వంటి కనీస సదుపాయాలు లేకుండా టిడ్కో ఇళ్ళు గతంలో ప్లాన్ చేసారన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిపై దృష్టి పెట్టిందన్నారు. పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు, మురుగునీటి శుద్ది వంటి కనీస సదుపాయాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఇవి లేక పోతే టిడ్కో ఇళ్ళున్న కాలనీలు మళ్ళీ మురికివాడలుగా మారుతాయన్నారు. మంచి జీవన ప్రమాణాలు అందించే దిశగా మనం ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థలు. పురపాలక సంస్థల్లో రోడ్ల అభివృద్ధిని కీలకాంశంగా తీసుకోవాలన్నారు. 16762 రోడ్లుకు సంబంధించి 4396.65కిలో మీటర్ల మేరకు రోడ్ల నిర్మాణం కోసం రూ.1826.22కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు. ఎయిర్‌పోర్టుల నుంచి నగరాలకు వెళ్ళే రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విజయవాడ(గన్నవరం) నుంచి విజయవాడ నగరంలోకి వచ్చే రోడ్డును, భోగాపురం విమానాశ్రయం నుంచి విశాఖపట్టణం నగరంలోకి వెళ్ళే రహదారులు అందంగా తీర్చిదిద్దాలన్నారు. నగరం అందాలను మెరుగుపర్చేలా ఉంచాలని, రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఎంపిక చేసిన రోడ్లను ఇదే రకంగా అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దాలని సీఎం జగన్ ఆదేశించారు. మురుగునీటి జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. శుద్ధి చేసిన తరువాతనే అవి కాల్వల్లోకి, నదుల్లోకి చేరాలన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక పెట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఎక్కడెక్కడ మురుగునీటి శుద్ది సదుపాయాలు ఉన్నాయి, లేనిది గమనించాలన్నారు. అక్కడ మురుగునీటి శుద్ది కేంద్రాలను పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి స్థాయి కార్యచరణతో తనకు నివేదికను సమర్పించాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. విజయవాడ నగరంలోని కాల్వ గట్లపై ఉద్యానాల ఏర్పాటు కీలక కావాలన్నారు. వీటిని పర్యాటకులను విశేషంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గమనించి, ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణకు సంబంధించిన సమగ్ర నివేదికను తనకు అందివ్వాలన్నారు.

విజయవాడ నగరం నుంచి విమానాశ్రయాని వెళ్ళే దారికి ఇరువైపుల సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. అంబేద్కర్ పార్కుకు వెళ్ళే రోడ్లన్నింటిని అందంగా తీర్చిదిద్దాలన్నారు. వీటి తరువాత విశాఖ పట్టణంలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. త్వరగా టిడ్కోఇళ్ళను పూర్తి చేయాలని సీఎం జగన్ ఈ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల విషయంలో ఎంత మాత్రం అశ్రద్ద పనికి రాదన్నారు. వర్షాల అనంతరం దారుల పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు. పనుల విషయంలో జ్యాపం చోటు చేసుకోకూడదన్నారు.

పురపాలక, పట్టణా భివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి గుల్జార్, ఏపీసీఆర్‌డిఏ కమీషనర్ వివేక్ యాదవ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ సంపత్‌కుమార్, ఏపీజీబీసీఎల్ ఎండీ రాజశేఖరరెడ్డి, మెప్మా ఎండి విజయలక్ష్మి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.


శుక్రవారం యుపిలోని గౌతంబుద్ధనగర్‌లో యునెస్కో ఇండియా, ఆఫ్రికా హ్యాకథాన్‌లో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రూ.573.13 కోట్లతో హైవేల అభివృద్ధి పనులకు ఆమోదం

**విజయవాడ, నవంబరు25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉభయ తెలుగురాష్ట్రాలకు కేంద్రం మంచి వార్తనే చెప్పింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రూ.573.13 కోట్లుతో చేపట్టే హైవేలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఇందులో హైదారాబాద్- భూపాల పట్టణం సెక్షన్‌లో 163వ జాతీయ రహదారి విస్తరణ, నాగర్ కర్నూల్ ఇల్లా కృష్ణానదిపై ఐకానిక్ బిడ్జి అప్రోచ్ రోడ్డు, ఎన్‌హెచ్-167కేలో 2/4 లేన్ల అభివృద్ధి పనులున్నట్లు మండ్రి గడ్కరీ ట్వీటరు ద్వారా తెలిపారు. హైదారాబాద్ భూపాలపట ్నం సెక్షన్‌లో రూ.136.22 కోట్లు వ్యయంతో ములుగు జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న రెండు లేన్ల రోడ్డు విస్తరణ, పుట్‌పాత్‌ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. లక్నవరం లేక్, బోగత వాటర్ ఫాల్స్ వంటి ప్రముఖ పర్యాట స్థలాలు ఉన్న ఈ రోడ్డు విస్తరణ వల్ల తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు

**ట్విటరు వేదిక వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు గేట్‌వే కొల్లాపూర్ వద్ద ఐకానిక్ వంతెన**

మరింత మెరుగవుతాయన్నారు. రూ.436,92 కోట్ల వ్యయంతో నాగర్ కర్నూల్ జిల్లాలో కొల్లాపూర్ వద్ద కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి అప్రోచ్‌లు సహా ఎన్‌హెచ్-167కే 2/4 లేన్ల జాతీయ రహదారి అభివృద్ధి. పునరావాసం పనులన కుడా ఆమోదించినట్లు గడ్కరీ తెలిపారు. పనులను ఈపీసీ పద్ధతి చేపట్టనున్నామన్నారు. ఈ రహదారి అభివృద్ధితో హైదారాబాద్/కల్వకుర్తి నుంచి తిరుపతి, నంద్యాల/ చెన్నయి మార్గంలో 80కిలో మీటర్ల వరకు ప్రయాణదూరం తగ్గుతుందని అన్నారు. ప్రస్తుతం ఎన్‌హెచ్-44 మార్గంలో వెళు ్తన్న వాహనాలు ఈ రహదారి అభివృద్ధి పూర్త య్యాక ఎన్‌హెచ్-167కే పై వెళ్తాయన్నారు. కొల్లాపూర్ వద్ద మంజూరైన ఐకానిక్ బ్రిడ్జి తెలంగాణ-ఆంధ్రప్రదేశ్‌లకు గేట్‌వేగా మారి పర్యాటకాన్ని పెంపొందించేందుకు దోహదపడ గలదని ఆశాభావం వ్యక్తం చేసారు.

# రుషికొండలో పర్యావరణ అత్యాచారం

పోలీసులు మోహరించి రుషికొండ వైపు వెళ్ళే వాహనాలను దారి మళ్లించారు. ద్విచక్రవాహనదారులను గుర్తింపు కార్డులు అడిగి, ఎక్కడికి వెళుతున్నారంటూ ఆరా తీసి అనుమతించారు. దాదాపు గంటన్నర సేపు రుషికొండ పరిశీలించిన అనంతరం నారాయణ విలేకరులతో మాట్లాడారు. రుషికొండను పెద్దఎత్తున తొలిచివేయడం ద్వారా రాష్ట్రప్రభుత్వం ప్రకృతి విధ్వంసానికి పాల్పడిందని దుయ్యపట్టారు. దీనికి రాష్ట్ర వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. తవ్వకాల ద్వారా సహజ సిద్ధమైన రుషికొండను ధ్వంసం చేశారని అన్నారు. సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తే పునరుద్దరించడం సాధ్యం కాదని అన్నారు. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా రుషికొండలో ముఖ్యమంత్రి కార్యాలయం తరహా నిర్మాణాలు జరగడం లేదని అన్నారు. విలాసవంతమైన విల్లాలు, గదులు, ఫంక్షన్ హాలు, రెస్టారెంట్లు నిర్మిస్తున్నారని చెప్పారు. వీటి నిర్మాణం కోసం రుషికొండను ధ్వంసం చేయాల్సిన అవసరం లేదని, వేరేచోట ఎక్కడైనా వాటిని నిరి ్మంచవచ్చని అభిప్రాయపడ్డారు. వీటి నిర్మాణానికి కోర్టు నుంచి అనుమతి తీసుకున్నామని అధికారులు చెప్పినట్టు తెలిపారు. రుషికొండ నిర్మాణాలను రహస్యంగా ఉంచడం వల్ల అపోహలు ఏర్పడ్డాయని అభిప్రాయపడ్డారు. నిర్మాణ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్న కారణంతో ఎవరినీ అనుమతించడం లేదని అధికారులు చెబుతున్నారన్నారు. ఆగస్టులో రుషికొండ పరిశీలనకు పోలీసులు అనుమతించలేదన్న విషయాన్ని గుర్తుచేశారు. దీంతో కోర్టును ఆశ్రయించామని, ఆగస్టు 22న కోర్టు నుంచి అనుమతి వచ్చిందన్నారు. అయినా అనుమతి ఇవ్వడంలో పర్మాటకశాఖ ఎండి ఉద్దేశపూర్వకంగా జాప్యం చేశారని వివరించారు. క్యూబా పర్యటన నుంచి తిరిగి వస్తూ ఫ్లోరిడాలో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డగించిన విషయం టీవీల్లో స్క్రోలింగ్‌గా వచ్చిందని, దాన్ని చూసి ఉద్దేశపూర్వకంగా పర్యాటకశాఖ ఎండి రుషికొండ పర్యటనకు రావాలని వాట్సప్ మెసేజ్ పెట్టార న్నారు. చివరికి కోర్టు ధిక్కరణ కేసు వేయడంతో రుషికొండ పరిశీలనకు అనుమతించారని వివరించారు.

**రాష్ట్రంలో పరదాల ప్రభుత్వం..**
**పాలనలో పారదర్శకత లేదు**
**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ వైసీపీ పాలనలో పారదర్శకత లేదని విమరి ్ంచారు. రుషికొండ డిఫెన్స్ పరిధిలోని ప్రాంతంకాదని, దాని పరిశీలించడానికి ప్రభుత్వం నిరాకరించడాన్ని బట్టి ఏదో దాచిపెడుతుందన్న విషయం అర్ధమవుతతోందని అన్నారు. జగన్ పరదా ముఖ్యమంత్రిగా మారిపోయారని విమర్శించారు. ఆయన పర్యటిస్తున్న ప్రాంతాల్లో వేలాది మంది పోలీసులను మోహరిస్తున్నారని, రహదారులకు రెండువైపులా పరదాలు కడుతున్నారని, దుకాణాలను మూసి వేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎక్కడికి వెళుతున్నా పోలీసులతో అడ్డుకుంటున్నారని చెప్పారు. పోలీసులకు ఈ పని తప్ప వేరే పని లేకుండా పోయిందని విమర్శించారు.

**ప్రభుత్వ నిర్భంధం అప్రజాస్వామికం..**

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి:** రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి జెవి సత్యనారా యణమూర్తి మాట్లాడుతూ కొత్త రిసార్టుల నిర్మాణం పేరుతో రుషికొండని తొలిచి వేస్తున్నారని విమర్శించారు. రుషికొండ పరిశీలన విషయంలో ప్రభుత్వ నిర్భంధం అప్రజాస్వామికమని విమర్శించారు. సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ.విమల, కసిరెడ్డి సత్యన్నారాయణ, ఎస్‌కె రెహమాన్, సిఎన్ క్షేత్రపాల్, ఎండి బేగం, ఎం. మన్మధరావు, వి.సత్యనారాయణ, కె. లక్ష్మణరావు, కె.మేఘూరావు, జివేళంగినిరావు, సీహెచ్ కాసుబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డిసెంబర్5న ఢిల్లీకి సిఎం జగన్

స్వీకరించారు. ఈ సందర్భంగా 32 రంగాలకు సంబంధించి వివిధ నగరాల్లో 200కు పైగా సమావేశాలు నిర్వహించనున్నారు. భారత దేశం నేతృత్వం వహించే ఈ సమావేశాలను విజయవంతంగా చేయడం ద్వారా దేశ సత్తాను ప్రపంచానికి తెలియజేసే విధంగా కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబరు5న సమావేశం ఢిల్లీలో జరుగుతుంది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:25/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 553628
2nd Prize Rs.7000/- 88232
3rd Prize Rs.3500/-
10445 17400 29510 32960 37086
39503 47950 60182 88092 93439
4th Prize Rs.200/-
0755 1731 4158 5201 5789 6869 7195
7446 7559 8337
5th Prize Rs.100/-
1438 2641 2676 3900 4228 4407 4975
6246 7789 8479
6th Prize Rs.50/-
0085 1437 2824 4417 5610 7153 8487
0093 1476 2843 4491 5806 7178 8726
0108 1493 2849 4566 5954 7347 8912
0117 1526 3102 4605 6121 7373 9035
0134 1594 3483 4743 6126 7396 9089
0162 1615 3504 4765 6312 7432 9248
0181 1639 3591 4824 6425 7487 9395
0304 1660 3688 4933 6626 7599 9545
0462 1725 4064 4934 6664 7699 9809
0522 1776 4156 5177 6700 7802 9996
0605 1974 4176 5215 6713 7823
0801 2594 4235 5296 6847 7916
0863 2644 4264 5508 6899 8080
0882 2718 4267 5565 7036 8192
1201 2793 4392 5578 7051 8358

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 459186
2nd Prize Rs.7000/- 32229
3rd Prize Rs.3500/-
21562 21609 29652 41425 49651
60050 66499 76359 77005 86671
4th Prize Rs.200/-
1905 2788 4544 5207 5806 6182 6530
7758 7798 9890
5th Prize Rs.100/-
0002 1131 1267 2759 4163 4536 4817
6897 6913 9147
6th Prize Rs.50/-
0273 1790 3305 5177 6201 7171 8841
0389 2068 3422 5196 6240 7459 8914
0497 2131 3447 5212 6444 7556 8949
0531 2155 3609 5251 6551 7592 9170
0868 2216 3750 5557 6700 7687 9303
1013 2222 3784 5671 6789 7751 9422
1019 2415 4025 5748 6823 7766 9601
1046 2521 4043 5811 6856 7927 9658
1092 2614 4512 5848 6870 8037 9679
1143 2881 4697 5849 6918 8154 9902
1255 2906 4755 5926 6990 8233
1587 2938 4819 5959 7018 8332
1592 2968 5071 5981 7023 8782
1698 3144 5104 6075 7073 8789
1773 3254 5123 6095 7079 8821

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:25/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 151137
2nd Prize Rs.7000/- 95566
3rd Prize Rs.3500/-
06251 10661 16124 22341 27725
32079 61082 74480 85112 90324
4th Prize Rs.200/-
0437 0732 2656 3763 3988 4442 4601
7712 8489 8586
5th Prize Rs.100/-
0987 1260 1280 1882 2316 4015 5676
5815 6737 7922
6th Prize Rs.50/-
0069 0956 2254 3718 5298 7073 9419
0095 0986 2363 4001 5468 7139 9434
0105 1059 2420 4129 5804 7151 9593
0136 1289 2533 4177 6074 7495 9631
0172 1296 2662 4273 6090 7791 9702
0237 1465 2711 4289 6133 8028 9719
0338 1509 2939 4343 6197 8197 9739
0436 1544 2972 4495 6242 8450 9761
0506 1550 3270 4628 6377 8546 9812
0552 1701 3351 4722 6456 8659 9821
0583 1757 3494 5105 6596 8777
0745 1848 3507 5129 6609 8801
0751 1885 3525 5175 6686 8949
0813 1907 3627 5184 6826 9028
0834 1949 3644 5297 6908 9083

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 689759
2nd Prize Rs.7000/- 60872
3rd Prize Rs.3500/-
01487 27930 32836 43748 62184
63022 63084 69770 78369 85140
4th Prize Rs.200/-
1666 2032 2671 3550 5750 6769 7187
7538 8057 8855
5th Prize Rs.100/-
1179 2884 4154 4804 5442 5541 6982
7071 7215 9624
6th Prize Rs.50/-
0023 1035 3094 4765 6412 7896 9138
0172 1069 3095 5148 6452 7922 9344
0279 1279 3255 5180 6661 7928 9429
0446 1527 3268 5283 6665 8080 9604
0571 1607 3393 5463 6683 8160 9745
0596 1910 3514 5485 6775 8170 9901
0648 1996 3540 5596 6788 8235 9940
0676 1998 3567 5665 7305 8367 9944
0682 2318 4020 6079 7456 8463 9958
0727 2418 4129 6121 7550 8583 9997
0737 2544 4295 6182 7582 8627
0861 2563 4330 6194 7583 8669
0934 2609 4410 6244 7662 8759
0997 2770 4456 6262 7775 8964
1024 2783 4480 6264 7840 8999

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:25/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 768243
2nd Prize Rs.7000/- 63806
3rd Prize Rs.3500/-
06099 13975 15044 32195 40761
42460 58904 80314 82722 96169
4th Prize Rs.200/-
0406 1262 1842 1843 2133 3325 4046
4579 6882 9671
5th Prize Rs.100/-
0228 1888 2967 3504 3656 5070 5832
7381 9530 9853
6th Prize Rs.50/-
0045 1359 2098 3708 5837 7390 8914
0103 1392 2099 3834 6018 7425 9000
0220 1422 2186 3964 6029 7577 9318
0281 1485 2330 4079 6097 7664 9428
0343 1490 2652 4272 6143 7772 9429
0439 1508 2726 4286 6190 7970 9494
0489 1822 3097 4299 6356 7988 9547
0624 1829 3108 4392 6673 8024 9701
0664 1834 3137 4977 6815 8291 9726
0747 1901 3210 5033 6838 8295 9830
0839 1942 3282 5278 6937 8306
1127 1974 3286 5408 7109 8473
1187 1995 3459 5450 7178 8530
1238 2037 3513 5698 7220 8738
1267 2056 3609 5769 7289 8754

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 398854
2nd Prize Rs.7000/- 08112
3rd Prize Rs.3500/-
00684 16132 20182 41008 43823
50236 53146 58548 66776 74996
4th Prize Rs.200/-
0219 0614 0732 2734 3345 3822 4482
6800 7431 8914
5th Prize Rs.100/-
0180 0235 0725 1716 1978 2109 4406
5115 5812 6042
6th Prize Rs.50/-
0050 1057 2558 4143 5963 7303 9393
0204 1076 2588 4178 5977 7369 9457
0374 1085 2608 4208 6013 7717 9508
0441 1386 2624 4221 6044 7995 9538
0445 1414 2627 4397 6060 8000 9736
0542 1490 2646 4431 6235 8040 9773
0615 1605 2723 4440 6553 8195 9826
0695 1818 2987 4471 6635 8462 9879
0697 1890 3138 4553 6668 8865 9908
0698 1962 3181 4701 6671 8940 9972
0720 1988 3259 4820 6999 8947
0801 1992 3341 4847 7026 8984
0898 2093 3368 4852 7066 9035
1031 2295 3393 5156 7202 9077
1044 2322 4064 5365 7232 9337

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:25/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 523726
2nd Prize Rs.7000/- 18220
3rd Prize Rs.3500/-
13832 18337 27815 34256 45780
50302 54227 60180 64281 74351
4th Prize Rs.200/-
0857 1209 2303 3031 3440 4030 5156
9233 9311 9921
5th Prize Rs.100/-
0457 0736 2079 2254 5597 5977 7978
8872 8998 9542
6th Prize Rs.50/-
0046 1416 2664 4000 5994 8174 9329
0071 1568 2744 4157 6201 8225 9446
0075 1575 2901 4165 6304 8260 9573
0108 1671 2934 4214 6333 8608 9582
0217 1735 3117 4228 6544 8611 9611
0485 1818 3355 4444 6569 8628 9825
0509 1935 3384 4483 6627 8662 9908
0589 2128 3390 4638 7065 8719 9931
0783 2139 3552 4718 7341 8922 9963
0849 2183 3563 4726 7555 9028 9969
0879 2250 3607 4756 7619 9037
0981 2279 3628 5440 7707 9053
1046 2300 3662 5528 8011 9072
1170 2427 3824 5781 8059 9142
1336 2590 3874 5832 8132 9144

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 259320
2nd Prize Rs.7000/- 37869
3rd Prize Rs.3500/-
05387 30319 37284 44653 49856
50446 63825 72906 89512 96168
4th Prize Rs.200/-
0109 3664 4079 5140 6823 6985 8638
8987 9584 9935
5th Prize Rs.100/-
0588 0940 1047 1779 2167 2284 3201
8129 9840 9991
6th Prize Rs.50/-
0027 1855 3622 4904 6020 7570 9453
0151 1925 3688 4919 6114 7578 9545
0165 2032 3721 4944 6223 7606 9596
0231 2197 3837 4987 6435 7663 9682
0529 2358 3957 5032 6584 7830 9772
0632 2632 4035 5044 6661 7875 9779
1105 2691 4056 5135 6737 7998 9783
1215 3058 4086 5215 7004 8108 9815
1295 3153 4119 5241 7012 8515 9887
1351 3169 4140 5391 7058 8714 9967
1352 3263 4502 5501 7120 8885
1521 3278 4541 5570 7283 8928
1636 3285 4558 5749 7428 8947
1665 3387 4608 5926 7512 9296
1772 3479 4711 6003 7523 9342

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:25/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 125543
2nd Prize Rs.7000/- 46414
3rd Prize Rs.3500/-
00928 24398 29048 33971 40478
44720 45503 59545 75116 89889
4th Prize Rs.200/-
0271 5297 5422 5784 5858 7615 8849
9092 9681 9830
5th Prize Rs.100/-
1526 1687 3162 4346 4825 5746 6284
7396 7512 9960
6th Prize Rs.50/-
0234 2314 3467 5088 6494 7782 8417
0343 2506 3696 5136 6526 7801 8583
0378 2613 3950 5219 6675 7808 9140
0602 2666 3986 5369 6741 7974 9306
0725 2733 4045 5426 6794 8065 9314
0993 2869 4194 5450 7062 8194 9443
1013 2884 4424 5668 7217 8200 9529
1100 2908 4476 5682 7225 8211 9765
1341 3077 4672 5754 7354 8229 9796
1410 3104 4844 5894 7421 8252 9871
1447 3284 4864 5947 7445 8266
1965 3289 4977 6110 7538 8304
2081 3353 4978 6228 7539 8306
2209 3435 5020 6417 7642 8321
2312 3453 5035 6490 7730 8335

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 836744
2nd Prize Rs.7000/- 53825
3rd Prize Rs.3500/-
01773 10957 24850 31020 45043
49048 56046 58064 75582 88197
4th Prize Rs.200/-
0938 1013 1365 2844 3771 6551 6988
7982 9458 9623
5th Prize Rs.100/-
0139 0188 1967 4411 4722 4986 5488
7391 8557 9392
6th Prize Rs.50/-
0087 1575 2641 3654 5014 6398 8524
0196 1578 2720 3678 5017 6486 8665
0342 1670 2949 3841 5273 6533 8745
0440 1724 2955 3896 5301 6828 9139
0495 1951 2974 3923 5330 6905 9383
0682 1971 3008 4236 5362 6932 9526
0750 2019 3119 4314 5509 6998 9550
0777 2127 3201 4504 5617 7085 9755
0807 2128 3206 4559 5736 7337 9797
0885 2133 3223 4622 5764 7430 9898
0906 2234 3315 4776 5877 7754
1416 2463 3423 4883 5918 7811
1430 2464 3573 4969 6189 8166
1531 2554 3608 4978 6233 8374
1563 2617 3620 4992 6346 8500

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:25/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 347802
2nd Prize Rs.7000/- 71524
3rd Prize Rs.3500/-
14839 25125 25730 36582 47311
58445 69407 71117 82907 93729
4th Prize Rs.200/-
1925 2163 2709 2810 3275 4860 5520
7799 8329 8598
5th Prize Rs.100/-
0130 1595 2498 2875 3221 3349 3739
3966 4608 6900
6th Prize Rs.50/-
0203 1233 2863 4208 5421 6878 8760
0277 1431 2902 4475 5561 6919 8918
0361 1494 2938 4488 5728 7011 8986
0397 1510 2996 4604 5768 7184 9034
0425 1994 3064 4727 5995 7189 9060
0473 2165 3070 4761 6074 7304 9136
0523 2234 3109 4780 6147 7420 9703
0778 2356 3336 4792 6367 7547 9812
0831 2360 3443 4913 6401 7587 9866
0832 2597 3526 4928 6421 7639 9950
0871 2749 3743 5064 6583 7644
1000 2768 3796 5119 6585 7682
1039 2805 3922 5124 6669 7828
1063 2811 3984 5177 6761 8017
1119 2847 4039 5238 6810 8100

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 681621
2nd Prize Rs.7000/- 92575
3rd Prize Rs.3500/-
13627 24116 24526 35230 35728
46491 57932 68415 79520 81220
4th Prize Rs.200/-
0413 0569 1194 1838 2414 2903 4246
5335 8179 9548
5th Prize Rs.100/-
0462 0940 0996 1688 6673 6814 7133
7331 7613 7981
6th Prize Rs.50/-
0078 1609 3083 4786 6243 7763 9326
0167 1868 3152 4820 6313 7780 9379
0193 1941 3226 4887 6325 7866 9390
0222 1977 3293 5053 6415 8204 9399
0497 2080 3326 5176 6527 8346 9504
0623 2225 3406 5302 6562 8348 9601
0709 2227 3421 5315 6643 8484 9622
0810 2345 3517 5327 6657 8595 9773
0816 2398 3547 5438 6694 8755 9789
0985 2565 3641 5471 6853 8768 9795
1008 2592 4000 5521 6894 8778
1055 2666 4128 5664 6973 8891
1240 2815 4202 5847 7080 9097
1265 2826 4689 5878 7453 9120
1272 3022 4730 6118 7593 9278

## వారం - వర్జ్యం

**26-11-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ
మార్గశిర తదియ రా.10-32; మూల సా.06-22
వర్జ్యం సా.04-51 ల 06-22
తిరిగి వర్జ్యం తె.03-20 ల 04-49
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**వృషభం:** ఆకస్మిక ధన లాభం. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**మిథునం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం.

**కర్కాటకం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. శత్రువులు మిత్రులవుతారు.

**సింహం:** ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**కన్య:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**తుల:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. అనుకున్న పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.


**ధనుస్సు:** శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. సొంతింటి కల సాకారం.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. స్త్రీలకు శుభ యోగం.

**కుంభం:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. వృధా కాలక్షేపం చేస్తారు. గృహ ప్రాప్తి.

**మీనం:** సామాన్యంగా ఉంటుంది. సాహస నిర్ణయాలు తీసుకుని అమలు పరుస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.50కోట్లు
మరణాలు-66.33 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 347
మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 14
మృతులు -0

# సిట్ నోటీసులపై తెలంగాణ హైకోర్టు స్టే

**హైకోర్టులో బిఎల్ సంతోష్‌కు ఊరట**

**సిట్ విచారణకు హాజరైన చిత్రలేఖ, ప్రతాప్‌గౌడ్ మరో ఐదుగురికి తాఖీదులు**

**రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లకు రిమాండ్ పొడిగింపు**

**హైదరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో శుక్రవారం మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈకేసులో సిట్ నోటీసులు అందు కున్న బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్‌కు హైకోర్టులో ఊరట లభించింది. సిట్ నోటీసులపై హైకోర్టు స్టే విధించింది. మరోవైపు ఈకేసులో సిట్ నుంచి తాఖీదులు అందుకున్న నంద కుమార్ భార్య చిత్రలేఖ, న్యాయవాది ప్రతాప్ శుక్రవారం సిట్ ఎదుట విచారణకుహాజరయ్యారు. ఇదే కేసులో సిట్ కొత్తగా ఐదుగురికి తాఖీదులు జారీ చేసింది. ఇంకోవైపు ఈ కేసులో అరెస్టయి నెల రోజులుగా జైల్లో వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకు మార్‌ల రిమాండు గడువును ఎసిబి కోర్టు పొడిగించింది. తమకు బెయిలు ఇవ్వాలని ఈ ముగ్గురు హైకోర్టులో దాఖలు చేసిన పిటి షన్‌ను న్యాయస్థానం విచారణకు స్వీ కరించింది. కాగా సిట్ నుంచి తనకు తాఖీదులు అందాయని వైఎస్సార్సీ రెబల్ ఎంపి రఘురామ కృష్ణంరాజు మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో అధికార టిఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిల మధ్య రాజకీయంగా యుద్దానికి దారితీసిన ఫాం హౌస్ కుట్ర కేసుపై ఓవైపు సిట్ విచారణ కొనసాగుతుండగానే మరోవైపు ఇదే కేసుకు సంబంధించి న్యాయస్థానాల్లో పోరు మొదలైంది. ఈ కేసులో మొదట అనుమానితుడుగా వుండి ఆ తరువాత నిందితుడుగా మారిన బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్‌ను ఎలాగైనా విచారణకు పిలిపించాలన్న సిట్ అధికారులు భావిస్తుండగా దీనిపై ఆయన శుక్రవారం నాడు అనూహ్యంగా హైకోర్టులో అత్యవసర విచారణకుగానూ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తనకు ఈ కేసులో ఎలాంటి సంబంధం లేదని, కావాలనే తనను ఈ కేసు లో ఇరికిస్తున్నారని, ఈ నెల 26 లేదా 28వ తేదీన తప్పనిసరిగా విచారణకు రావాలని ఆదేశించడం అన్యాయమని ఆయన తన పిటిషన్‌లో తెలిపారు. దీనిపై సంతోష్ తరపు న్యాయవాది ప్రకాష్ రెడ్డి తన వాదనలు వినిస్తూ సంతోష్‌కు రెండు నోటీసులు ఎందుకు ఇచ్చారు...? ఏ విషయంలో ఆయనను విచారణకు పిలుస్తున్నారు.. .? అనే అంశంలో స్పష్టత లేదని ఆయన తరపు న్యాయవాది హైకోర్టులో వాదించారు. రోహిత్ రెడ్డి ఫిర్యాదు మేరకు నమోదైన ఎఫ్ఐఆర్‌లో సంతోష్ పేరు లేనందున, ఆయనను నిందితుడుగా ఎలా చేరుస్తారని ఆయన వాదించారు. సిట్ అధికారులు కేవలం కక్షతోనే సంతోష్‌ను నిందితుడుగా చెబుతున్నారని, ఇది సరైన విధానం కాదని ఆయన హైకోర్టుకు విన్నవించారు. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు వ్యక్తుల్లో ఓ వ్యక్తి వాట్సాప్‌లో సంతోష్ పేరు ప్రస్తావన వున్నంత మాత్రాన ఆయన ఎలా నిందితుడు అవుతారని డిఫెన్స్ న్యాయవాది వాదించారు. దీనిపై అడ్వకేట్ జనరల్ స్పందిస్తూ ఈ కేసులో సంతోష్ ముమ్మాటికీ నిందితుడేనని తెలిపారు. ఇందుకు సంబంధించి సిట్ వద్ద అన్ని ఆధారాలు వున్నాయని, విచారణకు వచ్చేందుకు సంతోష్‌కు వున్న ఇబ్బందులు ఏమిటనేది అర్థం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత సంతోష్‌కు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులపై హైకోర్టు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై డిసెంబర్ ఐదవ తేదీన విచారణ చేస్తామని ప్రకటించింది.

# భారత రాజ్యాంగం సజీవ పత్రం

●గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా ●ఏఎన్‌యులో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



శుక్రవారం ఆచార్య నాగార్జున వర్సిటీలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఆర్.పి.సిసోడియా, పాల్గొన్న అధ్యాపకులు, పరిశోధకులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు25, ప్రభాతవార్త:** ఎన్నో విశిష్టతలు గల భారత రాజ్యాంగం సజీవ పత్రం అని గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా అన్నారు. మారుతున్న సమాజం, ప్రజల అవసరాలకు అనుగుణంగా సవరణలకు పూర్తి అనుకూలంగా ఉన్నందున భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగ మేధావుల ప్రశంసలు అందుకుంటుందని పేర్కొన్నారు. 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో డా॥బి.ఆర్.అంబేద్కర్ చైర్, న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన డా॥బి.ఆర్.అంబేద్కర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథి, కీలకోపన్యాసకులుగా సిసోడియా ప్రసంగించారు. భారత రాజ్యాంగం-తత్వశాస్త్రం అనే అంశంపై ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపొందించడానికి నాడు చేసిన ప్రయత్నాల గురించి ప్రజలకు తెలియనప్పటికీ, నేడు వారి జీవన గమనం సజావుగా సాగుతున్నందున రాజ్యాంగాన్ని సాధారణంగా తీసుకుంటున్నారన్నారు. భారత్‌తో పాటు స్వాతంత్ర్యం పొందిన పొరుగుదేశాన్ని ఉదాహరణగా పేర్కొంటూ, వారు తొమ్మిదేళ్ళ తర్వాత మాత్రమే తమ రాజ్యాంగాన్ని తీసుకురాగలరని, మనం స్వాతంత్ర్యం వచ్చిన మూడేళ్ళలోపే రాజ్యాంగాన్ని ఆమోదింపచేసుకున్నామని గుర్తు చేశారు. పొరుగు దేశ రాజ్యాంగం భాగర రాజ్యాంగ స్థాయిని అందుకోలేకపోయిందన్నారు.

మనం అనుభవిస్తున్న అధికారానికి మన రాజ్యాంగమే మూలమని వసుధైక కుటుంబం, సత్యమేవ జయతే, సర్వజన హితయ, సర్వజన సుఖాయ వంటి మన ప్రాచీన సూత్రాల ప్రకారం రాజ్యాంగం పౌరులందరికి ప్రాథమిక హక్కులకు, హామీ ఇస్తుందని సిసోడియా అన్నారు. రాజ్యాంగం అందించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనకు బాగా సరిపోతుందన్నారు. స్థిరమైన ప్రభుత్వాలు కొనసాగేలా రాజ్యాంగం స్పష్టత ఇచ్చిందన్నారు. దాని ఫలితంగానే ప్రపంచంలో భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా అవతరించిందన్నారు. ఫెడరలిజం అనేది రాజ్యాంగం యొక్క తతవ్వశాస్త్రం, ఆత్మ వంటిదన్నారు. ఒకప్పుడు భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటీష్‌లో ఇప్పుడు భారతసంతతికి చెందిన వ్యక్తి ప్రభుత్వానికి సారథ్యం వహించడంతో చరిత్ర పూర్తి వృత్తాన్ని తీసుకున్నట్లయిందన్నారు. సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ స్వభావం మన రాజ్యాంగ ప్రత్యేక లక్షణంగా ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ తత్వవేత్తగా నిలిచిన ఆచార్య నాగార్జునుడి ఖ్యాతిని కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు.

ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఫరిడవిల్లాలంటే రాజ్యాంగఫలాలను అందరికి అందాలన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వాలు ప్రతీ ఒక్కరికి దక్కాలన్నారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, అంబేద్కర్ చైర్‌ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## 2024లోనూ మళ్లీ జగనే సిఎం

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని శాసనసభా నియోజకవర్గాల్లో గెలుపును సాధిస్తుందనే ఆత్మ విశ్వాసం తమకు ఉందని ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్ర ంలో సీఎం జగన్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా తీసుకుని వచ్చిన ప్రతి నిర్ణయానికి ప్రజల మద్దతు పూర్తిగా ఉందన్నారు. సమగ్ర భూసర్వే ఓ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ముఖ్యమంత్రి జగన్ గొప్ప మనస్సుతో భూసర్వేకి శ్రీకారం చుట్టారని చెప్పారు. దేశంలో ఇది ఒక ఆదర్శమైన నిర్ణయమన్నారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ వందేళ్ళ కితం రాష్ట్రంలో భూసర్వే జరిగిందన్నారు. 14 ఏళ్ళపాటు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏ నాడు భూసర్వే నిర్వహించలేదని దుయ్యబట్టారు. ప్రతి పక్షాలు, కొన్ని ప్రసార,ప్రచురణ మాధ్యమాలు కలిసి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని పెద్దిరెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు ఎన్ని కలలు కన్నా మళ్లీ సీఎం కాలేరన్నారు. ఆ విషయం గ్రహించినందునే చంద్రబాబు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన సంక్షేమాభివృద్ధి పనులను చూసి తట్టుకునే స్థితిలో లేడన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయన్నారు. సీఎం జగన్ ప్రతి వ్యవస్థలో సంస్కరణలు చేపట్టారన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్ని చర్యలను తీసుకున్నారన్నారు. రైతుభరోసా కేంద్రాలు, సమగ్ర భూసర్వే విప్లవాత్మక సంస్కరణలన్నారు. ప్రజలందరికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అందువలనే 2024 ఎన్నికల్లో ఎవ్వరెన్ని విషప్రచారాలు సాగించిన సీఎంగా వైఎస్ జగన్మోహనరెడ్డి తిరిగి ఎన్నికవుతారన్నారు.

## మహిళలపై హింస నిరోధానికి కఠిన చర్యలు

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



**మంగళగిరి, నవంబరు 25, ప్రభాతవార్త :** మహిళలపై హింసను నిరోధించడానికి కఠిన శిక్షలు వేగంగా పడే విధంగా దిశ బిల్ ఏపి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రూపొందించడం జరిగిందని రాష్ట్ర మహిళా కమీషనర్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. నవంబర్ 25 మహిళలపై హింస నివారణ అంతర్జాతీయ దినంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళగిరి కార్యాలయంలో వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ సన్నిహితుల నుంచే మహిళలపై హింస ఎక్కువగా జరగడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న విషయమని ఐక్యరాజ్య సమితి పేర్కొనడం జరిగిందన్నారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 నివేదిక ప్రకారం దేశంలోని ప్రతి ముగ్గురు స్త్రీలలో ఒకరు వారి భర్తల నుంచి శారీరక,లైంగిక,హింస ఎదుర్కొంటున్నట్లు వెల్లడైందన్నారు. కుటుంబ హింస,గృహహింస, పనిచేసే చోట లైంగిక వేదింపులు అనేక సవాళ్ళ మధ్య మహిళలు ముందుకు అడుగులు వేస్తున్నారన్నారు. మహిళల చుట్టు ఉన్న ప్రపంచాన్ని కుటుంబం,సమాజం మార్చకుండా మహిళలపై హింసను ఆపలేమన్నారు. స్వాతంత్ర్య భారత దేశంలో ఇప్పటివరకు ఎక్కడ జరిగిన విధంగా మహిళా సాధికారిత దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత,50శాతం రిజర్వేషన్లు అమలు,30లక్షల మందికి ఇళ్ళ పట్టాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. చారిత్రాత్మక నిర్ణయాలతో మహిళలకు ఇంటా,బయట కీలకమైన వ్యక్తులుగా సమాజంలో గుర్తింపు వచ్చే విధంగా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. దిశా యాప్ ద్వారా అరచేతిలో మహిళలకు రక్షణ వ్యవస ఉథను అందుబాటులో ఉంచడం ఒక గొప్ప ముందుడుగు అన్నారు. ఆపదలో ఉండే మహిళలకు భరోసా ఇవ్వడంతో పాటు,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దిశ యాప్ ఉపయోగపడుతుందన్నారు. నేరం జరిగిన వారం రోజుల్లో చార్జ్‌షీటు దాఖలు చేయడం,అతి త్వరగా శిక్షలు పడే విధంగా దిశ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. ఆడబిడ్డలను కంటికి రెప్పలా చూసుకునే ప్రతి ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి తోడుగా సమాజం,ప్రతి కుటుంబం, మహిళలకు రక్షణ కవచంగా మారే చైతన్యం రావాలని కోరారు.



## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### శ్రీవారి దర్శనంలో ఏపి సిఎస్ సమీర్‌శర్మ

**తిరుమల, నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ తెలిపారు. ప్రధాన కార్యదర్శి హోదాలో శుక్రవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన సమీర్‌శర్మ దంపతులకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న సిఎస్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2023 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు బహూకరించారు.

## నిబంధనలు అతిక్రమించిన ఆక్రమణలపై విజిలెన్స్ కొరడా!

### తిరుమలలో దుకాణాల యజమానుల గగ్గోలు

**తిరుమల,నవంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై భక్తులను నమ్ముకుని వ్యాపారాలు సాగిస్తున్న యాజమాన్యం తమకు కేటాయించిన దుకాణాలకు సంబంధించి నిబంధనలు అతిక్రమించి స్థలాలను ఆక్రమించుకున్న వారిపై టిటిడి విజిలెన్స్, రెవెన్యూ అధికారులు కన్నెర్రజేశారు. భక్తులు నడిచివెళ్ళే మార్గాల్లో వ్యాపారాలు చేసుకుంటుం డటంతో టిటిడికి అందిన ఫిర్యాదులతో శుక్రవారం ఉదయం టిటిడి విజిలెన్స్ వింగ్ విజిఓ గిరిధర్, విజిఓ బాలిరెడ్డి,ఎస్టేట్ అధికారి, విజిలెన్స్ ఏవిఎస్‌ఓలు, విఐలు, ఆర్‌ఐల ఆధ్వర్యంలో ఒక్కసారిగా తిరుమల ఆలయానికి సమీపంలోని



కల్యాణకట్ట, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్‌ప్రాంతం, డిఎంబిరోడ్డుప్రాంతం, టెలిఫోన్ ఎక్స్చేంజి ప్రాంతాల్లో ఒక్కసారిగా దుకాణాలు ,హోటళ్ళు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాల యజమానులు ముందువైపు స్థలాలను, భక్తులు నడి చివెళ్ళే మార్గాన్ని ఆక్రమించుకుని వ్యాపారాలు సాగించుకుం టున్నారు. అంతేగాక ఈ వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంకంటే అదనంగా కొంత టిటిడి స్థలాలను ఆక్రమించ ఁకోవడంతో ఈ దాడులు కొనసాగించారు. అయితే తిరుమలలో ఈ తంతు షరా మామూలే అన్నట్లు తయారైందని, మళ్ళీ రాజకీయ నేతల ఒత్తిళ్ళు వస్తే చూసీచూడనట్లు వెళ్ళిపోతారని విమర్శలు గుప్పుమన్నాయి. శుక్రవారం పలు ప్రాంతాల్లో ఆక్రమణలపై దాడులు చేసి అక్కడ ఉన్న పలు రకాల వస్తువులు, టీ దుకాణాల వస్తువులు, హోటళ్ళకు సంబంధించిన వంట వస్తువులు, ఫోటోలు తదితరాలవి టిటిడి గోడౌన్‌కు తరలించారు. తిరుమల అంతటా విజిలెన్స్ దుకాణాల ఆక్రమణలపై దాడులుచేయడంతోవ్యాపారులు గగ్గోలుపెట్టారు.



## ఆలయాభివృద్ధికి మొదటి విడతగా రూ.2.70కోట్లు

ఆలయాభివృద్ధి పనులు పరిశీలిస్తున్న దేవదాయ శాఖ స్థపతి

**ఇంద్రకీలాద్రి, నవంబరు 25, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అభివృద్ధి పనుల నిమిత్తం 2020 అక్టోబర్ 21న మూల నక్షత్రం రోజున పట్టు వస్త్రాలు సమర్పించిన సమయములో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వనిధుల నుండి రూ.70కోట్ల రూపాయలను దేవస్థానమునకు మంజూరు చేసి, జీవోఆర్‌టి నెం.7 రెవెన్యూ (ఎండోమెంట్స్-1 డిపార్టుమెంటు తేదీ 2021 ఫిబ్రవరి 7న ఉత్తర్వులు జారీ చేయడం, అందులో భాగంగా మొదటివిడతగా ప్రస్తుతం రూ.2.70కోట్లు సిఎఫ్ఎంఎస్ ద్వారా దేవస్థానమునకు ఇచ్చుట జరిగినదని శుక్రవారం ఆలయ ఇవో దర్బమల్ల భ్రమరాంబ ఒక ప్రకటన ద్వారా తెలియచేయడం జరిగినది. ఆ క్రమంలో శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ పున:నిర్మాణ పనులను దేవదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించి ఆలయాభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయవలసినదిగా కాంట్రాక్టరు వారికి సూచనలు చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవారి పాదాలు ఊరేగింపు

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉన్నటువంటి స్వామివారి బంగారుపాదాలు శుక్రవారం ఉదయం తిరుమల నుంచి తిరుచానూరుకు పంపారు. తిరుచానూరులో జరుగుతున్న శ్రీపద్మావతి అమ్మవారి కార్తీకమాస బ్రహ్మోత్సవాల్లో గరుడసేవరోజు ఈ పాదాలు తిరుమల నుంచి తిరుపతికి పంపుతారు. శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు పాదాలను పవిత్రంగా, భక్తితో తిరుచానూరులోని పసుపుమండపం వద్దకు తీసుకెళ్ళి అక్కడ తిరుపతి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు బాబుస్వామికి అందజేశారు. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ పాదాలను అమ్మవారి ఆలయానికి చేర్చారు.

## విజ్ఞాన గిరిపై దేవస్థానం పరిధిపై సర్వే!

### 30 యేళ్లుగా నివాసమున్నాం: పరిహారాలు ఇప్పించండి

### ఎంఎల్‌ఏతో చర్చించి న్యాయం చేస్తాం: చైర్మెన్

**శ్రీకాళహస్తి,నవంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న విజ్ఞాన గిరి (కుమారస్వామి కొండ) పరిసరాల్లో దేవస్థానం భూములు ఎక్కడ వరకు ఉన్నాయి? ఆక్రమణలు ఎన్ని? అనే అంశంపై శుక్రవారం రెవెన్యూ, మున్సిపల్ అధికారులచే సమగ్ర సర్వే చేపట్టారు. దేవస్థానం భూముల పరిరక్షణలో భాగంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకాళహస్తి ఆర్‌డిఓను కలసి సర్వే జరిపించాలని కోరారు. స్పందించిన ఆర్‌డిఓ రామారావు వెంటనే రెవెన్యూ సర్వేయర్‌ను నియమించారు. శుక్రవారం అధికారులతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ కూడా పాల్గొన్నారు.

**ఆలయ పవిత్రతకు భంగం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న విజ్ఞాన గిరి కొండ దిగువన వినాయక స్వామి మండపం ఉంది. అయితే ఇది పురాతనమైనది కాబట్టి కొత్త మండపం నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. అయితే ఇక్కడ ఆలయ పవిత్రకు భంగం వాటిల్లే విధంగా కొన్ని నిర్మాణాలున్నాయని శ్రీనివాసులు వివరించారు. వాటిని తొలగించుటకు నిర్ణయించారు. శుక్రవారం సర్వేయర్ హరి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అనిల్,మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి పాల్గొన్నారు. రికార్డుల ప్రకారం విజ్ఞానగిరి స్థలాలు ఎక్కడ వరకు ఉన్నాయనే అంశాన్ని పరిశీలించారు. అయితే ఇక్కడ కొన్ని ఇళ్ళను గుర్తించారు. కానీ వాటికి రెవెన్యూ అదికారులు ఎంజాయ్‌మెంట్ సర్టిపికేట్లు జారి చేసి ఉన్నారు. అయితే కొందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెవెన్యూ అధికారులు తమకు తాత్కాలిక ఎంజాయ్‌మెంట్ సర్టిఫికేట్లు మంజూరు చేసి ఉన్నారని వివరించారు. దేవుని కోసం అవసరమైతే తాము తమ ఇళ్ళను ఇవ్వటానికి సిద్ధమే అని చైర్మెన్‌కు వివరించారు. అయితే తాము సుమారు 30 సంవత్సరాల నుంచే ఇక్కడే ఉంటూ ఇళ్ళు నిర్మించుకున్నామని నివాసాలు ఉంటున్నామని కాబట్టి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు, పక్కాగృహాలు, నష్టపరిహారాలు కట్టిస్తే తాము ఖాళీ చేయటానికి సిద్ధమే అని తమ అభిప్రాయాలను వివరించారు. దీనిపై చైర్మెన్ వారితో చర్చలు జరుపుతూ ఎవ్వరికి నష్టపరచమని నిరుపేదలను ఆదుకొనుటే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి లక్ష్యం అని ఆయన దృష్టికి తెచ్చి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఎవరి ఇళ్లు తొలగిస్తామో వారికి న్యాయం చేస్తామన్నారు.

**ప్రస్తుతానికి ఆరు ఇళ్లు అవసరం:** శుక్రవారం జరిపిన సర్వేలో ఆలయ పవిత్రను కాపాడటానికి ఆరు ఇళ్ళు తప్పని సరిగా ప్రస్తుతానికి అవసరమని అధికారులు, పాలకులు గుర్తించారు. వాటిని సేకరించే విధంగా సర్వే చేపట్టారు. అలాగే కుడివైపు ఉన్న షాపింగ్ కాంప్లెక్సు గదులు వారిహద్దుల కన్నా ముందుకు వచ్చి ఉన్నారని ఇక్కడ కళ్యాణ కట్ట నిర్మించనున్న దృష్ట్యా వాటిని కూడా సేకరించాలని సూచించారు. ఆ భవన యజమానులతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చర్చించారు. ఇక ప్రస్తుతం అర్జి గేటు వద్ద అడ్డు లేకపోవటంతో కొందరు ఇక్కడ చెత్తా చెదారాలు వేస్తున్నారని అక్కడ గోడ నిర్మాణాన్ని చేపట్టారు. ఇక్కడ గోడను నిర్మించి గ్రిల్స్ ఏర్పాటు చేసి ఆకర్షణీయంగా తీర్చి దిద్దుటకు పనులు చేపట్టారు. మాస్టర్ ప్లాన్‌లో రూ.3కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు. ఈ పరిశీలనల్లో మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్‌తోపాటు ఆలయ సూపరిం టెండెంట్ విజయసారధి, డిఇఇలు మురళీధర్‌రెడ్డి, శ్రీనివాసు లురెడ్డి ఎఇఇలు పవన్, వేణు,సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విజ్ఞాన గిరి వద్ద దేవస్థానం భూములకు సంబంధించిన సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

## బోయవాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు: లోతా

**రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త:** బోయవాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ప్రభుత్వ ఏకసభ్య కమిషన్‌ను నియ మిస్తూ జి.ఓ నెంబరు 52 జారీచేసిందని దానిని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, వారిని ఎస్టీ జాబితాలో చేర్చవద్దని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివి జన్ రాజవొమ్మంగి మండల ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణలో మండల నాయకులు కాళ్ళ రాజబాబు అధ్యక్షతన 5వ మండల మహాసభ జరిగింది. ఈసందరన్భంగా రామారావు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన బోయవాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీలో చేర్చడం వలన గిరిజనులకు తీవ్ర నష్టం జరుగు తుందన్నారు. నాన్‌షెడ్యూల్ ఏరియా గ్రామాలను 5వషెడ్యూల్ ఏరియాలో చేర్చాలన్నారు. జీ.వో నెంబరు 3కి చట్టభద్రత కల్పించాలన్నారు. మోడీ ప్రభుత్వం జాతీయ అటవీ సంరక్షణ సవరణ బిల్లు 22 రూపొందించిందని, అడవులను డి గ్రేడ్ చేస్తూ కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టే విధంగా పీసా అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నట్లు రామారావు ఆరోపించారు. మండల గిరిజన సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా కుంజం జగ న్నాథం, కార్యదర్శులుగా కోండ్ల సూరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పాండవుల సత్య నారాయణ, జర్తా లక్ష్మి, సహాయ కార్యదర్శిగా జర్తా రాజబాబు, ట్రెజరర్‌గా గూడెం మల్లిఖార్జునరావు, మరో ఎనిమిది మంది కమిటీ ఎన్నిక కావడం జరిగింది.



రాజవొమ్మంగిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు



## విజయసాయిరెడ్డి చరవాణి దొరకాలని వేడుకున్నా

### టిడిపి నేత అయ్యన్నపాత్రుడు

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో దుర్మార్గుడి పాలన నుంచి రాష్ట్రప్రజలను కాపాడమని, వైసిపి నాయకుడు, రాజ్యసభసభ్యుడు విజయసాయిరెడ్డి చరవాణి దొంగతనం జరిగినది మళ్ళీ దొరికేలా చూడుస్వామి అంటూ ప్రార్థించానని టిడిపి నేత, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. తిరుమలలో ఏడుకొండల వెంకన్నను రెండే కోరికలు కోరుకున్నానని చెప్పారు. ఢిల్లీ లిక్కర్‌స్కాంలో,విశాఖ భూదోపిడీకి సంబంధించిన ఆధారాలున్న విజయసాయిరెడ్డి విలువైన చరవాణి దారపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆ ఫోన్‌దొరకాలని వేడుకున్నానన్నారు. ఆ ఫోన్ దొరికి ఆధారాలు లభిస్తే దోచిన సొమ్ము అంతా జప్తు అవుతుందని, తిరిగి మళ్ళీ ప్రజలకే ఆ డబ్బు వస్తుంది కాబట్టి ఆ ఫోన్ త్వరగా దొరకాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. తిరుమలకు వచ్చిన అయ్యన్నపాత్రుడు కుటుంబం శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలందజేశారు.

## సమర్థవంతమైన గ్రంథాలయ సేవలను పాఠకులకు అందించాలి

### రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు

**మంగళగిరి, నవంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సమీకృత,సమగ్ర మరియు సమర్థవంతమైన గ్రంథాలయ సేవలను పాఠకులకు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రంథాలయ వ్యవస్థను పటిష్ట పరచడానికి విప్లవాత్మకమైన కార్యక్రమాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తెలిపారు. శుక్రవారం మంగళగిరిలోని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు,పౌరగ్రంథాలయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్.ప్రసన్న కుమార్‌తోకలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ సంస్కార వంతమైన జీవితానికి పుస్తక పఠనం చాలా ముఖ్యమని, రాష్ట్రవ్యాప్తంగా పౌరగ్రంథాలయాల్లో పాఠకులకు మెరుగైన సేవలు అందించేలా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నా మన్నారు. గత ప్రభుత్వాల కాలంలో గ్రంథాలయ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యంకు గురైందని,గ్రంథాలయాల సెస్ నిధులను సైతం వేరే శాఖలకు మళ్ళించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించడానికి విద్యారం గంలో సమూల మార్పులు చేస్తున్న విధంగా గ్రామస్థాయిలో గ్రంథాలయ వ్యవస్థను అందుబాటులోనికి తీసుకురావడానికి రాష్ట్రవ్యాప్తంగా 10960డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టి సమాజ అభ్యుదయానికి కృషిచేస్తున్నారన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారికి అవసరమైన పుస్తకాలను గ్రంథాయాల్లో అందుబాటులో ఉంచడంతోపాటు,లైబ్రరీలను డిజిటలైజేషన్, ఇం టర్నెట్ సౌకర్యాలతో తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న వెంటనే గ్రంథాలయాల్లో పుస్తకాలు కొనుగోలుకు రూ.15.56కోట్లు మంజూరు చేయించడం జరిగిందని,వీటిలో ఇప్పటివరకు రూ.10కోట్లతో పుస ్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఇటీవల 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14వ తేది నుంచి 20వరకు అన్నీ పౌరగ్రంథాలయాల్లో ఘనంగా నిర్వ హించామని,వారోత్సవాలను రాష్ట్ర విద్యాశాఖ ప్రారంభించా మన్నారు. వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయాల్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో 2,50,980మంది విద్యార్థులు పాల్గొన్నారని నూతనంగా 8410మంది గ్రంథాలయ సభ్యత్వం తీసుకున్నారన్నారు. రాష్ట్రపౌర గ్రంథాలయాల శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయాలకు బ్రిటిష్ లైబ్రరీ వంటి డిజిటల్ లైబ్రరీ యాప్‌లు, వెబ్‌సైట్‌లను గ్రంథాలయ సభ్యత్వం ఉన్న చదువరులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థులకు పఠనాశక్తి పెంపొందిం చేందుకు గ్రంథాలయానికి 3కిమీ పరిధిలో ఉన్న పాఠశాల్లోని విద్యార్థులను గ్రంథాలయానికి మ్యాపింగ్ చేసి వారికి సభ్యత్వం అందిస్తున్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర పౌర గ్రంథాలయాల శాఖ ఉప సంచాలకులు పీర్ అహ్మద్,సహాయ సంచాలకులు దీక్షితులు,శర్మ,గ్రేడ్ గ్రంథపాలకులు కె.నాగరాజు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ చైర్మన్ మందపాటి శేషగిరిరావు


VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)

'E' Procurement Notice No.41/VMC/CDB/2022-23 Dt.25-11-2022

1. Manufacture, Supply, Delivery and Erection of Mechanical escalator Screen across.Drain Reside Hill in Nehru Road Circle-1 area(RFP)
2. Dismantling of G+1 DSMC High school in Circle-1 area (Tender cum auction)(3 Days)
3. Engaged of hire vehicles(Box Tenders) **Est. Rs.3.50 Lakhs,** Disposal of old unused scrap materials (e-auction) download from KONUGOLU website **Est. Rs.11.56 Lakhs** (7 Days)
4. Layout works, water fountain, Greenery work, End to End paver blocks(30 works) **Est. Rs.2525.04 Lakhs** (7 Days)
5. GGMP works, drain walls(86 works) **Est. Rs.1388.74 Lakhs (3 Days)**
6. Open Gym equipments, Toilets, roads, UGD, Cremation shelter, pump sets, tractor, Ape Auto of BS(23 works) **Est. Rs.229.59 Lakhs (7 Days)**
7. UGD, Roads. Repairs, steps, culvert, storm water drain, Retaining wall, etc. (83 works) **Est.Rs.1885.40 Lakhs (14 days)**

| | |
|---|---|
| Download/Receipt of tenders for S.L.No.1 | 28.11.2022 to 12.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.2 | 28.11.2022 to 01.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.3 & 4 | 28.11.2022 to 05.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.5 | 29.11.2022 to 02.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.6 | 29.11.2022 to 06.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.7 | 30.11.2022 to 14.12.2022 |

For S.L.No.1 RFP visit site *http://vmc.ap.gov.in/search* Tenders Any addendum/corrigendum/bid clarifications/ time extension shall be issued on website only. No spare press notification shall be issued.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@*www.tenderapeprocurement.gov.in*

Sd/- For COMMISSIONER

వార్త

అన్ని బాధలను అంతం చేసేది యోగ. నియమబద్ధమైన ఆహారం, అలవాట్లు గలవారే యోగ విద్యను ఆర్జించగలరు.
–భగవాన్ శ్రీ కృష్ణ

# అమలుకాని చట్టాలెందుకు?

చేసింది చెప్పుకోవడం సులభం. కాని చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం.అలా హామీఇచ్చి ఆ తర్వాత మాట మార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. అందుకే మాట ఇచ్చేముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా?అందుకు తగిన వనరులు ఉన్నాయా? తదితర అంశాలు అన్నీ పరిశీలించుకుని మాట ఇవ్వాలి. అందులో కీలక పదవుల్లో ఉన్నవారు, అధికారంలో ఉన్న పెద్దలు మరింత లోతుగా ఆలోచించి మాట ఇవ్వాలి. ఆ తర్వాత ఎంత కష్టమైనా అమలు చేయాలి. వ్యక్తుల విషయంలోనే కాదు, ప్రభుత్వాలైనా దీనిని పాటిస్తే విశ్వసనీయత పెరుగుతుంది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటలను నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాలమీద చట్టాలు చేస్తున్నారు.అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. ఆశించిన మేరకు ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధిలేకపోవడం అనేది వాస్తవం.చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్నశ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండటం లేదు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్ని చట్టాలు చేశారో, మరెన్ని నిబంధనలు విధించారో లెక్కకే అందదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పకతప్పదు. ఫలితంగా ఆటపాటలు, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలలజీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి.పాలకుల చట్టాలు, మాటలు హామీలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదునుపెట్టి కొత్త చట్టాలను తీసుకువచ్చామని ఎన్నిసార్లు ప్రకటించుకున్నా శతకోటి దరిద్ర్యాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గంలో, ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా కరోనా రక్కసి విజృంభించిన తర్వాత భారతదేశంలో అదనంగా కోటిమందికిపైగా బాలబాలికలు ఈ కూపంలోకి నెట్టబడ్డారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన ప్పటి నుండి అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ నుంచి నేటి ప్రధాని నరేంద్రమోడీవరకు, రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, బాబురాజేంద్రప్రసాద్, అబ్దుల్‌కలాం తదితర పెద్దలందరూ బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఈ బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారు ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా బాలకార్మికుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేతవయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన భారం పనుల్లో నియమించరాదని రాజ్యాంగం స్పష్టంచేస్తున్నది. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో 1986లో పదమూడు వృత్తులకు సంబంధించి యాభైఏడు రకాల పనులు చిన్నపిల్లలతో చేయించకూడదని మరోచట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టం ప్రకారం బాలకార్మికులను పనిలో నియమించుకున్నవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఆశించిన ప్రయోజనం చేకూరలేదు. 1994లో ఆందోళనచెందిన కేంద్ర పాలకులు పటిష్టమైన చర్యలకు ఆదేశాలు ఇచ్చారు. 2000 నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని అధికారికంగా ప్రకటించుకున్నారు. అవి కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఉన్న చట్టాలతో బాలకార్మికుల నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయడం సాధ్యంకాదని భావించి 2006అక్టోబరు పదిన మరో చట్టాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే కోట్లాదిమంది బాలకార్మికుల భవిష్యత్‌కు భరోసా కల్పించి, వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలనే దిశలో నడుం బిగించారు. అలాగే బాలలను పనులలో నియమించుకునే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతోపాటు జైలుశిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ వేలాది మంది బాలకార్మికులకు విముక్తి కలిగించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడ వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న బాలలను ఎందరినో బయటకు తీసుకువచ్చి వారివారి రాష్ట్రాలకు పంపారు. ఇందులో పోలీసులు కూడా ఎంతో కృషిచేశారు.కానీ అలావెళ్లిన వారు తిరిగి పాతపనులలోకే ఏదో మార్గం ద్వారా చేరిపోతున్నారు. ఒక్క విషయం పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.లేతవయసులో చదువుసంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసికక్షోభకు గురవుతున్నారో విజ్ఞతతో ఆలోచించాలి. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితేననేది కాదనలేని వాస్తవం. ఆకోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలను వదిలిపెట్టి చట్టాలు తెచ్చుకున్నాం,అమలు చేస్తున్నామని చెప్పుకుంటుంటే మనలను మనం మోసం చేసుకోవడమే.

చాలా మంది యువకులు యుద్ధం గురించి చాలా గొప్పగా ఆలోచిస్తారు. కానీ నిజానికి అదొక నరకం.



జనరల్ విలియం షెర్మన్

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమలో పడిపోతారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### ఎన్నికల కమిషన్ స్వతంత్రత

ఎన్నికల కమిషనర్ పదవులు భర్తీ చేయడానికి కొలీజియం తరహావ్యవస్థ ఉండాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ కొనసాగిస్తూ సుప్రీంకోర్టుచేస్తున్న కీలకవ్యాఖ్యలు ఎంతో ప్రాధాన్యత గలవి. ఈతరహా ప్రతిపాదన గతంలో లా కమిషన్ చేసినప్పటికీ, నేడు న్యాయస్థానం పరిశీలిస్తున్న సందర్భంగా ఎన్నికల కమిషన్ పనితీరుపై చర్చలు సాగుతున్నాయి. ఎన్నికల కమిషనర్‌గా తమకు తలాడించే వ్యక్తులను ఎంపిక చేయడంతో పాటు వారిని ఎక్కువ కాలం పదవిలో కొనసాగే వీల్లేకుండా ప్రభుత్వం తీసుకునే జాగ్రత్త వల్ల ఆ రాజ్యాంగ సంస్థ పనితీరు దెబ్బతింటున్నట్లు సుప్రీంకోర్టువ్యాఖ్యానించింది. కాబట్టి సుప్రీంకోర్టు జడ్జి కూడా ఎంపిక ప్రక్రియలో వుంటే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. అయితే పూర్వ ఎన్నికల అధికారి శేషన్ తరహా ముక్కుసూటి అధికారులు ఆ స్థానంలో ఉంటే మంచిదని చెప్పడం అంత బాగా లేదు.

*- జి.శంకరరావు, పార్వతీపురం*

### చౌకబారు విమర్శలు తగదు

రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రతిపక్ష నేతపై అసత్య చౌకబారు విమర్శలు చేయడం సరికాదు. పార్టీ సమావేశంలో ఏమి మాట్లాడినా అది వేరే విషయం. ప్రభుత్వాధికారులు ప్రభుత్వకార్యక్రమాల్లో పాల్గొంటున్న సందర్భంలో అభివృద్ధి గురించిచెప్పాలి.కానీ రాజకీయ, వ్యర్థ ప్రేలాపనలు చేయకూడదు. మామకు వెన్నుపోటు అంటూ పాత చింతకాయపచ్చడిలా వ్యాఖ్యానించారు.అసలుఅది వెన్నుపోటు కాదు.తిరుగుబాటు. ఆ రోజు జరిగిన తిరుగుబాటును అన్ని రాజ్యాంగ వ్యవస్థలుగుర్తించాయి.ధృవీకరించాయి.ఇంకా వెన్నుపోటు అనడం పసలేని విమర్శ అవుతుంది.

*-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా*

### మాటలే కానీ చేతలు లేవు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌అవినీతి అక్రమాలపై ప్రసంగాలు ఆ పార్టీపై అనేక విమర్శలు చేస్తుంటుంది. బిజెపి ప్రతిపక్షాలు ప్రభుత్వాలను కూడా అదేవిధంగా విమర్శిస్తుంటుంది. ఆపార్టీ అగ్రనాయకులు అందుకోసమే తరచూ రాష్ట్రాలలోపర్యటిస్తుంటారు.అయితే ధరలను తగ్గించలేని, నల్లధనాన్ని వెనక్కి రప్పించలేని పేదల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమచేయలేని, రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేని రైతుల ఆదాయం రెట్టింపు చేయలేని, ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేని బిజెపి నాయకులకిప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రభుత్వాలను విమర్శించే హక్కు ఉంటుందా?

*-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్*

### పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వంద నగరాలలో ఢిల్లీ,పూణె, అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలు స్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్యకారకాలుగా మారాయి.ఏళ్లతరబడిగా పరిశ్రమలు వెదజల్లే వాయు, రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతుచిక్కని వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయన వ్యర్థాలు భూమిమీద పచ్చటి పంట పొలాలను, చెరువులను,కుంటలను,గాలిని కలుషితం చేస్తున్నా, ప్రజల ఉసురు తీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి.

*-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం*

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి.అనేక కోటలు, బురుజులు కాలగమనమున కూలిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలాగంధుల ఖిల్లా, వరంగల్‌లో రాతి స్తంభాలు, రామప్ప వేయిస్తంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్పకళాసంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చారిత్రాత్మక, సుందరమైన కట్టడాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఎంతగానో ఉంది. తక్షణమే శిథిలావస్థకి చేరుకున్న పురాతన కట్టడాలను గుర్తించి మరమ్మతు చేయాలి.

*-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా*

### ప్రమోషన్లు కల్పించాలి

కొన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రమోషన్ కొరకు ఏళ్లతరబడి ఎదురు చూడవలసినపరిస్థితి ఏర్పడినది. అన్ని అర్హతలుఉండి ప్రమోషన్‌అనేది చాలామందికి అందని ద్రాక్షగా మారింది. చాలామంది ఒకే పోస్టులోనే ఎక్కువ సంవత్సరాలు ఉండిపోతున్నారు.కొద్దిమంది అదేపోస్టులో రిటైర్డ్ కూడా అయిపోతున్నారు. ఇలాంటి ఉద్యోగులను ఎరవేయడానికి,మేము అధికారంలోకి రాగానే మీకు ప్రమోషన్‌లు ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాలు నీటిమూటలు అయిపోతున్నాయి.

*-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్*

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంకెన్నాళ్లీ కష్టాల 'సాగు'

**వ్యవసాయంకాక మరేదైనా జీవన విధానం ఎన్నుకోగలిగినా, లభించినా చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అధికశాతం రైతులు వ్యవసాయాన్ని విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. మొత్తం మీద వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉన్నదనేది కాదనలేని వాస్తవం. ఇంకొకపక్క కలుషితమైన గ్రామీణ రాజకీయాలు ఈర్ష్యాద్వేషాలు ఫలితంగా అనేక గ్రామాల్లో గ్రామీణులు ప్రశాంతంగా బతకలేకపోతున్నారు. ఆటుపోట్ల మధ్యవందలాది మంది బలైపోతున్నారు. వలసలు పెరిగిపోతున్నాయి. సకాలంలో సరైన పెట్టుబడిపెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ మరొకసారి ప్రకృతి పర్యావరణం వల్ల నష్టపోతూ అప్పుపుట్టక, ఇల్లుగడవక, ఎన్ని లక్షల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మను చంపుకొని అవమానాలు భరిస్తూ జీవచ్ఛవంలా బతుకువెళ్లదీస్తున్నాయో చెప్పలేం.**

**దామెర్ల సాయిబాబ**

ఎవరి గోల వారికి ఆనందం అంటారు. మొన్నటివరకు మునుగోడు ఉప ఎన్నిక, ఆ తర్వాత దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల శాసనసభలకు జరుగుతున్న ఎన్నికలు, రాబోయే సాధారణ ఎన్నికలకు వ్యూహప్రతివ్యూహాలు, ఎత్తులు పైఎత్తులు, ఇంకొకపక్క ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ,ఐటి, తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలు,మరోవైపు రాష్ట్రాల ఆధీనంలోని ఎసిబి, సిఐడి, సిట్‌ల దర్యాప్తులతో రాజకీయ పార్టీల నేతలు మునిగితేలుతుంటే సామాన్యుడు అనేక సమస్యలతో అతలాకుతలం అవుతున్నా పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. ఢిల్లీనుండి గల్లీ వరకు ఈ దాడులపైనే చర్చోపచర్చలు జరుగుతున్నాయి. దేశంలో కానీ రాష్ట్రాల్లో కానీ ఇక ఏ సమస్యలు లేనట్లు అందరి దృష్టి వీటిపైనే కేంద్రీకృతమైంది. వాస్తవంగా చూస్తే దేశం అనేక గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నది.కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం నుండి ఇంకా సామాన్యుడు కోలుకోలేదు. ఆరోగ్యపరంగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్నదనే ఆందోళన కలుగుతున్నది.కరోనా సమయంలో అంతటి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొని నిలబడ్డ వ్యవసాయరంగం గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. వ్యవసాయరంగం రోజురోజుకు కుదేలైపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది.అన్నదాతల పరిస్థితి రానురాను ఆందోళనకరంగా తయారౌతున్నది. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, ఎన్నికల ప్రణాళికల్లో స్పష్టమైన విధానాలు ప్రకటించిన పార్టీల నాయకులు అధికారంలోకి రావడానికి వాటిని మరిచిపోవడం ఆనవాయితీగా మారిపోతున్నది. ఎన్నికల ముందు చెప్పున్న మాటలు చేస్తున్న వాగ్దానాలు,పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం కూడా రైతులకు పూర్తిగా తెలుసు. గత ఏడున్నర దశాబ్దాలుగా ఈ తంతు జరుగుతూనే ఉంది. తమను అలా ఎవరు ఎంతకాలం మోసంచేసినా, తమలోతాము కుమిలిపోవడం తప్ప అన్నదాతలు నోరు విప్పరు. బాధ కలిగినప్పుడు ఏడిస్తే కొంత ఉపశమనం లభిస్తుందంటారు. అందుకే ఎవరైనా చనిపోయినప్పుడు వారి ఆత్మీయులు ఏడుస్తుంటే ఆపకుండా ఏడవనిస్తారు. దీంతో వారికి కొంత బాధ, భారం తగ్గినట్లు భావం కలిగి ఊరట చెందుతారు.అలాగే కొన్ని సందర్భాల్లో బాధ, నష్టం కలిగించిన వారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. వారిని కొట్టడంతోనో, తిట్టడంతోనో, లేక వారికి రెట్టింపు నష్టం చేయడంతోనో కొందరు సంతృప్తిచెందడం పరిపాటి. అలాంటి వారిపై చర్యలు తీసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు మళ్లీ రోదనే శరణ్యం. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా, సమస్య పరిష్కారం మాత్రం కనుచూపు మేరలో కన్పించదు. అలాంటి పరిస్థితుల్లోనే గత్యంతరం లేక ఆత్మహత్యలవైపు మొగ్గు చూపుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశం మొత్తం మీద రైతుల పరిస్థితి ఇలానే ఉంది. ప్రకృతిపెట్టే ఇక్కట్లు కొన్ని అయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కొనడానికి మానవుడు మానసికంగా కొంతమేరకు సిద్ధమవుతుంటాడు. అందులో భాగంగానే తుఫాన్ బీభత్సాలు, కరవు, కాటకాలతో వచ్చే బాధను మోయగలుగుతున్నారు.కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మనుషులు చేస్తున్న మోసాలను భరించలేకపోతున్నారు. అలాగని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. అందుకే దుఃఖించడం నేర్చుకుంటే సరిపోతుందనే భావనతో ఎంతో అనుభవంతో మన పెద్దలు ముందు చూపుతో చెప్పి ఉండవచ్చు. రైతుల కష్టాలు విత్తే దగ్గర నుంచి ఆరంభమై విక్రయించేవరకు కొనసాగుతూనే ఉన్నాయి. నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి,పెట్టిన పెట్టుబడి సర్వంకోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక బాధ్యులైన వారిని నిలదీస్తే దాడి చేయడానికి వచ్చారని కేసులు పెట్టి పోలీసులకు పట్టిస్తారనే భయంతో ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో మౌనరోదనకు గురవుతున్నారు. ఇందుకు ఎన్నో సంఘటనలు ఉదహరించవచ్చు. గతంలో ఎన్నోవ్యయప్రయాసలకు ఓర్చి పండించిన పంట ఇంటికి చేరుకోగానే హమ్మయ్య అంటూ ఊపిరిపీల్చుకునే రైతన్నలకు ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. పండించిన పంటలు మార్కెట్‌కు

**ఒక్క మాట**

వచ్చి ధర నిర్ణయమై డబ్బులు చేతికి వచ్చేంతవరకు టెన్షన్‌లోనే బతుకుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తెలంగాణలో వరికోతలు దాదాపు పూర్తయిపోతున్నాయి. వరిధాన్యం ఊహించని రీతిలో దిగుబడులు వచ్చాయి. ఇది కొంతవరకు ఆశాజనకంగా ఉన్నా ఆ ధాన్యం అమ్ముకోవడం కష్టసాధ్యమవుతున్నది. బస్తాలు లేవని కొంతకాలం, హమాలీల కొరత ఉన్నదని మరికొంతకాలం, ట్రాన్స్‌పోర్టు ఇబ్బందులని ఇలా ఏదోఒకసాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారు.ఇక డబ్బులు ఎప్పుడిస్తారో తెలియదు.ఈధాన్యం అమ్ముకొని, మళ్లీ రబీసాగుకు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఖరీఫ్ ధాన్యం ఇంకా అమ్ముకోలేని పరిస్థితిలో ఉంటే రబీ సాగుకు పెట్టుబడి ఎలా తేవాలో వారికి అర్థం కావడం లేదు. కొనుగోళ్లలో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీకావు. రాత్రివేళల్లో భరించలేని చలిలో, వరి ధాన్యం కుప్పల మీదనే కాపలా కాసుకుంటున్నారు. ఒకటి, రెండు రోజులు కాదు.వారాల తరబడి కళ్లాల్లోనే ఉండాల్సి వస్తున్నది. కుప్పల మీదనే ప్రాణాలు వదిలిన అన్నదాతలుఎందరో ఉన్నారు. నెల్లూరు జిల్లాలో రైతులు విలేకర్ల సమావేశం పెట్టి దళారులు తమవద్ద కొన్న ధాన్యానికి డబ్బు చెల్లించడం లేదని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇదంతా ఒక ఎత్తైతే ఇటీవల పెరిగిన కూలీల సమస్య రైతులను కృంగదీస్తున్నది.గ్రామీణఉపాధి హామీ పథకం ఏమేరకు ఉపయోగపడిందో కానీ వ్యవసాయాన్ని మాత్రం తీవ్రసంక్షోభంలోకి నెట్టివేసింది. కూలీలు దొరక్కపోయినా, దొరికినా రెట్టింపు ధరలకు డిమాండ్ చేసినా ఏమీచేయలేని దయనీయ పరిస్థితి.ఇలా అన్నివైపుల నుంచి బాధలు ఎక్కువైతేతమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఆనాటి పెద్దలు చెప్పిన ఏడుపులు కూడా వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. ఏ రైతు వ్యవసాయంతో సంపూర్ణ, సంతృప్తితో లేదు. వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతుకుతున్న రైతులు రోజురోజుకు చితికిపోతున్నారు. అయితే వ్యవసాయంతోపాటు మరో చిన్న ఉద్యోగమో, వ్యాపారమో చేస్తున్న కుటుంబాలు మాత్రం ఈనాడు పల్లెసీమల్లో కొంతవరకు ఆర్థిక స్థిరత్వంతో ఉన్నారు. వ్యవసాయం కాక, మరేదైనా జీవన విధానం ఎన్నుకోగలిగినా, లభించినాచిన్న, పెద్ద అనే తేడా లేకుండా అధికశాతం రైతులు వ్యవసాయాన్ని విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. మొత్తం మీద వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉన్నదనేది కాదన లేని వాస్తవం. ఇంకొకపక్క కలుషితమైన గ్రామీణ రాజకీయాలు ఈర్ష్యాద్వేషాలు ఫలితంగా అనేక గ్రామాల్లో గ్రామీణులు ప్రశాంతంగా బతకలేకపోతున్నారు. ఆటుపోట్ల మధ్యవందలాది మంది బలైపోతున్నారు. వలసలు పెరిగిపోతున్నాయి. సకాలంలో సరైన పెట్టుబడిపెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ మరొకసారి ప్రకృతి పర్యావరణం వల్ల నష్టపోతూ అప్పుపుట్టక, ఇల్లుగడవక, ఎన్ని లక్షల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మను చంపుకొని అవమానాలు భరిస్తూ జీవచ్ఛవంలా బతుకువెళ్లదీస్తున్నాయో చెప్పలేం. యేడాది పొడుగునా కుటుంబానికి అయ్యే అన్ని ఖర్చులు వ్యవసాయం మీదనే రాబట్టుకోవడం కష్టసాధ్య మవుతున్నది. పిల్లల చదువులు, మందులు, బట్టలు, తదితర అన్ని ఖర్చులకు రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడాల్సింది. ఈ ఖర్చులన్నీ విపరీతంగా పెరిగిపోయాయి.కానీ వ్యవసాయం మీదవస్తున్న ఆదాయం అంతంతమాత్రమే. అందుకే కొందరు రైతులు మిర్చి,పత్తి లాంటి అధికఆదాయం ఉండే వాణిజ్యపంటల వైపు మొగ్గుచూపి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. వాణిజ్యపంటల సాగు ఒక జూదంలా తయారైంది.ఈ వ్యవసాయ జూదంలో వేలాది మంది రైతులు చనిపోతున్నా మరోదారి లేక దానిని కొన సాగిస్తున్నారు. పంటలు సమృద్ధిగా పండి ఆర్థికస్థితి బాగుపడాలంటే రుణవసతి, నాణ్యమైన విత్తనాలు, కల్తీలేని క్రిమిసంహారక మందులు, ఎరువులు, నీటివసతి, వీటన్నింటికంటే మించి గిట్టుబాటు ధర ప్రధానమైనవి. ఇందులో ఏ ఒక్కటి లోపం జరిగినా రైతుదెబ్బతినక తప్పదు. కేంద్ర,రాష్ట్ర పాలకులు రైతుల విషయంలో మనసుపెట్టి ఆలోచించాలి. వారికి ఉన్న ఏకైక ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. ●

# పర్యావరణంపై మరో ప్రతిజ్ఞ

**డా.డి.వి.జి.శంకర రావు**

ఈజిప్టులో ప్రపంచదేశాల 27వ పర్యావరణ సదస్సు ముగిసింది. కాప్–27గా పిలవబడే ఈ సదస్సులో పర్యావరణ దుష్ప్రభావాలకు లోనయ్యే దేశాలకు పరిహారం రూపంలో సాయం చేయడానికి ఉద్దేశిస్తూ ఒక నిధిని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. కేవలం ప్రకటన చేశారు తప్పించి ఆ నిధుల సమీకరణ, వినియోగం తదితర విధి విధానాలు చర్చించలేదు. ఆ విషయాలన్నీ వచ్చే యేడాది జరగబోయే సదస్సులో చర్చించి నిర్ణయిస్తారు. ప్రస్తుతానికి ఇలాంటి ఒక నిధి ఏర్పాటు చేయాలన్న భావన రావడమే గొప్ప. పేద దేశాలన్నీ కలిసి ఒత్తిడి తీసుకురావడం వల్లనే ధనిక దేశాలు ఒప్పుకున్నాయి. కానీ నిధి కార్యరూపంలో రావడానికి ఎంత మోరాయిస్తాయో చూడాల్సిఉంది. ఎందుకంటే ఇప్పటి వరకూ జరుగుతున్న సదస్సుల్లో తీసుకుంటున్న నిర్ణయాలు కాగితాల మీదనే ఉంటున్నాయి తప్పించి అమలు కావడం లేదు. పర్యావరణంపై అమెరికా, యూరప్ లాంటి దేశాల చిత్తశుద్ధి అలాంటిది మరి. ఆయా దేశాలు పర్యావరణంపై పూచీ పడడం, పడాల్సి ఉండడం పరోపకారి బుద్ధితో చేయాల్సిన కార్యక్రమం కాదు. చేసిన నష్టానికి పరిహారంగా చేయాల్సిన నైతిక బాధ్యత. తప్పించుకోలేని బాధ్యత. పారిశ్రామికీకరణ పేరుతో పర్యావరణాన్ని ధ్వంసం చేసి




ప్రపంచాన్ని ప్రమాదంలోకి నెట్టినందుకు చెల్లించాల్సిన మూల్యం. తిలాపాపం తలా పిడికెడులా అన్ని దేశాలకూ ఇందులో బాధ్యత ఉన్నా, ఎక్కువ నష్టం కలుగ చేసినందుకు ధనిక దేశాలు ఎక్కువ పూచీపడాలి. ప్రకృతి నుండి వారు తోడుకున్నంతా తోడుకొని ఇప్పుడు అన్ని దేశాలకూ ఉద్గారాల విషయమై ఒకే స్థాయి నియమాలు వర్తిస్తాయనడం మోసం. మిగిలిన దేశాలు ప్రత్యామ్నాయ ఇంధనంవైపు మళ్లడానికి నిధులెక్కువ అవసరం. ఆ సాయం వారందించాలి. అలాగే పర్యావరణం దెబ్బతిన్న కారణంగా ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయి. ఒకవైపు వరదలు మరోవైపు కరవులతో ప్రపంచదేశాలు నష్టపోతున్నాయి. నష్టానికి బాధ్యత వహిస్తూ వారికి అందించబోయే నిధుల్లో ధనిక దేశాలు పెద్దపాత్ర తీసుకోవాలి. పూర్వ పారిశ్రామికీకరణ దశలో భూగోళానికి ఉన్న వేడిమికి ఒకటిన్నర సెంటిగ్రేడు కన్నా ఎక్కువ పెరగనియ్యరాదన్న గమ్యం చేరుకోవాలంటే అందులో ముఖ్య భూమిక పోషించాల్సింది పర్యావరణానికి ఎక్కువ నష్టం కలుగుచేసిన, కలుగచేస్తున్న అమెరికా, యూరోప్, చైనా తదితర ధనిక దేశాలే.కనుక ధనిక దేశాలే పర్యావరణ పరిరక్షణకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను చేపట్టాలి. అవసరమైన నిధులను ఏర్పాటు చేసేందుకు ధనిక దేశాలు ముందుకు రావాలి. బాధ్యతా అంతా పేదదేశాలపై వదలకుండా మొత్తం బాధ్యతను ధనిక దేశాలే చేపట్టాలి. ●

# జనహితమే రాజ్యాంగ లక్ష్యం



**సుంకవల్లి సత్తిరాజు**

భారతదేశంలో మరో ఏడాదిలో చైనా జనాభాను అధిగమించి, ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించబోతున్నది. అయితే పెరిగిన జనాభాకు సరిపడా మౌలిక సదుపాయాలు కల్పించడంలో, విద్య, ఉపాధి అవకాశాల విషయంలో మనదేశం ఇంకా వెనుకబడి ఉన్నమాట వాస్తవం. ఆర్థిక అసమానతలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. మధ్యతరగతి ప్రజల జీవితాలు అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నాయి. అవినీతి జాఢ్యం ఇంకా సమసిపోలేదు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల గొంతు మూగబోతున్న కఠినవాస్తవం కాదనలేం. మద్యం, ధనం, ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించడం దురదృష్టకరం.ప్రజల్లో విద్యావంతుల శాతం పెరిగింది. ఆలోచించే శక్తి సామర్థ్యాలు భారత పౌరుల్లో పుష్కలంగా ఉన్నాయి. అయినప్పటికీ మేధావులు సైతం వర్తమాన పరిస్థితులపై నోరు మెదపలేకపోతున్నారు. రాజకీయ పండితులు సైతం మౌనముద్ర వహిస్తున్నారు. విద్యావంతులు మనకెందుకులే అనే భావనతో ముఖాశంగా ఉంటున్నారు. ఓటర్లు కూడా రాజకీయ నాయకులిచ్చే డబ్బుకోసం ఎదురు చూడడం ప్రజాస్వామ్యానికి విఘాతం. రాజకీయ చైతన్యవంతులు, మేధావులు ఎన్నికలఖర్చు భరించలేక పోటీకిదూరంగా ఉంటున్నారు.దీనికి కారణం ఏమిటి? ఇది రాజ్యాంగ వైఫల్యమా? ప్రజాస్వామ్య పతనమా?అనే సంశయం కలగడం సహజం. రాజ్యాంగం, రాజ్యాంగం ద్వారా ఏర్పడిన వ్యవస్థలను నిందించడమాని, ప్రతిఒక్కరూ నేటి పరిస్థితులపై విశ్లేషణ చేయాలి. రాజ్యాంగం ద్వారా ఏర్పడిన హక్కుల పరిరక్షణకు, ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడకు ప్రభుత్వాలు, ప్రజలు సమిష్టి బాధ్యతతో మెలగాలి. రాజ్యాంగం ప్రజల విశాల ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ప్రపంచంలో ఎన్నోరాజ్యాంగాలు అమల్లో ఉన్నాయి. రిపబ్లికన్ ఆఫ్ శాన్ మారినో ప్రపంచంలో అత్యంత పురాతన రాజ్యాంగం కలిగి ఉంది. అమెరికా రాజ్యాంగం 1789లో అమల్లోకి వచ్చింది. 230 సంవత్సరాల చరిత్రగల అమెరికా రాజ్యాంగంలో ఇప్పటివరకు కేవలం 27 సవరణలు మాత్రమే జరిగాయి. భారత రాజ్యాంగానికి సుమారు 73 సంవత్సరాల చరిత్ర ఉంది. అయితే ఇప్పటివరకు భారత రాజ్యాంగంలో 105 సవరణలు జరిగాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు జరగడంసహజం. అయితే ఈ మార్పులు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా జరగరాదు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ వ్యవస్థలు అతికీలకం. ఈ కీలకమైన వ్యవస్థలు అందరి సహకారంతోనే మనుగడ సాగించగలవు. మనం రూపొందించుకున్న వ్యవస్థలను మనమే కాపాడుకోవాలి. ఈ యేడాది నవంబరు 26వ తేదీన 73వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా రాజ్యాంగం గురించి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల గురించి ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి రేఖా మాత్రంగానైనా స్పృశించడం మన కనీస బాధ్యత. మన కోసం మనం ఏర్పాటు చేసుకున్న విధివిధానాలు సమగ్ర రచనా సారాంశమే 'రాజ్యాంగం'. నీరు ఏ పాత్రలో పోస్తే ఆ పాత్ర ఆకారాన్ని సంతరించుకుంటున్నట్లు మనం ఏ దృష్టితో ఆలోచిస్తామో, రాజ్యాంగం కూడా అదే విధంగా మనకు సాక్షాత్కరిస్తుంది. రాజ్యాంగాన్ని సక్రమంగా అమలుపరిస్తే, ప్రజాప్రయోజ




నాలు కాపాడబడతాయి. రాజ్యాంగంలోని నిబంధనలను గాలికి వదిలేసి, రాజ్యాంగాన్ని విమర్శించడం సబబుకాదు. లోటుపాట్లను చట్టసభ సభ్యుల ఆమోదంతో సరిదిద్దుకునే అవకాశం రాజ్యాంగం కల్పించింది. ఓటు బ్యాంకు ఆధారిత రాజకీయాల ద్వారా రాజ్యాంగస్ఫూర్తికి విఘాతం కలిగే ప్రమాదం ఉంది.ఇతర దేశాల రాజ్యాంగాల కంటే భారతదేశ రాజ్యాంగం అతివిశిష్టమైనది. పలు దేశాల రాజ్యాంగాలను సునిశితంగా అధ్యయనం చేసి, అందులోని కొన్నిముఖ్యాంశాలను భారత రాజ్యాంగంలో పొందుపరచడం గొప్ప విషయంగా పేర్కొనాలి. మనదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనది. రాజ్యాంగంలో పొందుపరచబడ్డ నియమ నిబంధనలకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్రాలు పరిపాలన సాగించాలి.దేశ భద్రత దృష్ట్యా కేంద్రానికి ఎక్కువ అధికార బాధ్యతలు అప్పగించబడ్డాయి. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ సజావుగా జరగడానికి విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. దేశంలో పరిపాలన సజావుగా సాగడానికి విభిన్నమైన వ్యవస్థలున్నాయి. న్యాయవ్యవస్థ, పరిపాలనా యంత్రాంగం, కార్యానిర్వాహక వ్యవస్థలు పారదర్శకంగాపనిచేయడానికి తగిన యంత్రాంగం రాజ్యాంగంలోనే పొందుపరచబడింది. స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన వ్యవస్థలు కూడా ప్రభుత్వ తప్పిదాలను, పాలనాపరమైన లోపాలను ఎత్తిచూపడానికి, పర్యవేక్షించడానికి,మందలించడానికి కూడా విస్తృతమైన ఏర్పాట్లు మన రాజ్యాంగం కల్పించింది. స్థానిక సంస్థలకు కూడా రాజ్యాంగం ద్వారా ఎన్నో అధికారాలు కట్టబెట్టడం జరిగింది. భారతదేశం గ్రామాలతో కూడియున్న విశాలమైన దేశం. గ్రామాలు బాగుంటేనే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందనే గాంధీ ఆశించిన గ్రామస్వరాజ్యం నెరవేరలేదు. ఎవరికి వారు అధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికార వికేంద్రీకరణకు మొగుచూపకపోవడం వలన గ్రామాలు వెనుకబడి ఉన్నాయి. గ్రామపరిపాలన పార్టీలకు అతీతంగా జరగాలి.అన్ని స్థానిక సంస్థలకు, పార్టీలకతీతంగా ఎన్నికలు జరగాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు మినహా మిగిలిన అన్ని వ్యవస్థలు రాజకీయాలకతీతమైన పాలన యంత్రాంగం కలిగి ఉండాలి. స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థల్లో ప్రభుత్వాల జోక్యం పనికిరాదు. ప్రభుత్వరంగంలోని వివిధ కార్పొరేషన్లను రాజకీయాలకు అతీతంగా దూరంగాఉంచాలి. కేవలం వీటిపై ప్రభుత్వాలకు పర్యవేక్షణఉండాలే తప్ప అజమాయిషీ మాత్రంఉండకూడదు. రాష్ట్రాలు బాగుండాలంటే కేంద్రం అధికార వికేంద్రీకరణ జరిపి తన గుప్పెట్లో ఉన్న అధికారాలను రాష్ట్రాలకు బదలీ చేయాలి. రాష్ట్రాలు కూడా స్థానిక సంస్థలకు మరిన్ని అధికారాలు దఖలుపరిచి, స్వతంత్రంగా పనిచేసే వాతావరణ కల్పించాలి.ప్రజలకు రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులు,బాధ్యతలు ఇవ్వడం జరిగింది. కాలానుగుణంగా మనం రాజ్యాంగంలో మార్పులు చేర్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగినా అవి పాలకుల సౌలభ్యానికే తప్ప పాలితుల సౌకర్యానికి కాదన్న భావన ప్రజల్లో గూడుకట్టుకుపోయింది. ప్రజాసమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. దశాబ్దాల తరబడి చట్టబద్ధమైన వ్యవస్థలు నిర్వీర్యమవుతూనే ఉన్నాయి.ఎన్ని సవరణలు వచ్చినా,ఎంతగా రాజకీయచైతన్యం పెల్లుబికినాప్రజలింకా దారిద్ర్యరేఖను అధిగమించకపోవడం బాధాకరం. దేశంలో ఇంకా నిరక్షరాస్యత కొనసాగుతూనే ఉంది. బాలకార్మిక వ్యవస్థ మనుగడలోనే ఉంది. ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రకటించినా ఫలితం మాత్రం కనిపించడం లేదు.ప్రజలకు కావలసిన దీర్ఘకాలిక ప్రయోజనాలకై ప్రభుత్వాలు దృష్టిసారించాలి. ఉపాధి అవకాశాల పెంపు వలనమాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుంది. రాజ్యాంగంలో సవరణలు చేయడం వాంఛనీయమే కానీ ఇవి ప్రజాశ్రేయస్సుకు విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు వహించాలి. ●

# రాజకీయాలవల్లే భద్రతా మండలిలోప్రతిష్టంభన

# ముంబయి పేలుళ్ల ఉగ్రనేతల నిషేధిత జాబితాపై భారత్ గుర్రు

**ఐక్యరాజ్యసమితి, నవంబరు 25:** భారత్‌లోని ఆర్థికరాజధాని ముంబయిమహానగరంలో జరిగిన 26/11 దాడుల కుట్రదారులను నిషేధిత జాబితాగా ప్రకటించడంలో కొంత ప్రతిష్టంభన ఏర్పడిందని, గతంలో కొన్ని రాజకీయ కారణాలవల్లనే ఇలా స్తంభించిపోయిందని సమితిలోనిశాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ పేర్కొన్నారు.సమితి భద్రతామండలి సంయుక్త నివేదికపరంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి నిష్క్రియలవల్లనే నిందితులు స్వేచ్ఛగా తిరిగేందుకు అవకాశం కల్పించినట్లవుతుందని, అంతేకాకుండా మరిన్ని సరిహద్దు అంతర్జాతీయ ఉగ్రవాదచర్యలకు పాల్పడేందుకు ఊతం ఇచ్చినట్లవుతుందని, ప్రత్యేకించి భారత్‌పై మరిన్ని దాడులకు పురిగొలిపినట్లవుతుందని ఆమె అన్నారు. 2008 నవంబరు పదో తేదీ పది మంది ఉగ్రవాదులు ముంబయి మహానగరంలోకి సముద్ర మార్గం గుండా ప్రవేశించారని, అదికూడా పొరుగుదేశం పాకిస్థాన్‌నుంచేనని నాలుగురోజులపాటు మహానగరంలో నరమేధం సృష్టించారని, 166 మందిని హత్యచేయడంతోపాటు వారిలో 26 మంది విదేశీయులను కూడా కాల్చివేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈ విషాదాన్ని భారత్ ఎప్పటికీ మరువలేదని, ఈ కుట్రకు పాల్పడిన వారిని నిషేధిత జాబితాలో చేర్చేందుకు రాజకీయాల కారణంగానే




అడ్డంకులు ఎదురయ్యాయని ఆమె అన్నారు. అంతర్జాతీయ శాంతి సామరస్యం, భద్రతకు ఉగ్రవాదం ఎంతోముప్పు తెస్తుందని, ఐసిస్, అల్‌ఖైదా అనుబంధ సంస్థలు, వాటిప్రేరణతో ఉన్న సంస్థలు ఇప్పటికీ ఆసియా, ఆఫ్రికాదేశాల్లో యుద్ధకాండను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భారత్ అమెరికాలు పాకిస్థాన్ స్థావరంగా ఉన్న మిలిటెంట్ లష్కరేతాయిబా చీఫ్ హఫీజ్‌సయీద్‌కుమారుడు హఫీజ్ తలాహ్ సయీద్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేర్చాలని పదేపదే భారత్; అమెరికాలు ప్రతిపాదించినప్పటికీ కావాలనే చైనా అడ్డుకుంటున్న సందర్భాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ రుచిరాకాంబోజ్ ఈ వ్యాఖ్యలుచేసారు. ముంబయి ఉగ్ర దాడులకు హఫీజ్ సయీద్ కారణమని ఆనాడే తేల్చారు. 15 దేశాల సమితి భద్రతామండలిలో అనుబంధ కమిటీల అధ్యక్షస్థానంలో ఆమె ప్రసంగించారు. సమితి మండలిలో కౌంటర్ టెర్రిజమ్ కమిటీకి భారత్ అధ్యక్షత వహించింది. 1267 అల్‌ఖైదా ఆంక్షలకమిటీకి నార్వే, 1540 అణు నిరాయుధీకరణ, సామూహిక విధ్వంస నిరోధక కమిటీకి మెక్సికో దేశాలు అధ్యక్షత వహిస్తున్నాయి. 1373 కౌంటర్ టెర్రిజమ్ కమిటీ అధ్యక్ష స్థానంలో రుచిరా కాంబోజ్ భద్రతామండలిలో ఈ నివేదికను చదివి వినిపించారు.



## ధైర్యసాహసాలకు పెట్టింది పేరు

# బోర్ఫుఖాన్

### జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ధైర్యసాహసాలకు పెట్టింది పేరుగానిలిచిన లచిత్ బోర్ఫుకాన్ వంటి వీరులవల్లే అస్సోంకు గుర్తింపు వచ్చిందని, అలాగే భారత్‌ప్రతిష్టలు కూడా ఇనుమడించాయని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. బోర్ఫుఖాన్400వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ 16వ శతాబ్దంఅహోమ్ ఆర్మీజనరల్ లచిత్‌బోర్ఫుకాన్ సేవలు ఎన్నటికీ మరువేలమని అన్నారు. భారత్ తన విభిన్న సంస్కృతుల మేళవింపును చాటిచెప్పడమే కాకుండా ఆనాటి చరిత్రాత్మక హీరోల సంస్కృతిని కూడా వెలుగులోకి తెస్తున్నట్లు తెలిపారు. లచిత్‌బోర్ఫుకాన్ వంటి గొప్ప వ్యక్తులు చేసిన త్యాగాలవల్లనే నేటి ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కాలంలో మరికొన్ని పరిష్కారాలకు హేతువు అవుతున్నదన్నారు. లచిత్‌బోర్ఫుకాన్ స్ఫూర్తి ఆనాడు మొదట దేశం అన్న నినాదం నేటికీ అనుసరణీయమేనని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో నవీనభారత్ ముందుకువెళుతున్నదన్నారు. భవిష్యత్తుకు బాటలు వేస్తోందన్నారు. లచిత్ జీవితమే భావితరాలకు దిశానిర్దేశం చేస్తోందని, మన దేశ సంక్షేమానికి ప్రాధాన్యతాక్రమంలో కృషిచేసేందుకు స్ఫూర్తినింపుతున్నదన్నారు. భారత్‌లోని ప్రతి ఒక్క యువకుడు ఒక యోధుడేనని సంస్కృతిపరిరక్షణకు అందరూ పోరాటానికి సిద్ధమేనన్నారు. 1622 నవంబరు 24న చారైదియోలో జన్మించిన లచిత్ బోర్ఫుఖాన్ మిలిటరీ నిఘావ్యవస్థకు అత్యంత కీలకమైన యోధుడుగా నిలిచారు. ముఘల్‌చక్రవర్తులను ఓడించడంలో ఆయన నిఘా గూఢచారవ్యవస్థ ఎంతో మేలు చేసింది.

సరాయి ఘాట్ నుంచి ఔరంగజేబు తన యుద్ధకాంక్షను విస్తరించ కుండా అడ్డుకట్ట వేయగలి గింది.

ప్రతి ఏటానవంబరు 24వ తేదీ లచిత్‌దివస్‌గా అస్సాంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహి స్తున్నారు. సరాయిఘాట్‌లో ఆనాడు అస్సామీ ఆర్మీ విజయానికి లచిత్‌బోర్ఫుకాన్ నాయకత్వం వహించడం వల్లనే విజయం రాబట్టినట్లు ఇప్పటికీ చరిత్రచెపుతోంది.

విజ్ఞాన్‌భవన్‌లో ఇందుకు సంబంధించి కేంద్రం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈశాన్య, తూర్పుభారత్‌కు చెందిన గొప్ప యోధులను స్మరించుకోవడంతో పాటు వారు సాధించిన అనితరసాధ్యమైన లక్ష్యాలను కూడా ఈసందర్భంగా జాతికి గుర్తుచేసేందుకే తరచూ ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు మోడీ తెలిపారు.



# సరిహద్దుల్లో భారత్‌పై

# మరో కుట్ర

## హిందీ తెలిసిన టిబెట్, నేపాలీల నియామకాలు


**న్యూఢిల్లీ, నవంబరు 25:** భారత్‌పై కుట్రలకు చైనా మరో ఎత్తుగడ వేస్తోంది. సరిహద్దుల్లో ఉన్న తమ సైన్యానికి భారత్‌లో కొనసాగే వివరాలు తెలుసుకునేందుకు హిందీ భాషను సులువుగా అర్థంచేసుకోగలిగే భూటాన్, నేపాలీ యువకులను సరిహద్దు సైన్యంలోకి నియమిత్తోంది. భారతీయ సైన్యం సందేశాలు, సంభాషణలు అర్థంచేసుకోవడం వాటిని వెంటనే చైనా సైనిక అధికారులకు వివరించడం తర్వాత వారు తమ తక్షణ చర్యలను ప్రారంభించుకునేందుకు ఉపకరిస్తుందని అంచనా. నియమించిన టిబెటన్లు నేపాలీలందరినీ భారత సరిహద్దుకు అనుకుని ఉన్న ప్రాంతాల్లో నియమించనున్నారు. భారతసైన్యంపై పట్టుపెంచుకోవాలనే లక్ష్యంతోచైనా సైన్యం మరో ఎత్తుగడ వేసింది. హిందీ తెలిసిన టిబెటన్లు, నేపాలీలు టిబెట్ ఆటానమస్ రీజియన్‌లో రిక్రూట్ అవుతున్నారు. ఈనియామకాన్ని టిఎఆర్ అని పిలుస్తారు. భారత సైన్యం కొన్ని వైర్‌లెస్ సందేశాలు లేదా మొబైల్‌ఫోన్ సంభాషణలను చైనా సైన్యం అనేకపర్యాయాలు వింటున్నట్లు తేలింది. అంతేకాకుండా భారత్ చైనా ఆర్మీగ్రూపులు ముఖాముఖికి వచ్చినపుడు వారికి భారత సైన్యం భాష అర్థంకాదు. అందువల్లనే హిందీ తెలుసుకున్న నేపాలి టిబెటన్ ప్రజలను సరిహద్దుల్లోని ప్రాంతాల్లో నియమించాలని చైనా హైకమాండ్ నిర్ణయించింది. వారు భారత సైన్యం భాషను అర్థంచేసకుని చైనా ఆర్మీకి ఇంగ్లీషులేదా చైనాభాషల్లో వివరిస్తారు. దీనిపై చైనా సైన్యం వెంటనే చర్యలు తీసుకుంటుంది. టిబెట్ స్వయంప్రతిపత్తి రీజియన్ లడక్‌నుంచి నేపాల్‌వరకూ విస్తరించింది. అక్కడ సరిహద్దు చాలాప్రదేశాల్లో పూర్తిగా తెరిచి ఉంది. నేపాల్ లేదా టిబెట్‌ప్రజలు తమ పనికోసం వస్తూపోతూ ఉంటారు. నిఘా వేగులను ఆప్రాంతాల్లో మొహరించడం చైనా సైన్యం ఉపాయం. ఎందుకంటే ముందు ఉన్న టిబెటన్లు నేపాలీలకు హిందీ అర్థం కాదని చాలాసార్లు భారత సైన్యం అర్థంచేసుకుంటాయి. ఈ సమాచారం చైనా సైన్యం సద్వినియోగంచేసుకోవాలనిచూస్తోంది. చైనాలోని ఈ వేగులు మొత్తం సమాచారం విన్నతర్వాత వారిని తమ అధికారులవద్దకు తీసుకెళ్తారు. కొన్నిసార్లు సైనిక బృందాలు సాధారణ సంభాషణతో అనేక ప్రత్యేకపనులు చేస్తాయి. ఏ సమూహం ఎక్కడకువెళుతోంది, ఎన్ని రోజులు అక్కడే ఉంటుంది ఎప్పుడు తిరిగివస్తుందన్న సమాచారం కూడా ఇకపూర్తిగా చైనా సైన్యానికి తెలిసిపోతుంది. గడచిన రెండేళ్లలో చైనా సైన్యం భారత సైన్యంముందు కొన్నిసార్లు వచ్చిపుడు వారు అర్థం చేసుకునేసరికి భారత్‌సైన్యం తన చర్యను చేపట్టిందని అందువల్లనే చైనా హైకమాండ్ సరిహద్దుల్లో హిందీ తెలిసినవారిని నియమించాలని చైనీయులు కానివారికే ప్రాధాన్యం ఇచ్చేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# గాయపడ్డ యువతి ఎవరో గుర్తించకుండా

## ఆస్పత్రిలో చేర్చిన మహిళ

## చనిపోయాక తన బిడ్డేనని తెలిసి అవాక్కు!

**ఒటావా, నవంబరు25:** కారు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఓ యువతిని రోడ్డుపై చూసిన ఓ మహిళ..బాధితురాలికి సపర్యలు చేసి ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత ఆ మహిళ తన ఇంటికి చేరుకున్నారు. కానీ, తాను ఆస్పత్రిలో చేర్పించింది ఎవరిని అనేది గర్తించలేకపోయారు. ఇంటికి వెళ్లిన ఆ మహిళకు తన కూతురు రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు పోలీసుల నుంచి ఫోన్ వచ్చింది. తాను ఆస్పత్రిలో చేర్పించిన యువతి తన కూతురేనని తెలిసి ఆ మహిళ




అవాక్కయిన ఘటన కెనడాలో జరిగింది. కెనడాకు చెందిన జేమీ ఎరిక్సన్ వైద్యురాలు. నవంబర్ 15న ఆమె కెనడాలోని అల్బర్టా హైవేలో ప్రయాణిస్తుండగా..మార్గమధ్యంలో ఓ కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువతి ఆమెకు కనిపించింది. దాంతో, బాధితురాలిని తన కారులోనే సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించింది. యువతికి తీవ్ర గాయాలు కావడంతో ఎవరూ గుర్తించలేకపోయారు. వైద్యురాలైన జేమీ విధులు ముగించుకొని ఇంటికి చేరుకున్నారు. ఆ తర్వాత ఆమెకు తన కుమార్తె మోంటానా(17) ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు ఫోన్ వచ్చింది. ఆస్పత్రి వివరాలు తెలుసు కున్నాక..తాను అంతకు ముందు ఆ ఆస్పత్రిలో చేర్పించింది తన కూతురే అని అర్థమైంది. దాంతో, జేమీకి నోట మాట రాలేదు. తాను నా కుమార్తె..ఆమె నా రక్త మాంసాలతోనే జన్మించింది అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. తన కుమార్తె మోంటానా టాలెంటెడ్ స్విమ్మర్ అని, తను న్యాయశాస్త్రం చదవాలని ఆకాంక్షిస్తున్నారని జేమీ గుర్తు చేశారు. జేమీ..తాను అమితమైన దు:ఖంలో ఉన్నప్పటికీ...తన కుమార్తె అవయవాలు దానం చేయడానికి ముందుకొచ్చారు. తన బిడ్డ ఇతరులకు ప్రాణాలు పోస్తున్నందుకు గర్వంగా ఉన్నదన్నారు.

# ఒక్కరోజులో భారత్ కరోనా కేసులు 347

## వైరస్‌తో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 347 కేసులు నమోద య్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,70,830కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,34,710 మంది కోలుకోగా 5516 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,604కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,450కి చేరగా,79,86,489 మంది వరకు కోలుకున్నారు. 1,48,404 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,707కి చేరింది.అందులో 67,52,368 మంది కోలుకున్నారు. 71,485మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,990కి చేరింది.అందులో 40,29,144మంది కోలుకున్నారు. 40,303 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,006కి చేరింది.అందులో 35,55,604 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఆమెను చంపలేదు, మరణించారు

## హిజాబ్ కేసులో యువతి మృతిపై ఇరాన్ మంత్రి స్పందన

**న్యూఢిల్లీ, నవంబరు25:** హిజాబ్ సరిగా ధరించలేదన్న అభియోగంపై మహ్‌సా అమీనీని ఇరాన్ పోలీసులు అరెస్ట్ చేయగా..ఆమె కస్టడీలో మృతి చెందినట్లు వచ్చిన ఆరోపణలపై ఆ దేశ విదేశాంగశాఖ సహాయమంత్రి అలీ బఖేరీ స్పందించారు. తమ ప్రభుత్వం ఆమెను చంపలేదని, ఆమె మరణించారని అలీ బఖేరీ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం బఖేరీ భారత్ పర్యటనలో ఉన్నారు. హిజాబ్ నిబంధనలకు నిరసనగా తమ దేశంలో జరుగుతున్న ఆందోళనల వెనుక పాశ్చాత్య దేశాల పాత్ర ఉన్నదని బఖేరీ విమర్శించారు. హిజాబ్‌ను సరిగ్గా ధరించలేదన్న కారణంతో మహ్‌సా అమీనీ అనే 22 ఏళ్ల కుర్దిష్ యువతిని ఇరాన్ నైతిక విభాగం పోలీసులు సెప్టెంబర్ 13న అరెస్ట్ చేయగా..ఆమె సెప్టెంబర్ 16న మరణించారు. ఆమె మరణంతో మరుసటి రోజు నుంచే ఇరాన్ మహిళలు ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. ఇరాన్ మహిళల నిరసనలకు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల సంఘాల నుంచి మద్దతు లభించింది. కస్టడీలో పోలీసులు ఆమెను తీవ్రంగా గాయపరచడం వల్లే మరణించినట్లు ఆందోళనకారులు చెబుతున్నారు. మహిళల వేష, భాషల పట్ల కఠిన నిబంధనలను అమలు చేయడం ద్వారా ఇరాన్ ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు ప్రపంచ దేశాల నుంచి విమర్శలు తీవ్రమయ్యాయి. దాంతో, ఇరాన్ పాలకులు తమ తప్పేమీలేదని సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే బఖేరీ వ్యాఖ్యల్ని చూడాలి. గత వారం రోజుల్లోనే ఆందోళనకారుల్లో 40మందిని ఇరాన్ ప్రభుత్వం హతమార్చిందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి(యుఎన్‌హెచ్‌సిఆర్) తెలిపింది.



## ఢిల్లీ కాంగ్రెస్ నేత కారు చోరీ

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లోప్రచారంలో ఉన్న ఒక కాంగ్రెస్‌నాయకురాలి కారునే దొంగలు ఎత్తుకెళ్లిపోయారు. చేసేదిలేక ఆమె పోలీసులను ఆశ్రయించింది. కాంగ్రెస్ నాయకి పంఖూరి పాఠక్ ఢిల్లీమున్సిపల్ ఎన్నికలకోసం ప్రచారంనిర్వహించారు. ఈక్రమంలో తన ఎస్‌యువి టయోటా ఫార్చూనర్‌ను తీహార్‌జైలు సమీపంలోని జనక్‌పురి మెయిన్‌రోడ్డులో పార్క్‌చేసి ప్రచారంకోసం వెళ్లారు. అయితేప్రచారం ముగించుకుని వచ్చిచూస్తే ఆమె వాహనం లేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదులుచేసారు. పంఖూరి ఫిర్యాదుమేరకు పోలీసులు ఆప్రాంత సిసిటివిఫుటేజ్ పరిశీలించారు. ఒక వ్యక్తి కారునుంచి దిగి 15 నిమిషాలు శ్రమించి ఎస్‌యువి వెనుకడోర్ అద్దాలు ధ్వంసంచేసాడు.



# భారీ వర్షాలు వరదలతో సౌదీలో స్తంభించిన రాకపోకలు

**రియాద్, నవంబరు 25:** సౌదీ అరేబియాలో కురుస్తున్న భారీ వర్షాలు రాకపోకలను దెబ్బతీసాయి. కోస్తానగరం జెద్దాలో భారీ వర్షాలకారణంగా విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. విద్యాసంస్థలను మూసివేసారు. మక్కాకువెళ్లే రోడ్డుమార్గంపైకి వర్షపునీరు వచ్చిచేరడంతో రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. 40 లక్షల జనాభా ఉన్న జెద్దానగరం ఎర్రసముద్రం తీరంలో ఉంటుంది. ఈ నగరంనుంచే మక్కా పవిత్ర నగరానికి వెళుతుంటారు. ప్రతి ఏటా హజ్, ఉమ్రాహ్ యాత్రలకు లక్షల్లో యాత్రీకులు వస్తుంటారు. భారీ వర్షాలు వరదలకు గాను జెద్దానగరంలో ఇద్దరుచనిపోయినట్లు తెలిపారు. ఎవ్వరినీ బయటకు పోవద్దన్న హెచ్చరికలు కూడా జారీచేసారు. మక్కా ప్రాంతంలోనే జెద్దానగరం, మక్కానగరం వంటివి ఉన్నాయి. ఈ రెండునగరాలను లింకుచేసే రోడ్లు ఇపుడు వర్షపునీటితో నిండిపోయాయి. దీనితో వర్షాలు ప్రారంభంనుంచే ఈరోడ్లపై రాకపోకలను నిలిపివేసారు. మక్కాలోని ముఖ్యమైన పవిత్ర మసీదు కాబా వద్ద భారీ వర్షంపునీరుచేరిందని తెలుస్తోంది. ఇక జెద్దానగరంలో నిలిచిన వర్షపునీటితో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. కొన్ని వాహనాలు వర్షపునీటిలోనే మునిగి ఉన్నట్లు సోషల్‌మీడియాలో చిత్రాలు వైరల్ అయ్యాయి .జెద్దాలోని కింగ్ అబ్దుల్ అజీజ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలు పూర్తిగానిలిపివేసారు. మరికొన్ని విమానాలు ఆలస్యంగా వస్తున్నాయి. రోజంతా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలపడంతో ఆప్రాంతంలోని స్కూళ్లు అన్నింటినీ మూసివేసారు. జెద్దాలో ప్రతి ఏటా శీతాకాలంలో వర్షాలు వరదలు రావడం సహజంగా మారింది. 2009లో జెద్దాలో సంభవించిన వరదలకు 123 మంది చనిపోయారు.

# మోడీపై అమెరికా వ్యాఖ్యలకు భారత్ అభ్యంతరం

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై అగ్రరాజ్యం అమెరికా చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతోన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతోన్నాయి. వివాదాస్పదంగా మారిన జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి హత్య కేసుతో ముడిపెట్టి అమెరికా ఈ కామెంట్స్ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీని పట్ల భారత్ స్పందించింది. తన అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. అలాంటి వ్యాఖ్యలు సరికావని పేర్కొంది. జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి దారుణ హత్యకేసులో నిందితుడిగా ఉన్న సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్‌ను అమెరికా ప్రభుత్వం ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించిన విషయం విదితమే. 2014లో భారత ప్రధాని నరేంద్ర మోడీని కూడా ఇదే రకంగా ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించినట్లు అమెరికా ఇటీవలే వ్యాఖ్యానించారు. జమాల్ ఖషోగ్గి హత్యోదంతంలో బిన్ సల్మాన్‌తో ప్రధాని మోడీ ప్రాసిక్యూషన్ అంశాన్ని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ ప్రస్తావించారు. ఖషోగ్గి హత్యకేసులో నిందితుడిగా ఆరోపణలను ఎదుర్కొన్న మహ్మద్‌మహ్మద్ బిన్ సల్మాన్‌కు ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపు ఇవ్వడాన్ని గతంలో ప్రధాని మోడీ ఉదంతం పోల్చారు. వైట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎదురైన ప్రశ్నలకు ఆయన ఈ రకమైన సమాధానాన్ని ఇచ్చారు. వాటిపై వివరణ ఇచ్చారు. గతంలో మోడతకి అదే తరహాలో ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించిన విషయాన్ని వేదాంత్ పటేల్ గుర్తుచేశారు. అమెరికా ఈ విధానాన్ని అవలంభించడం ఇది మొదటిసారేమీ కాదని, గతంలో కూడా పలువురు దేశాధినేతలు, ప్రధానమంత్రులకు ఇదే రకమైన మినహాయింపులను ఇచ్చామని గుర్తుచేశారు.



1993లో హైతీ అధ్యక్షుడు అరిస్టైడ్, 2001లో జింబాబ్వే అధ్యక్షుడు రాబర్ట్ ముగాబే, 2014లో నరేంద్ర మోడీ, 2018లో డెమొక్రటిక్ రిపబ్లిక్ కాంగో అధ్యక్షుడు కబీలాకు తమ దేశ ప్రాసిక్యూషన్ నుంచి ఈ రక్షణను కల్పించామని వివరించారు. విదేశాంగ మంత్రులు కూడా ఈ జాబితాలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు పట్ల భారత్ తాజాగా స్పందించారు. అలాంటి వ్యాఖ్యలు సరికాదని తేల్చి చెప్పింది. ప్రధాని మోడీపై అమెరికా చేసిన వ్యాఖ్యలు సందర్భోచితమా? కదా? అనేది తనకు అర్థం కావట్లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ అన్నారు. వాటిని ప్రస్తావించాల్సిన అవసరం ఉందా అనే ప్రశ్న తలెత్తుతోందని చెప్పారు. భారత్-అమెరికా మధ్య సుహృద్భావ వాతావరణంలో దౌత్య సంబంధాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేయాల్సి వస్తోందని అన్నారు.

# అమితాబ్ పేరు, ఫోటోలు

## ఆయన అనుమతి లేకుండా వాడొద్దు

### ఢిల్లీ హైకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ, నవంబరు25:** బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ వ్యక్తిగత హక్కులపై ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అమితాబ్ అనుమతి లేకుండా ఏ వ్యక్తిగానీ, సంస్థగానీ..ఆయన పేరు, ఫోటో, గళాన్ని ఉపయోగించుకోవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అమితాబ్ వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించే కంటెంట్‌ను తొలగించాలని ఐటిశాఖ అధికారులు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లను ఆదేశించింది. వాణిజ్యపరమైన కార్యక్రమాల్లో తన పేరు, ఇమేజ్, వాయిస్, వ్యక్తిగత విషయాలను ఉపయోగించడాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తూ అమితాబ్ ఢిల్లీ హైకోర్టులో సివిల్ దావా వేయగా..ఈ ఆదేశాలు ఇచ్చింది.అమితాబ్ తరఫున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. ఈ పిటిషన్ వేసిన కారణాలను సాల్వే కోర్టు దృష్టికి తెచ్చారు. కొందరు టీ షర్టుల మీద నటుడి ఫోటో వేసి అమ్మకాలు సాగిస్తారు. మరికొందరు ఆయన పోస్టర్లను విక్రయిస్తారు. ఇంకొందరు అమితాబ్‌బచ్చన్ డాట్ కామ్ అంటూ వెబ్‌సైట్ కూడా పెట్టేస్తున్నారని సాల్వే కోర్టుకు తెలిపారు.



# 7.2%కి దిగివచ్చిన నిరుద్యోగిత రేటు!

**న్యూఢిల్లీ, నవంబరు 25:** దేశంలో నిరుద్యోగం తగ్గుముఖం పడుతున్నట్లు కార్మికశాఖ వెల్లడించింది. ప్రస్తుత వారంలో పట్టణప్రాంతంల్లో 15 ఏళ్ల వయున్న యువత కు ఉపాధి 47.9శాతంగా నిలిచింది. ఈ ఏడాది రెండోత్రైమాసికంలో ఈ వివరాలు వెల్లడి అయ్యాయి అదే గత ఏడాది ఇదే కాలంలో 46.9శాతం కాగా ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో 47.5శాతంగా ఉంది. దీన్నిబట్టిచూస్తే పట్టణ ప్రాంతాల్లో 15 ఏళ్ల యువతనిరుద్యోగం 7.2శాతానికి దిగివచ్చిందని కార్మికశాఖ వెల్లడించింది. జులైనుంచి సెప్టెంబరువరకూ గత ఏడాది నిరుద్యోగితరేటు 9.8శాతంగా ఉంటే ఈ ఏడాది 7.2శాతానికి తగ్గింది. అలాగేఏప్రిల్‌నుంచి జూన్ మధ్యకాలంలో 7.6శాతంగా ఉన్నట్లు తేలింది. కొవిడ్ మహమ్మారి కాలంలో ఆంక్షలవల్ల నిరుద్యోగితరేటు గణనీయంగాపెరిగిన సంగతి తెలిసిందే. 16వ క్రమానుగత కార్మికశక్తి సర్వే త్రైమాసిక బులిటెన్ వివరాలప్రకారం నిరుద్యోగం మహిళల్లో పట్టణప్రాంతాల్లో 15 ఏళ్ల అంతకుమించిన వయసున్నవారిలో 9.4శాతంగా ఉంది. అదే పురుషులపరంగాచూస్తే 6.6శాతంగా ఉన్నట్లు తేలింది. మహిళల్లో నిరుద్యోగితరేటు పట్టణ ప్రాంతాల్లో జులై సెప్టెంబరు కాలంలో గతేడాది 11.6శాతానికి పెరిగింది.

# పిఎంఒ సమీపంలోనే ఎగ్జిక్యూటివ్ కాంక్లేవ్

## 1189 కోట్లతో ఎల్‌అండ్‌టి నిర్మాణసంస్థకు ప్రాజెక్టు అప్పగింత

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ఢిల్లీలోని ప్రధాని కార్యాలయం నివాసాలకుగాను కేంద్ర ప్రజాపనులశాఖ కొత్త కాంట్రాక్టును అనుమతించింది. కొత్త ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌కింద ఈ ప్రాజెక్టును రెండేళ్లలోపూర్తిచేయాలని ప్రాజెక్టు కాంట్రాక్టు ఏజెన్సీ ఎల్‌అండ్‌టి కన్‌స్ట్రక్షన్స్‌ను ఆదేశించింది.



సెంట్రల్ విస్టాప్రాజెక్టులో ఈ కాంప్లెక్స్ ఎంక్లేవ్ అత్యంత కీలకం అయినది కావడంతో రెండేళ్లలోనే పూర్తికావాలని ఆదేశాలు జారీచేసింది. 10.44శాతం తక్కువధరకే కోట్‌చేసి ఈ టెండరును దక్కించుకుంది. మొత్తం ప్రాజెక్టు విలువ 1189 కోట్ల రూపాయలు. కాంట్రాక్టు దక్కిన రోజునుంచి 24 నెలల్లోపు పూర్తిచేయాలని టెండరులోనే నిబంధనలను పొందుపరిచారు. ఈనెల 15వ తేదీనే కాంట్రాక్టుఏజెన్సీకి ప్రాజెక్టును ఖరారుచేసారు. ప్రాథమికంగా అంచనా వ్యయం 1381 కోట్లుగా ఉంటుందని తేల్చారు. ప్రతిపాదిత ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్ దక్షిణబ్లాక్‌వైపు దక్షిణం దిశగా ఉంటుంది. ఆదిశగానే ప్రధాని కార్యాలయం కూడా ఉంటుంది. అలాగే ఇండియా హైస్ కాన్ఫరెన్స్ సెంటర్, కేబినెట్ సెక్రటేరియట్, నేషనల్‌సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ ఇతర కీలకమైన విభాగాలుంటాయి. మొత్తం ఆరు మౌలికవనరుల నిర్మాణసంస్థల తమ టెక్నికల్ బిడ్లను గత ఏడాది నవంబరులోనే అందచేసాయి.

# ప్రపంచదేశాల్లో పెరుగుతూపోతున్న కరోనా

## 64.50 కోట్లమందికి వైరస్ మహమ్మారి- 66.33 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 25:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతూ పోతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా సరఫరాలేని చిన్నదేశాలు, ద్వీపకల్పదేశాల్లో ఈ ఆందోళన మరింతగాపెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారంనాటికి మొత్తం 64.50కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.33 లక్షలమందిచనిపోయారు. మరో 36,280 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.73 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.58 లక్షలమందిచనిపోయారు. మరో 7612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌ముప్పుతోనే సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.89 కోట్లకుపైగా కరోనాకేసులురాగా 15.63 లక్షలమందిచనిపోయారు. మరో 8068 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.44కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.01 లక్షలమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 19.82కోట్లమందికిపైగా కరోనాకేసులునమోదుకాగా వారిలో 14.96లక్షలమందిచనిపోయారు. మరో 0477 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.08కోట్లకుపైగా నమోదుకాగా మరో 68.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.35 లక్షలమందిచనిపోయారు. మరో 10,146 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమైక్యతను దెబ్బతీస్తున్న కేంద్రం

## ఇడి, ఐటి సోదాలు కేంద్రం దిగజారుడు విధానాలు

## ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**రాజపేట, నవంబర్ 25 ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమైక్యతను దెబ్బతీస్తూ, అభివృద్ధి విచ్ఛినకరం చేస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ముందుగానే గమనించి అప్రమత్తమైన ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల తెలంగాణాలో బిజెపి నాటకాలు, కుట్రలు, కుతంత్రాలు సాగడం లేదని, కెసిఆర్ ను ఒక వైపే చూశారని రెండో వైపు చూడాలనుకుంటే మాడిపోతారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి - బువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మావోయిస్టులకు ఒక సిద్ధాంతం ఉంటుందని, చెడుపై పోరాటం చేస్తారని, టెర్రరిస్టులు దేశాన్ని విచ్ఛినం చేసేందుకు మతాన్ని రెచ్చగొడుతూ ఉంటారని కానీ బిజెపి మాత్రం అధికార దాహంతో దేశంలో శాంతి నెలకొనకుండా మతాలను టార్గెట్ చేస్తారని అన్నారు. గతంలో ఎన్డీఏ ప్రభుత్వంపై ఎల్. కె. అద్వానీ, వాజ్ పెయ్ లపై కొంత గౌరవం ఉండేదని, కానీ ప్రస్తుత బిజెపి మోడీ ప్రభుత్వంతో బిజెపి అంటేనే అసహ్యం ఏర్పడిందని, దేశంలోనే కాక ప్రపంచంలోని ఇతర దేశాల వారు కూడా మోడీ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఎనిమిది రాష్ట్రాలలో ప్రభుత్వాలను కూలదొల్చి అక్రమ మార్గంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మరో మూడు రాష్ట్రాలు ఢిల్లీ ,వెస్ట్ బెంగాల్, పంజాబ్ లలో కూడా ప్రబుత్వాలనుకూలదొసి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు కుతంత్రాలు పన్నారని తెలిపారు. మొదటగా ఆర్ఎస్ఎస్ వారు రంగప్రవేశం చేసి దేశభక్తి పేరుతో, దుర్గామాత ఊరేగింపులతో ఇతర పూజల పేరుతో ప్రజలను ఆకర్షించుకునే ప్రయత్నం చేస్తారని అందుకోసం గ్రామాలలో ఆర్ఎస్ఎస్ కమిటీలను కూడా వేస్తారని తర్వాత బిజెపిని రంగ ప్రవేశం చేపిస్తారని గొంగిడి సునీత విమర్శించారు .ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ ఎంపీగా ఉంటూ మతం పేరుతో చిచ్చుపెట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇలాంటి బహిరంగ వ్యాఖ్యలతో తెలంగాణ రాష్ట్రంలో ఘర్షణ వాతావరణం హిందూ, ముస్లింల మధ్య అనవసరంగా గొడవలు అయ్యే ప్రమాదం ఉన్నాయని వివరించారు. ఇదే తరహాలో ఎమ్మెల్యే రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్త పై వ్యాఖ్యలు చేసి జైలు పాలయ్యారని ఆమె గుర్తు చేశారు.

బిజెపిలో చేర్చుకునేందుకు బెదిరింపులు, బ్లాక్మెయిల్, బుజ్జగింపులు, తప్పుడు ప్రచారాలు అవసరమైతే ఈ.డి,ఐ.టి సోదాలు ఇలా దిగజారుడు విధానాలను బిజెపి నాయకులు అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే తరహాలో మంత్రి మల్లారెడ్డి ఇంటిపై ఐటీ దాడులు చేయిస్తున్నారని ఏం చేసినా టిఆర్ఎస్ నాయకులు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఎంతో చైతన్యవంతులని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ కు ఉందని, టిఆర్ఎస్ బీఆర్ఎస్ గా మారి బిజెపి చేస్తున్న ప్రజాస్వామ్య విధానాలను ఎండగడుతూ, దేశాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అప్పుల ఊబిలో నుండి విముక్తి చేసేందుకు కేసిఆర్ నడుం బిగించారని అందరూ ఆయన వెంట ఉండి దేశాన్ని బిజెపి నుండి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 119 స్థానాల్లో పోటీ చేసిన బిజెపి 106 స్థానాల్లో డిపాజిట్ గల్లంతైన విషయాన్ని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. వేలకోట్లు రూపాయల కాంట్రాక్టులు అప్పగించి మునుగోడులో అనవసరంగా ఉప ఎన్నికలు తెచ్చిన అపకీర్తి బిజెపి మూట కట్టుకుందని, ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని మరోసారి నిరూపితమైందని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చెప్పారు. టిఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని బిజెపి నాయకులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆమె చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, చాకలి ఐలమ్మ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సట్టు తిరుమలేశ, టౌన్ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల శాఖ అధ్యక్షులు నాగేర్తి రాజిరెడ్డి, బిల్ల శ్రీనివాసులు ,మోత్కుపల్లి ప్రవీణ్, సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం ,చంద్రయ్య, గొల్లపల్లి సాయి, ఎర్ర గోకుల రాజు, పంబ కర్ణాకర్, ఎడ్ల నరేష్ రెడ్డి ,కిషన్, బూర్గ భాగ్యమ్మ, రావతదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి

## ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,నవంబర్25,ప్రభాతవార్త:** ప్రభుత్వం పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక 33వ వార్డులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేకూరే విధంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విధానాన్ని రూపొందించిందన్నారు. ఆర్బికె ల ద్వారానే ధాన్యం కొనుగోళ్లు చేపట్ట్ందన్నారు. కొనుగోళ్లు మొదలైన ఒకట్రెండు రోజులు కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఆ తర్వాత సాఫీగా సాగుతోందన్నారు. దీనిని పట్టుకుని ప్రతిపక్ష తెలుగుదేశం అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. రైతు భరోసా కేంద్రంలోనే ధాన్యం తేమ శాతాన్ని చూసి నిర్ధారించి మిల్లులకు పంపించడం జరుగుతోందన్నారు. దళారులు, మిల్లర్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టి, విజయవంతంగా నిర్వహిస్తోందని మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు కూడా సకాలంలో అందుతున్నాయని ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. స్థానిక విమానాశ్రయ భూముల్లో ఇళ్లు తొలగిస్తామని ఆనాడు దుష్ప్రచారం చేసిన తెలుగుదేశం నాయకులు నేడు ఈ ప్రాంతంలో వారు కట్టిన అపార్ట్మెంట్లు అమ్ముడు కాకపోవడంతో ఈ ప్రాంతంలో ఇళ్లన్నీ తొలగించి, వంద అడుగులు రోడ్డు వేయాలని తెలుగుదేశం నాయకులు స్వార్థంతో మాట్లాడుతున్నారన్నారు. ఈ స్వార్థంతోనే తెలుగుదేశానికి పుట్టగతులు లేకుండా పోయిందన్నారు. పచ్చ మీడియా ద్వారా బురద జల్లే కార్యక్రమం చేస్తోందని, అది తిరిగి వారికే తగులుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలను ఎంతో సమర్ధవంతంగా ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్లవుతోందని, ఇపుడు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా తెలుసుకుంటూ ఇంకా ఏమైనా లోపాలుంటే సరి చేస్తున్నామన్నారు. గతంలో ఐదేళ్ల పరిపాలించిన తెలుగుదేశం ప్రభుత్వంలో ఏనాడైనా ఇంటింటికీ తిరిగారా అని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల ద్వారా దోచుకున్నారని ఆరోపించారు.

ఆనాడు రాజశేఖర్ రెడ్డి పెట్టిన పథకాలు, నేడు జగన్మోహన్ రెడ్డి పెట్టిన పథకాలు మాత్రమే అమలవుతున్నాయని, చంద్రబాబు పథకం ఒక్కటి కూడా లేదన్నారు. పరిపాలనలో చిత్తశుద్ధి లేకపోతే, ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన లేకపోతే చంద్రబాబు పరిపాలన లాగే ఉంటుందన్నారు. ప్రతీ రోజు ప్రజలకు ఇంకేం చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆలోచన చేస్తున్నారన్నారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం చేపట్టిందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషన్ బాలస్వామి, వైకాపా నాయకులు, వార్డు ఇన్ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ తీరానికి మహర్దశ

## - రూ.90కోట్ల నిధులతో యాంకరేజి పోర్టు అభివృద్ధి



### - వివిధ అభివృద్ధి పనులకు మంత్రి అమరనాథ్ శంకుస్థాపన

### - హాజరైన మంత్రులు వేణు, దాడిశెట్టి రాజా

**కాకినాడ, నవంబర్ 25, ప్రభాతవార్త బ్యూరో:** యాంకరేజ్ పోర్టు ద్వారా కాకినాడ సముద్ర తీరంకు మహర్దశ రానుందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, హాండ్ లూమ్స్, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ తెలిపారు. శుక్రవారం కాకినాడ యాంకరేజి పోర్టులో రూ.90 కోట్ల నిధులతో అభివృద్ధికి చేపట్టిన వివిధ పనులకు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, హాండ్ లూమ్స్, టెక్స్టైల్స్ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి అమరనాథ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 30వేల మంది కార్మికులకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఉపాధి కల్పిస్తున్న కాకినాడ యాంకరేజి పోర్టు ఆధునీకరణ పనులకు మంత్రిగా తాను బాధ్యతలు చేపట్టిన రోజే తొలి సంతకం చేసే అదృష్టం తనకు లభించిందని, ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవకాశం తనకు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాకినాడలో తొలిసారిగా 8వేల టన్నుల సామర్థ్యంతో బ్రోత్రా షిప్పింగ్, సాన మెరైన్ సంస్థల ద్వారా నిర్మించిన షిప్పును మంత్రి అమరనాథ్ ప్రారంభించారు. కాకినాడలో నౌకా నిర్మాణ రంగ అభివృద్ధికి ఈ షిప్ నాంది పలకనుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినామాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ కాకినాడ యాంకరేజి పోర్టు అభివృద్ధితో పోర్టుపై ఆధారపడిన 30వేల కార్మికుల జీవితాలలో సీఎం జగన్ నిండు భరోసా నింపారన్నారు. పేదరికంపై పోరాటానికి పేదలకు నవరత్నాలను ఆయుధంగా ఇచ్చి, కష్టంలో ఉన్న ద్రౌపతిని ఆదుకున్న శ్రీకృష్ణ పరమాత్మునిలా సీఎం జగన్ పేదలను ఆదుకుంటున్నారన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంశంలోనూ, జిడిపి వృద్ధిలోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో పయనిస్తోందని, ఓర్వలేని ప్రతిపక్ష నేతలు, పక్షపాత మీడియా విష ప్రచారానికి పాల్పడుతున్నాయన్నారు.

కాకినాడ ఎంపి వంగా గీత మాట్లాడుతూ జిల్లాలో పోర్టులు అభివృద్ధి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పెరుగుతున్న పారిశ్రామిక విస్తరణ అవసరాల దృష్ట్యా విమానాశ్రయాన్ని కూడా మంజూరు చెయ్యాలని మంత్రి అమరనాథ్‌ను కోరారు. ఎపి మారిటైం బోర్డు చైర్మన్ కె.వెంకటరెడ్డి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మాట్లాడుతూ దశాబ్దాలుగా నిరాదరణకు గురైన కాకినాడ యాంకరేజి పోర్టు పూర్వ వైభవాన్ని అందుకోనున్నందున ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎపి మారిటైం బోర్డు డిప్యూటీ సీఈఓ బిఎం రవీంద్రరెడ్డి, స్వాగతం పలుకగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళా దీప్తి, కాకినాడ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, పోర్టు ఆఫీసర్ కెప్టెన్ కె.శ్రీధర్మశాస్త్ర, మెరైన్ ఎస్ఈ జివి రాఘవరావు, కాకినాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వారణాసి రాఘువులు, కార్మిక సంఘాల నేతలు ఎ.సత్తిబాబు, పి.నూకరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అనిల్ ఇంటి ముందు బిజెవైఎం నేతల ధర్నా

## అయ్యప్పమాల ధరించి ముస్లిం టోపీ ఎలా పెట్టుకుంటారు?

## ఎమ్మెల్యే అనుచరులు రాళ్లదాడి

**నెల్లూరు నవంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ జలవనరుల శాఖా మాజీమంత్రి పోలుబోయిన అనిల్‌కుమార్ పవిత్రమైన అయ్యప్ప మాల ధరించి, ముస్లిం టోపిని పెట్టుకోవడం హిందువులను కించపరచడమేనని, హిందు సమాజానికి, అయ్యప్ప భక్తులకు అనిల్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్‌సింగ్ డిమాండ్ చేశాడు. ఎమ్మెల్యే అనిల్ అయ్యప్ప మాల ధరించి ముస్లింలు నిర్వహించిన ఒ కార్యక్రమంలో పాల్గొని వారితోపాటు టోపిని ధరించాడని శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలో ఇస్కాన్ సిటీలో ఉన్న అనిల్‌కుమార్ ఇంటి గేటు వద్ద బిజేవైఎం నాయకులు ధర్నా నిర్వహించారు. అనిల్ తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని ప్లెక్ కార్డులను పట్టుకుని, నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వెంటనే ఆందోళనను విరమించాలని తెలుపుతున్న తరుణంలో ఎమ్మెల్యే అనుచరులు బిజేవైఎం నాయకులపై రాళ్ళు దాడి చేశారు. పోలీసులు అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా బిజేవైఎం నేతలు పోలీసులు ధౌర్జన్యం నశించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ అనిల్ కుమార్ ఇంటి ముందు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమను పోలీసులు అరెస్టు చేయడం చూస్తూంటే వారు వైసీపీ కార్యకర్తలా అనే అనుమానం వస్తోందన్నారు. పోలీసులు పూర్తిగా వారి పోలీసులు తొత్తులుగా మారిపోయారని అర్థం చేసుకోవచ్చన్నారు. పోలీసులు వారిని అరెస్టు చేసి నాలుగోవ పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజేపి జిల్లా



ధర్నా చేస్తున్న బిజెవైఎం నేతలు

విధులను విస్మరించి కార్యకర్తల్లాగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆరోపించారు. క్షమాపణలు చెప్పాలని తాము నిరసన తెలుపుతుంటే ఎమ్మెల్యే అనుచరులు మమ్మల్ని బూతులు తిడుతూ, రాళ్ళతో కొడుతుంటే పోలీసులు వారిని అడ్డుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో దాడి చేసినా వారిని వదిలేసి తమపై కేసు నమోదు చేయడం వైసీపీ నాయకులకు అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి.ఆంజనేయరెడ్డిలు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. అనంతరం పోలీసులు బీజేవైఎం నాయ కుల వద్ద సంతకాలు తీసుకుని విడిపెట్టారు. ఈ ధర్నాలో బిజేవైఎం నాయకులు నవనీత్‌రెడ్డి, సుమన్‌ప్రజాపతి, కృష్ణతేజ, శ్రీనివాసులు, అశోక్ నాయుడు బిజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిరుమల ఆలయంలో డిసెంబర్ 16నుంచి తిరుప్పావై ప్రవచనాలు

## సుప్రభాతసేవ రద్దు

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభ సందర్భంగా కలియుగ వైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి డిసెంబర్ 16వతేదీ నుంచి జనవరి 15వరకు తిరుప్పావైప్రవచనాలు పఠిస్తారు. ఆనెలరోజులు ఏకంగా తెల్లవారుజామున తిరుమల ఆలయంలో గోదాదేవి రచించిన తిరుప్పావై ప్రవచనాలతోనే గోవిందుడిని ఆలయ అర్చకులు, పరిచారికలు మేల్కొలుపుతారు. రోజుకో పాశురం వంతున 30 రోజులు పాటు ఈ పాశురాల పఠిస్తూ మేల్కొలుపుతారు. ఏడాదిలో తిరుమల ఆలయంలో నెలరోజులు తప్ప మిగిలిన రోజుల్లో ప్రతిరోజూ బ్రహ్మీముహూర్తంలో తెల్లవారు జామున 2.30గంటల నుంచి 3గంటల మధ్యలో శ్రీనివాసుడికి జయవిజయుల అనుజ్ఞతో 'కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తితే' అంటూ సుప్రభాతసేవ జరుగుతుంది. ఆ తరువాత ఆనందనిలయంలో ద్వారాలు తెరచి లోపలకు ప్రవేశిస్తారు. భగవంతుని ధ్యానించి నవనీతము నివేదిస్తారు. ధనుర్మాసంలో స్వామిరికి ఎంతో ప్రీతిపాత్రమైన బెల్లం దోసెలను నివేదిస్తారు.



స్వాధీనం చేసుకున్న వాహనాలు తుప్పుపట్టిపోతున్న దృశ్యం

# శివయ్యా.. తుప్పు పట్టిన వాహనాలకు మోక్షం ఎప్పుడయ్యా?

**తొట్టంబేడు, నవంబర్ 25 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమరవాణాకు సంబంధించి ఆశాఖ పట్టుకున్న వాహనాలు ఏడేళ్ళుగా అటవీశాఖ కార్యాలయంలో తప్పుపడుతున్నాయి. గతంలో పరిపాలించిన తెలుగుదేశంనాయకులు కొన్ని వాహనాలను ప్రభుత్వ కార్యక్రమాలను ఉపయోగించడానికి వీలుగా నిర్ణయాలుతీసుకున్నారు. కండిషన్‌లో ఉన్న వాహనాలను శ్రీకాళహస్తి మున్సిపాలిటీ, వ్యవసాయమార్కెట్‌కమిటీ, తొట్టంబేడు తహశీల్దార్, మండలపరిషత్ కార్యాలయం, రెవెన్యూ అధికారులు ఉపయోగించేందుకు వీలుకల్పించడమే కాకుండా ఆయా కమిటీల చైర్మన్‌లకు కూడా వాహనాలను అందించారు. అయితే పదుల సంఖ్యలో వాహనాలు ఇంకా అటవీశాఖ ఆవరణలో శిథిలావస్థకు చేరుకోవడమేకాకుండా తుప్పుపట్టాయి. మరి వీటికి మోక్షం ఎప్పుడు? ముక్కంటీశా..అని వేడుకుంటున్నాయి. శ్రీకాళహస్తి అటవీశాఖ పరిధిలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, బుచ్చినాయుడుకండ్రిగ, కెవిబిపురం మండలాలు వస్తాయి. పలు ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమరవాణా చేస్తున్నట్లు సమాచారం అందింతే వాహనాలను అటవీశాఖాధికారులు ప్రాణాలకు తెగించి అందులో తరలిస్తున్న ఎర్రచందనం దుంగలతో పాటు వాహనాలను సీజ్‌చేయడం జరుగుతోంది. వీటన్నింటిని అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలోనే ఉంచడంతో పాములు బెడద ఎక్కువగా ఉంది. వాహనాలు తుప్పు పట్టిపోతున్నా వేలం వేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారు. ఇక వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకసారి వేలం వేయడంలో ఓతొమ్మిది వాహనాలు మాత్రం అక్కడి నుంచి కదిలాయి. స్మగ్లర్లు తరలిస్తున్న వాహనాను సీజ్‌చేయడం, నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపడం జరుగుతోంది. అయితే సీజ్ చేసిన వాహనాలను వేలం వేయాలంటే సుమారు 2 నుంచి మూడు సంవత్సరాలు వరకు సమయం పడుతోంది. అంతవరకు సీజ్ చేసిన వాహనాలు తుప్పుపట్టిపోతున్నాయి. అయితే గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అటవీశాఖ కార్యాలయాన్ని ఎంపిడిఓ కార్యాలయ పరిధిలో నుంచి ఖాళీ చేయాలని తీర్మానం చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలుతీసుకోలేదు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోపాముడబెడద ఎక్కువగా ఉంది. కార్యాలయ ఆవరణలో ఓలారీ తప్పు పట్టిపోయింది. ఇందుకు సంబంధించి కేసు కూడా కోర్టులో నడుస్తున్నట్లు సమాచారం. ఇక స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను కూడా అటవీశాఖ కార్యాలయంలోనే ఉంచాల్సివస్తోంది. ఇకనైనా అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాలు ప్రభుత్వం వేలంవేసే దిశగా చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విద్యార్థులకు అకడమిక్ స్టార్ ఆల్ రౌండర్ పతకాలు

## తరగతుల వారీగా మెడల్స్‌ఇవ్వనున్న ఎస్సీ గురుకులాలు

## విద్యార్థుల్లో పోటీతత్వం అలవడడానికి జనవరి నుంచి కొత్త పథకం

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి మేరుగు నాగార్జున



**సచివాలయం, నవంబర్25, ప్రభాతవార్త:** ఎస్సీ గురుకులాల్లో చదువుల్లోనూ, క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు తరగతుల వారీగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలు ఇచ్చే ప్రోత్సాహక విధానాన్ని అమలు చేయనున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో రాబోయే జనవరి మాసం నుంచి ఈ పతకాలను విద్యార్థులకు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో విద్యార్థుల ప్రతిభాపాటవాలను మరింతగా మెరుగులు దిద్దడానికి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి మెడల్స్ పథకాన్ని తీసుకువస్తున్నామని నాగార్జున శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాల్లో ఉండే విద్యార్థులలో 5 నుంచి 8వ తరగతి వరకూ చదివే విద్యార్థులకు వారు సాధారణ పరీక్షలలో సాధించిన మార్కుల ఆధారంగానూ, 9 నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు వారు వారాంతపు పరీక్షలలో సాధించిన మూర్కుల ఆధారంగానూ ఈ పతకాలను అందిస్తారని చెప్పారు. విద్యా విభాగంలో మూడు, క్రీడలు ఇతర విభాగాల్లో మూడు చొప్పున ప్రతి తరగతికి రెండు స్వర్ణ పతకాలు, రెండు రజక పతకాలు, రెండు కాంస్య పతకాలు చొప్పున మొత్తం 6 పతకాలను విద్యార్థులకు వారి క్లాస్ టీచర్ల ద్వారా అందిస్తామని చెప్పారు. అకడమిక్స్‌లో గోల్డ్ స్టార్, సిల్వర్ స్టార్, బ్రాంజ్ స్టార్ పతకాలను ఇవ్వడం జరుగుతుందని చదువుల్లో మార్కులు కాకుండా క్రీడలతో పాటు ఇతర అంశాల్లో అధిక మార్కులు సాధించిన వారికి ఆల్ రౌండర్ పతకాలను ఇస్తారన్నారు. ఈ పతకాలను సాధించిన విద్యార్థులు వాటిని స్కూలు పని చేస్తున్న సమయంలో తమ యూనిఫాంలకు దరించి ఉంటారని.. దీంతో తల్లిదండ్రులకు కూడా తమ పిల్లలు గురుకులంలో ఏ స్థాయిలో ఉన్నారనే విషయం అర్థమవుతందన్నారు. ప్రతి గురుకులానికి 48 అకడమిక్, మరో 48 ఆల్ రౌండర్ పతకాలను అందిస్తామని చెప్పారు. రోలింగ్ విధానంలో ఇచ్చే ఈ పతకాలను ఏ వారానికి ఆ వారం ఎక్కువ మార్కులు సాధించిన వారికి బదిలీ చేయడం జరుగుతుందన్నారు. మొదట పతకాలు సాధించిన విద్యార్థులు ఆ తర్వాత తమ కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు అందజేయాల్సి ఉంటుందన్నారు. దీంతో పతకాలను తమ వద్దే ఉంచుకోవాలన్న నేపథ్యంలో పోటీతత్వ పెరుగుతుందన్నారు. 2023 జనవరి 3వ తేదీ నుంచి అన్ని గురుకులాల్లో ఈ పతకాలను విద్యార్థులకు ఇవ్వడం ప్రారంభిస్తామని నాగార్జున తెలిపారు.

సీఎం జగన్మోహన్‌రెడ్డిని వివాహ మహోత్సవానికి ఆహ్వానించిన

## మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతిదేవి



11లో

## నేడు వైవీ సుబ్బారెడ్డి రాక



11లో



## మిలీనియం శ్రీధర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త


స్కిల్ ట్రైనింగ్-జాబ్ ఫెయిర్స్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన మిలీనియం శ్రీధర్‌రెడ్డిని నార్త్ పార్టీ ఆఫీసులో శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మిగతా11లో

# పేదల ఇళ్ల పథకానికి ఈఏడాది రూ.5655/- కోట్లు ఖర్చు

### యజ్ఞంలా కొనసాగుతున్న ఇళ్ళ నిర్మాణం

### రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



రాష్ట్రంలో ఇళ్లులేని లక్షలాది మంది నిరుపేదలకు గృహ యోగం కల్పించాలనే గొప్ప సంకల్పం తోజగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాలు-పేదలందరికీ అమలు చేస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5655/- కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. నిర్ధేశించుకున్న సమయంలోగా ఇళ్ల నిర్మాణం పూర్తికావాలని నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంపై నిర్వహించిన సమీక్షలో సీఎం జగన్ అధికారులను ఆదేశించారని అన్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం జాతీయ రహదారులపైనే జరుగుతున్నాయని, అతివేగం, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించడమే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని విజయసాయిరెడ్డి తెలిపారు. గత ఏడాది దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులపై జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 53615 మంది మృత్యువాత పడ్డారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడిన వారిలో 34.5శాతం మంది జాతీయ రహదారుల్లో జరిగిన ప్రమాదాల్లో చనిపోయిన వారేనని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వేగాన్ని నియంత్రిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు.

# రాష్ట్రంలో ఆర్బీకెలు దేశంలో ఆదర్శవంతం

### రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తే అధిక లాభాలు

### రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 25 ప్రభాతవార్త

వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటిస్తూ ఎరువులు, పురుగుమందులు వినియోగిస్తే వ్యవసాయంలో అధిక రాబడి సాధించవచ్చని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ రంగాల భాగస్వామ్య పక్షాల ముఖాముఖి చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రాలో పాడి పరిశ్రమ ద్వారా అధిక ఆదాయం వస్తుందని అన్నారు. రైతులను దేశీయ ఆవులను పెంచేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. రైతులు కొత్త పంటలు వేసే ముందు వాతావరణానికి అనుగుణంగా లాభసాటి పంటలను వేసుకోవాలని రైతులకు సూచించాలన్నారు. ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న రుణాలు, రాయితీలపై అవగాహన ఉండాలన్నారు. ధాన్యం సేకరణ పారదర్శకంగా జరగాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో రైతుల కష్టనష్టాలను గుర్తించేందుకు ఈ వ్యవసాయ మిషన్ యొక్క ముఖ్య ఉద్ధేశమని అన్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు చేరాల్సిన ప్రతి పథకం అందేలా చేయాలని వ్యవసాయ అధికారులను కోరారు. కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున్ మాట్లాడుతూ రైతుల యొక్క క్షేత్ర స్థాయి సమస్యలు తెలుసుకునేందుకు ఈ వ్యవసాయ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఎవరికైనా అందనట్లయితే సచివాలయంలో తెలపాలని సూచించారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి ఎన్నో సంస్కరణలు చేశారని తెలిపారు. పెట్టుబడి నుంచి గిట్టుబాటు ధర వరకు ప్రభుత్వం ఆర్బీకెలు, సచివాలయ వ్యవస్థ, వాలంటీర్స్ ద్వారా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డివిఎ ప్రసాద్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు ఇతర జిల్లాలతో సమానంగా విశాఖ జిల్లాలో కూడా అందించాలని కమిషన్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పి.చిన్నతల్లి, అగ్రికల్చర్ మిషన్ మెంబర్ రామారావు, ఎగ్జిక్యూటివ్ మిగతా11లో

### మంత్రి గుడివాడ అమర్ 'స్పందన'పై

# వైసీపీ క్యాడర్‌లో హర్షాతిరేకాలు

### అమర్ లాంగ్‌లీవ్ అంటూ నినాదాలు

ప్రభాతవార్త, విశాఖపట్నం



ఆపదలో ఉన్న పార్టీ సానుభూతి పరుడిని ఆదుకోవడంతో మంత్రి గుడివాడ అమర్ చూపిన చొరవ పార్టీ క్యాడర్‌లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. సాధారణ కార్యకర్త ఫోన్ చేసి అన్నా పరిస్థితి ఇదీ.. మీరు స్పందించి ఒక్కమాట చెపితే వారికి కొండంత అండగా ఉంటుందని పార్టీ సానుభూతి పరుడు మంత్రి గుడివాడకు ఫోన్ చేశాడు. వెనువెంటనే మంత్రి స్పందించిన తీరుకు క్యాడర్ మొత్తం హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. ఇందుకు సంబంధించిన వివరాలు మేరకు మెడికవర్ హాస్పిటల్‌లో బేవర జగదీష్ అనే వైసీపీ సోషల్ మీడియా సైనికుడు తనకు బాగాతెలిసిన వారిని పరామర్శించేందుకు హాస్పిటల్‌కు చేరుకున్నాడు. అప్పటికే పేషెంట్‌ను డిశ్చార్జి చేస్తూ హాస్పిటల్ యాజమాన్యం రూ. 1.30 లక్షల బిల్లు చేతిలో పెట్టారు. దీన్ని చూసిన పేషెంట్ బంధువులు బిల్లు మొత్తంలో ఏమైనా తగ్గించమని యాజమాన్యాన్ని ప్రాధేమపడ్డారు. బేవర జగదీష్ కూడా యాజమాన్యాన్ని సంప్రదించాడు. వంద రూపాయలు కూడా తగ్గదని తెగేసి చెప్పింది యాజమాన్యం. ఏం చేయాలో పాలుపోక అక్కడే తచ్చాడుతూ మంత్రి అమర్‌నాథ్ ఆశ్రయిస్తే ప్రయోజనం ఏమైనా ఉంటుందోనని ఆశతో గుడివాడ అమర్‌నాథ్‌కు ఫోన్ చేశాడు. వెంటనే స్పందించిన అమర్ బిల్లు విషయంలో రాయితీ ఇవ్వాలంటూ సిఫార్సు చేయడంతో హాస్పటల్ యాజమాన్యం 20వేల తగ్గించింది. దీంతో అక్కడున్న వారు ఒక సాధారణ కార్యకర్త మంత్రికి ఫోన్ చేయడం వెనువెంటనే మంత్రి స్పందించి సమస్య పరిష్కరించడంపై క్యాడర్‌లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యారు. సహాయం చేసే గుణం కార్యకర్తల్లో ఉంది, దానికి బలాన్నిచ్చే గుణం నాయకుల్లో ఉంటేనే క్యాడర్ నూతనోత్సాహంతో పనిచేస్తారని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# ప్రణాళికా బద్ధంగా సంక్షేమం అభివృద్ధి : ఉప ముఖ్యమంత్రి బూడి





మాడుగుల, నవంబర్ 25 ప్రభాతవార్త

ప్రణాళికా బద్ధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శుక్రవారం మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఉపసర్పంచ్ స్థాయి నుంచి ఉప ముఖ్యమంత్రి స్థాయి వరకు నా ప్రయాణం లోను ప్రయత్నంలోను ఎలాంటి మార్పు లేదన్నారు. తీవ్రమైన ఎండకు, వానకు, లెక్క చేయకుండా, ఆరోగ్యం సహకరించకపోయినా ప్రజల పట్ల ఉన్న ప్రేమతో ప్రజల వద్దకు వెళ్తున్నానన్నారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలోని ఎలాంటి సాంకేతిక లోపాలు ఉండకుండా సచివాయలం, వాలంటీర్లతో సమగ్ర సమావేశం ద్వారా పరిష్కరిస్తున్నామని చెప్పారు. గ్రామం తాలూకా సమస్య పరిష్కారం కోసం ఉపముఖ్యమంత్రిగా ఉండి కూడా వార్డు మెంబర్ కన్నా ఎక్కువగా పని చేస్తున్నామన్నారు. నా సొంత గ్రామమే నా పనితీరుకు నిదర్శనమని, వార్డు మెంబర్ స్థాయి నుంచి కూడా నా గ్రామాన్ని ప్రణాళికా బద్ధంగా తీర్చి దిద్దానన్నారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు నియోజకవర్గాన్ని ప్రణాళికా బద్ధంగా అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని గత ప్రభుత్వం లాగా అసంపూర్ణ ప్రభుత్వ నిర్మాణాలు ఉండకూడదన్నారు. గుండు పాలెం నుంచి రొంగలి నాయుడు పాలెం రోడ్డు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సంక్షేమానికి ధీటుగా అభివృద్ధి చేస్తున్నామని కాబట్టే ఇంటింటికి వెళ్లగలుగుతున్నామన్నారు. గ్రామ మౌళిక స్వరూపాన్ని బట్టి గ్రామానికి నీటి అవసరాల రీత్యా అధిక నిధులు మంజూరు చేస్తున్నామని, మాడుగుల నియోజకవర్గానికి 150 కోట్లు రూపాయలు కేవలం నీటి అవసరాల కోసం ఖర్చు చేస్తున్నామని, ప్రతీ గ్రామానికి ఇచ్చిన నిధులను రచ్చబండ మిగతా11లో

# పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం, నవంబర్ 25 ప్రభాతవార్త

భీమిలీ నియోజకవర్గం, పద్మనాభం మండలంలో శుక్రవారం మండలంలో రూ.1 కోటి 10 లక్షల నిధులతో నూతనంగా నిరిక్మంచిన కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలను ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భీమిలీ నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అవంతి చదువుల తల్లి సరస్వతీ దేవి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి సుమాంజలి ఘటించడం జరిగింది. అనంతరం ముత్తంశెట్టి కస్తూరిబా గాంధీ కళాశాల





విద్యార్థినులతో కళాశాలలో వసతులు ఎలా ఉన్నాయి బోధన ఎలా జరుగుతుంది. ఇలా పలు విషయాలు ముఖాముఖిగా అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ దివంగత నేత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పాలనలో రైతే రాజు అనే విధంగా ఉచిత కరెంటు ఇచ్చి హరితా ంధ్ర ప్రదేశ్ చేస్తే ఆయన కుమారుడు పది అడుగులు వేసి వ్యవసాయం పలు సంస్కరణలు రైతు భరోసా కేంద్రాలు పెట్టి వ్యవసాయం దండగా అనే దానిని పండుగలా చేసేలా రైతన్న జీవితాల్లో వెలుగులు నింపారు. అదే రైతు భరోసా కేంద్రాల్లో నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం చాలా మంచి విషయం మిగతా11లో





## పంచకర్లకు అభినందనల వెల్లువ

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో విజయనగరం జిల్లా ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతిదేవి, జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభస్వాతిరాణిలు మర్యాదపూర్వకంగా కలిసి తన కుమారుడు శోభ అన్వేష్‌కుమార్ వివాహ మహోత్సవానికి హాజరుకావాలని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వివాహ ఆహ్వానపత్రికను అందజేశారు.



## డిసెంబర్‌లో మాకవరపాలెంకు సిఎం జగన్ రాక !

-:- రూ. 900 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

-:- ఈ ప్రాంతం ప్రజలు సిఎంకు రుణపడి ఉంటాం

-:- ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయండి

-:- 28 నుంచి వీల్‌చైర్‌లో గడప గడప కార్యక్రమం

- నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్



11లో

## సంక్షేమానికి చిరునామా జగనన్న

### పేదల జీవితంలో వెలుగులు నింపడమే ఆయన లక్ష్యం



మాడుగుల, నవంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిరునామా అని పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ఆయన ధ్యేయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శుక్రవారం మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరాపల్లి మండలం తారువ గ్రామ సచివాలయం పరిధిలోని చిననందిపల్లి గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంమిగతా11లో

## వైకాపా నేత శరగడం చిన్నప్పలనాయుడుపై పెందుర్తి పిఎస్‌లో ఫిర్యాదు

### - పెయింట్ కంపెనీ సూపర్‌వైజర్ కిడ్నాప్ కేసులో...

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)


బెర్జర్ పెయింట్ కంపెనీ సూపర్‌వైజర్ కిడ్నాప్ కేసులో పెందుర్తి వైకాపా నేత శరగడం చిన్నప్పలనాయుడుపై స్థానిక పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసినట్టు తెలుస్తోంది. ఇంటికి వేసే పెయింటింగ్ విష యంలో బెర్జర్ పెయింటింగ్ కంపెనీ సూపర్‌వజర్ సుబ్రహ్మణ్యం వర్మతో శరగడం చిన్నప్పలనాయుడు గొడవ పడ్డాడు. దీంతో సుబ్రహ్మణ్యం వర్మను చిన్నప్పల నాయుడును ఇంటి స్టోర్ రూమ్‌లో బంధించి వేధించడం ప్రారంభించాడు. విషయం తెలిసిన వర్మ కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో విషయం వెలుగలోకి వచ్చింది. బాధితుడు సూపర్‌వైజర్ సుబ్రమణ్య వర్మ అతని తల్లి ఫిర్యాదు మేరకు పెందుర్తి పోలీసులు చినఅప్పలనాయుడుపై కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది

**అది నుంచి అతను అంతే...!**

ఇదే పెందుర్తి పోలీస్ స్టేషన్లో శరగడం చిన్నప్పలనాయుడుపై ఓ మహిళ ఫిర్యాదుతో 2019, మే 22న కేసు నమోదయ్యింది. పెందుర్తిలోని అతని కాంప్లెక్స్‌లో ఆదిత్య సెల్‌పాయింట్ దుకాణం, మిగతా11లో

# ఎలక్ట్రిసిటీ పవర్ డిస్కనెక్ట్ మోసాలపై బహుపరాక్..!

### - మిర్రర్ అధారిత మొబైల్ అప్లికేషన్స్ డౌన్లోడ్ చేయొద్దు - అన్లైన్ పార్ట్ ట్రైమ్ జాబ్ మోసాల బారిన పడొద్దు - పార్ట్ ట్రైం జాబ్ ఆఫర్స్‌పై వచ్చే లింక్లను ఓపెన్ చేయొద్దు - సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన




(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

సైబర్ నేరాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విశాఖ పోలీసులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో అన్లైన్ చెల్లింపులు విపరీతంగా పెరిగాయి. అనేకమంది గ్యాస్‌బిల్, ఎలక్ట్రిసిటీ బిల్, ఇన్సూరెన్స్, ఇతర రకాలైన చెల్లింపులను అన్లైన్ ద్వారా చేస్తున్నారు. వీటిని ఆధారంగా చేసుకొని ప్రస్తుత రోజులో సైబర్ నేరగాళ్లు అనేక రకాల నేరాలు చేస్తున్నారు. వాటిలో భాగంగా బాధితుని మొబైల్‌కు మీ ఎలక్ట్రిసిటీ పవర్ డిస్కనెక్ట్ అవుతుంది. మీ బిల్లు అప్డేట్ కాలేదు. అని, మెసేజ్‌లో వున్న నెంబర్‌కి కాల్ చేయండి అని ఒక మొబైల్ మెసేజ్ పంపిస్తారు అది నిజం అని నమిమన బాధితుడు ఆ మొబైల్‌లో ఉన్న నెంబర్‌కి కాల్ చేస్తారు. అప్పుడు ఒక తెలియని వ్యక్తి తనకు తానుగా ఎలక్ట్రిసిటీ బిల్ డిపార్ట్మెంట్ నుంచి కాల్ చేస్తున్నట్టుగా నమ్మించి, కరెంట్ బిల్లు మిగతా11లో

# రుషికొండలో పర్యావరణ అత్యాచారం

### ప్రకృతి విధ్వంసానికి పాల్పడ్డ వైసీపీ ప్రభుత్వం -సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ



ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖలోని రుషికొండలో రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ అత్యాచారానికి పాల్పడిందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. హైకోర్టు అనుమతితో శుక్రవారం ఆయన రుషికొండ తవ్వకాలను, అక్కడి నిర్మాణాలను పరిశీలించారు. రుషికొండకు కొంచెం దూరంలో నారాయణ వాహనాన్ని పోలీసులు మిగతా11లో

## విశాఖలో ఆరుగురు సిఐలకు స్థానచలనం

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆరుగురు సీఐలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈస్ట్ ట్రాఫిక్ విభాగానికి అటాచ్ చేయబడిన బి.తిరుమలరావును టూ టౌన్ లా అండ్ ఆర్డర్‌కు అక్కడ పనిచేస్తున్న కె.వెంకట్రావును స్పెషల్ బ్రాంచ్-1కు బదిలీ చేశారు. ఎస్బీ-1లో ఉన్న హెచ్. మల్లేశ్వరరావును విఆర్‌కుబదిలీ చేసి ఎంవిపి పిఎస్ లా అండ్ ఆర్డర్‌కు అటాచ్ చేశారు. అక్కడ ఉన్న కె.ఎన్.ఎస్.విప్రసాద్‌ను ద్వారకా ట్రాఫిక్ విభాగానికి అక్కడ ఉన్న సిహెచ్.షణ్ముఖరావును విఆర్‌కు బదిలీ చేసి ఈస్ట్ ట్రాఫిక్-2కు అటాచ్ చేశారు. అక్కడ ఉన్న ఏ.వి.లీలారావును వీఆర్ బదిలీ చేశారు.

## 13వ వార్డులో ఇళ్ళు పట్టాలు పంపిణీ

ఆరిలోవ, నవంబర్ 25, ప్రభాతవార్త



జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవలో జగనన్న ఇళ్ళు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్య నారాయణ హాజరై 7,11 సచివాలయాలకు సంబందించి 52 మంది లబ్ధిదారులకు ఇళ్ళు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళ అధ్యక్షురాలు కె. శిరీషా, బి. వెంకటరెడ్డి, బేతా దుర్గారావు, శ్రీను, గోవింద్, బాబురావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు వైఎస్సార్ బీమా అందజేత



ఆరిలోవ, నవంబర్ 25, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు పార్వతీనగర్‌లో కంటుబోతు రాజేష్ అనే వ్యక్తి గుండెపోటుతో హఠాత్తుగా మృతిచెందాడు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ బీమా క్రింద మృతుడు భార్య కంటుబోతు ఈశ్వరికి తక్షణ సాయంగా 10 వేల రూపాయిలు అందజేశారు. తదుపరి నగదు నామిని అకౌంట్‌కు చేరుతాయని పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ హైమావతి, వార్డు అధ్యక్షులు ఎన్. సత్యనారాయణ, ఉమెన్ ప్రొటెక్షన్ పూర్ణిమ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్ల రమేష్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీవత్సవ్

ఆరిలోవ, నవంబర్ 25, ప్రభాతవార్త



వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా ప్రెసిడెంట్‌గా నియమితులైన పంచకర్ల రమేష్‌బాబును శుక్రవారం వైఎస్సార్ సీపీ నేత ద్రోణంరాజు శ్రీవత్సవ్, మాజీ వుడా చైర్మన్ పీఎస్ఎన్ రాజు, కార్పొరేటర్ కోదూరు అప్పలరత్నం, మాజీ కార్పొరేటర్ జగ్గుపల్లి అప్పలరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుబ్లి సురేష్, సీనియర్ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ, మాజీ కపకమహాలక్ష్మి ట్రస్ట్ కాళ్ళ సూర్యప్రకాష్, మాజీ టర్నర్ చౌల్ట్రీ చైర్మన్ లింగం శ్రీనివాస్ తదితర ముఖ్యనాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణే మనందరి కర్తవ్యం : డిఎస్పీ ప్రవీణ్

### - నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద మొక్కలు నాటిన విద్యార్థులు



నక్కపల్లి, నవంబర్25, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి పరిరక్షణగా కాపాడే విషయంలో ఒక కర్తవ్యంగా భావించాలని నర్సీపట్నం ఇన్‌ఛార్జి డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్సు ఆవరణలో శుక్రవారం ప్రగతి, ఎం.ఎల్.ఏ.ఎస్ కళాశాల విద్యార్థులు యాజమాన్యాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌ఛార్జి డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ చేతులమీదుగా ఆర్టీసీ కాంప్లెక్సు బయట మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ఆయన మాట్లాడారు. ఒక మొక్క నాటడం వల్ల దాని నుంచి వచ్చే ఉపయోగాలు వెలకట్టలేమని అన్నారు. నేటి విద్యార్థులు సమాజానికి రేపటి దిక్సూచికలని, మొక్కలు పెంచే విషయంలో సమాజంలో ప్రతీ ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని డిఎస్పీ అన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక మొక్క నాటాలనే కర్తవ్యంతో అడుగులు వేస్తే మనం వేసే అడుగులు కాలుష్యం పూరిస్థాయిలో నియంత్రించేందుకు భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం నర్సీపట్నం ఇన్‌ఛార్జి డిఎస్పీ ప్రవీణ్‌కుమార్‌ను కళాశాల యాజమాన్యం, స్థానిక ప్రజాప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు మీసాల సుబ్బన్న, ప్రిన్స్‌పాల్, ఆర్టీసీ డిపో మేనేజర్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సింహగిరిపై నృసింహా దీక్షలు ప్రారంభం

### శాస్త్రోక్తంగా మాలలు ధరించిన భక్తులు

### హరినామస్మరణ నడుమ భక్తుల కోలాహలం

సింహాచలం ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం సింహాచలం శ్రీవరాహలక్ష్మి నృసింహస్వామివారి ఆలయంలో శుక్రవారం సింహాద్రినాధుడి నృసింహ దీక్షలు ఘనంగా ప్రారంభించారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ నృసింహ దీక్షల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భక్తులు హరినామ స్మరణ నడుమ సింహగిరి పులకరించింది. ఏకధాటిగా కురిసిన భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నృసింహ దీక్షలు ధరించేందుకు పలు ప్రాంతాలు నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. తొలుత ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, పురోహితులు కర్రి సీతారామాచార్యులు ఇతర అర్చక పరివారం, సహాయ కార్యనిర్వహణాధికారి నరసింహ రాజు, ఆలయ ధర్మకర్తల మండలిసభ్యులు గంట్ల శ్రీను బాబు, పలు భజన మండళ్లకు చెందిన భక్త బృందం అంతా తులసి మాలలతో, స్వామి రాగి డాలర్‌లు, పూజాద్రవ్యాలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణలు, మృదు మధుర మంగళవాయిద్యాలు నడుమ మాలలకు మంగళహరతులు ఇచ్చారు. అనంతరం ఆలయ రాజగోపురం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై తొలుత సింహాద్రినాధుడికి పూజలు చేశారు. పురోహితులు కర్రి సీతారామాచార్యులు, శ్రీకాంత్ తదితరలు ప్రత్యేక అర్చన గావించారు. తదుపరి అప్పన్న అష్టోత్తరం భక్తులతో స్మరింపచేశారు.



### దైవారాధనంతోనే భగవంతుడు అనుగ్రహం

దీక్షాపరులను ఉద్దేశించి ఆలయ స్థానాచార్యులు టిపి.రాజగోపాల్ అనుగ్రహ భాషణం చేశారు. మాలలు ధరించిన భక్తులంతా నియమ నిష్ఠలతో దీక్షాకాలాన్ని పూర్తి చేయాలన్నారు. దీక్షలు చేపట్టిన సమయంలో కాకుండా ఎల్లప్పుడూ నరసింహస్వామిని సేవించి వేడుకోవాలి అన్నారు. భక్తులు పిలవగానే ప్రత్యక్షంగా అయ్యే స్వామి భక్తులు పిలవగానే ప్రత్యక్షం అయ్యే స్వామి నృసింహుడు అన్నారు. పిలల్లకు దేవుడి పేర్లు పెట్టుకునే అలవాటు మరింతగా పెరగాలన్నారు. దీనివల్ల వృద్ధాప్యంలో పిల్లలు పేర్లు పెట్టి పిలుచుకుంటే అది భగవంతుడుని పిలిచినట్టుగా స్వామి చెంతకు చేరుతుందన్నారు. ఒడిశా, తెలంగాణతో పాటు రాష్ట్రలకు చెందిన భక్తులు పెద్దఎత్తున భక్తులు మాలలు ధరించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో వీటి సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. భగవంతుడు దృష్టిలో అందరూ సమానమని, వర్గ విభేదాలు లేకుండా ఐకమత్యంగా అందరు నృసింహ దీక్షలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ నృసింహ దీక్షలు చేపట్టేందుకు వందలాది మంది భక్తులు తరలిరావడం స్వామిపై భక్తిశ్రద్ధలతో ప్రధాన కారణం అన్నారు. నరసింహస్వామిని సేవించుకుంటే భక్తులకు ఎటువంటి కష్టమైనా క్షణాల్లో తొలగిపోతుంది అన్నారు. ఇటువంటి పుణ్య కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం రావడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్టు శ్రీనుబాబు చెప్పారు. దేవస్థానం అధికారలు దీక్షాపరులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ సూపరింటెండెంట్ పిల్లా శ్రీను, ఇన్‌చార్జ్ ఈఈ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బిసి ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులుగా శివరాత్రి నాగేశ్వరరావు నియామకం

పాడేరు, నవంబర్ 24, ప్రభాతవార్త



ఆల్‌ఇండియాబిసి ప్రజా వెల్ఫేర్ అసోషియేషన్ అల్లూరిసీతారామరాజు జిల్లా అధ్యక్షులుగా శివరాత్రి నాగేశ్వరరావును నియమిస్తూ ఆల్‌ఇండియాబిసి ప్రజా వెల్ఫేర్ అసోషియేషన్ జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పర్యటనలో భాగంగా నూతనంగా అల్లూరి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి నాగేశ్వరరావుకు, అలాగే ఆల్‌ఇండియాబిసి ప్రజా వెల్ఫేర్ అసోషియేషన్ అల్లూరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా దామరసింగి దివ్యను నియమించారు. వీరిద్దరికీ నియామకపు ఉత్తర్వులను జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు నియామకపు పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పొల్లవరపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బిసి జనగనను ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల్లో చేపట్టాలి

### ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధం - జాతీయ బిసి ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు



పాడేరు, నవంబర్ 24, ప్రభాతవార్త:

బిసి జనగనణ ను ఆంధ్రా-తెలంగాణ తెలుగు రాష్ట్రాల్లో కేంద్రం చేపట్టాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని జాతీయ బిసి ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా అల్లూరిసీతరామరాజు జిల్లా పాడేరు జిల్లా కేం ద్రంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆల్‌ఇండియా బిసి ప్రజా వెల్ఫేర్ అసోషియేషన్ జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు మాట్లాడారు. బిసిలకు ఉన్న అనేక సమస్యలపై జాతీయస్థాయిలో దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆంధ్రా-తెలంగాణ తెలుగురాష్ట్రాల్లో బిసి జనగణన ను చేపట్టాలని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నామని వెంకటేశ్వరరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2023 సంవత్సరంలో చేపట్టనుందన్నారు. ఆ నేపథ్యంలో బిసి కులాల వారీగా చేపట్టాలని వెంకటేశ్వరరావు కేంద్రాన్ని డిమాండ్ చేసారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని సుప్రీంతీర్పును ఆయన వ్యతిరేకించారు. ఉద్యోగ వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే మార్గం ఆయన అన్నారు. బిసి ప్రజా సంక్షేమ సంఘం చేస్తున్న పోరాటంలో బిసిలు అందరూ కూడా భాగస్వామ్యం కావాలని గూరురి వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. చట్ట సభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని 56 శాతం ఉన్నటువంటి బిసిలకు కేంద్ర ప్రభుత్వం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బిసి ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. ప్రైవేటు రంగంలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని, యూనివర్సిటీల్లో ఉద్యోగాలు నియామకంలో అమలు పరచాలని ఆయన విజ్ఞప్తి చేసారు. తమిళనాడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్టాలిన్ అగ్రవర్ణాల రిజర్వేషన్‌లు 10 శాతం అమలు చేయలేమని ప్రకటన చేయడాన్ని స్టాలిన్‌ను వెంకటేశ్వరరావు అభినందించారు. అల్లూరిసీతారామరాజు జిల్లాలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసామని ఇందులో భాగంగా అల్లూరి జిల్లా అధ్యక్షులుగా శివరాత్రి నాగేశ్వరరావు, జిల్లా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా దామరసింగి దివ్యను ఎంపికచేసినట్టు జాతీయ అధ్యక్షులు వెంకటేశ్వరరావు ప్రకటించారు. సంఘం రాష్ట్ర నాయకులు పొల్లవరపు అప్పారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో బిసి సంఘాలన్నీ ముందుకు తీసుకొని వెళతామని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా జనాభా నిష్పత్తి ప్రకారం మన వాటా దక్కటంలేదని అప్పారావు ఆవేధన వ్యక్తం చేసారు. ఉద్యమాలు ద్వారా బిసిల డిమాండ్లను సాధించుకోవాలని అప్పారావు పిలుపు నిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న తూ.గో. జిల్లా టిడిపి మైనార్టీసెల్ అధ్యక్షులు ఎండి ఖాన్

పాడేరు, నవంబర్ 24, ప్రభాతవార్త



ఉత్తరాంధ్రా జిల్లాల ఆరాధ్య దేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఖాన్, స్నేహితులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ ఖాన్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాన్నా అందజేసారు.

## పంచకర్లకు అభినందనల వెల్లువ







గాజువాక, నవంబర్ 25, ప్రభాతవార్త

విశాఖపట్నం వైఎస్ఆర్‌సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులయిన మాజీ శాసన సభ్యులు పంచకర్ల రమేష్‌బాబుకి మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు, ఏపీ రజక కార్పొరేషన్ డైరక్టర్ ఈగలపాటి యువశ్రీ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పంచకర్ల రమేష్ నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పెద్దలు వైవీ సుబ్బారెడ్డికి, విజయ్‌సాయిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## జువాలజీ అతిధి లెక్చరర్ పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త

విశాఖ నగరంలోలోని మద్దిలపాలెంలో గల డా.వివిస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల లో జువాలజి అతిధి లెక్చరర్ పోస్టు భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.ఐ విజయబాబు తెలిపారు. పిజి జువాలజీ సబ్జెక్టులో కనీసం 55శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన పోస్టు గ్రాడ్యుయేట్లు దరఖాస్లు చేయడానికి అర్హులని అన్నారు. ఈనెల 30వ తేదీ ఉదయం 10గంగలకు కళాశాల లో జరిగే ఇంటర్యూ కోసం అసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు తో హాజరుకావాలని తెలిపారు. దరఖాస్తులకు ఆఖరు తేదీ ఈనెల 29, మౌఖిక పరీక్ష ఈనెల 30వ తారీఖు అని ఇతర వివరాలకు డా.టి శామ్యూల్ దేవిడ్ రాజ్ ను సంప్రదించాలని (8897992401) తెలిపారు.

## వెంటాడుతున్న ఊబకాయం

### నేడు జాతీయ వ్యతిరేక ఊబకాయ దినోత్సవం

గాజువాక, నవంబర్25, ప్రభాతవార్త



ఊబకాయం అనేది దేశాన్ని పట్టిపీడిస్తున్న సమస్య. అనారోగ్య సమస్యల్లో ఊబకాయం అనేది ప్రధాన సమస్యగా మారింది. ఈ అధిక బరువు సమస్యను ఇప్పుడు ఎక్కువ మంది పిల్లలు, యుక్త వయస్కులను ప్రభావితం చేస్తుంది. దాదాపు 1404 మిలియన్ల స్థూలకాయ పిల్లలతో భారతదేశం ప్రపంచంలోనే 2వ దేశంగా ఉంది. భారతదేశంలో అధిక బరువు సమస్య ముఖ్యంగా చిన్నారుల్లో ఆహారపు అటవాట్ల వల్లే వస్తుందని నివేదికలువెల్లడిస్తున్నాయి. ఈ పెరుగుదుల వెనుక ఉన్న కారణం కేలరీల అసమతుల్యత. చాలా మంది పిల్లలు వినియోగించే శక్తి, ఖర్చు చేసిన శక్తి యొక్క సమతుల్యాన్ని కొనసాగించడంలో విఫలమవుతున్నట్ట గుర్తించాయి. గతంతో పోలిస్తే ఇప్పుడు 10రెట్లు ఎక్కువగా పెరిగిన ఊబకాయం సమస్య తాజా జాతీయ కుటుంభ ఆరోగ్య సర్వేప్రకారం పిల్లలలో ఊబకాయం రేటు గత సంవత్సరాలతో పోలిస్తే ఇప్పుడు 10రెట్లు ఎక్కువ అని అంచనా వేయబడింది. 2030నాటికి ప్రతి 10మంది భారతీయ పిల్లలలో ఒకరు ఊబకాయం బారిన పడతారని అంచనా. ఐరోపాలో పాఠశాల వస్సు పిల్లలు ప్రతి ఐదుగురులో ఒకరు అధిక శరీర బరువుతో బాధపడుతున్నారు. బాల్య కౌమార దశలో అధిక బరువు ఊబకాయం ప్రాబల్యం సుమారు 14శాతం ఉన్నట్టు ప్రస్తుతం లెక్కలు చెప్తున్నాయి. ఊబకాయం వల్ల వచ్చే అనర్ధాలను, ఆహారపు అటవాట్లలో మార్పులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ చలపతిరావు ఆచంట(కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలిజిస్ట్, లివర్ స్పెషలిస్ట్, ఇంటర్వేషనల్ ఎండోస్కోపిస్ట్, కిమ్స్ ఐకాన్, వైజాగ్) మాటల్లో పరిశీలిద్దాం. ఆహారపు అలవాట్ల వల్లేః పిల్లల ఆఆరపు అలవాట్ల వల్లే ఊబకాయం నేటి జీవనశైలి పిల్లలలో ఊబకాయం అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. పిల్లలు బయల ఆటలకు దూరంగా ఉండటం, శారీరక శ్రమ లేకపోవడం, జీవనశైలి, కొవ్వు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం శరీరంలో అధిక కొవ్వు పేరుకుపోవడానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. అధిక శరీర బరువు కొందరిలో జన్యుపరమైన కారకాలు, ఎండ్రోక్రైన్ రుగ్మతలు లేదా కొన్ని ఔషదాల పర్యవసనంగా ఉండవచ్చు. టీవీ స్క్రీన్ ముందు కూర్చొని టీవీ చూస్తూ భోజనం చేయడం, బ్రేక్ ఫాస్ట్‌లు మానేయడం, చక్కెర-తీపి పానీయాలు తాగడం తరుచుగా బయట తినడం జంక్ ఫుడ్‌లు క్యాలరీలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుంది.

ఊబకాయంతో వచ్చే అనర్ధాలుః అధిక బరువు వల్ల ఫ్యాటీ లివర్, ఎముకల సమస్యలు కూడా వచ్చే అవకాశముంది. ఫ్యాటీ లివర్ సమస్యను చిన్న వయస్సులోనే ఎదుర్కోవాల్సి వస్తుందని అనేక మానసిక సమస్యలు కూడా వారిని వేధిస్తాయి. కాబట్టి చిన్నారులలో ఊబకాయం సమస్యకు ప్రధాన కారణమైన ఆహారపు అలవాట్లను తల్లిదండ్రులు మొదటి నుండి నియంత్రించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు పాటించండిః పోషకాహారం తీసుకోవాలి, వ్యాయామం చేయాలి, ఆటలు ఆడాలి, టీవీని తక్కువుగా చూడాలి, టీవీ చూస్తు తినవద్దు.

## శ్రీశ్రీనివాసావాడ బలిజ సంక్షేమ సేవాసంఘం నుంచి మోసా అప్పలరాజు తొలగింపు

పాయకరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర జాతీయ మత్స్యకార సంఘం అధ్యక్షుడుగా కొనసాగుతున్న మోసా అప్పలరాజును స్థానిక శ్రీశ్రీనివాసవాడ బలిజసంఘం వైస్‌ప్రెసిడెంటు పదవినుండి తొలగించినట్టు సంఘంసభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసారు. స్థానిక కొర్లయ్యపేటగ్రామానికి చెందిన మోసాఅప్పలరాజు ఇటీవల రాష్ట్ర జాతీయ మత్స్యకార సంఘం అధ్యక్షులుగా నియమితులయ్యారు. విశాఖ, కాకినాడజిల్లాలకు చెందిన పాయకరావుపేట, నక్కపల్లి, తుని, తొండంగి 4 మండలాలకు చెందిన సుమారు 34గ్రామాల మత్సకారులు గతకొన్ని ఏళ్ళక్రితం శ్రీశ్రీనివాసవాడబలిజసంఘం ఏరా ్పటుచేసారు. ఈ సంఘానికి అధ్యక్షులుగా చొక్కాఅప్పారావు, ఉపాధ్యక్షుడిగా మోసాఅప్పలరాజు కొనసాగుతున్నారు. ఇటీవల తొండంగిమండలం ఎర్లయ్యపేటలో ప్రపంచమత్సకార దినోత్సవం సంధర్భంగా 4మండలాల మత్సకారులతో కలిపి రాజకీయాలకు అతీతంగా భారీసమావేశం జరిగింది. ఈ సమావేశంలో మత్సకారులకు సంభందించిన అనేక అంశాలపై చర్చించారు. సంఘం ఉపాధ్యక్షుడు అప్పలరాజు సమావేశాన్ని త్రప్పుత్రోవ పట్టించారని సమావేశం సొంతగ్రామం కొర్లయ్యపేటలో జరిగినట్లు పత్రికల్లో వచ్చినట్లు సంఘం అధ్యక్షుడు చొక్కాఅప్పారావు ఆరోపించారు. తీరప్రాంతంలో ఉన్న హేచరీలపై తాము ఎటువంటి ఆరోపణలు చేయలేదన్నారు. ఈ విషయంపై మోసా అప్పలరాజు వ్యవహారశైలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ వైస్‌ప్రెసిడెంట్ పదవినుండి తొలగిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు చొక్కాఅప్పారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వంకా సత్యనారాయణ, ట్రెజరర్ యజ్జలరాజు, జాయింట్‌సెక్రటరీ పిరాదిచంటిబాబు, సంఘంసభ్యులు గరికిన కృష్ణ, తాడి సత్యనారాయణ, గరికిన సూర్యనారాయణ, గరికిన సింహాద్రి, వంకాకృష్ణ, పెంకేపెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవలో యువత భాగస్వామ్యులు కావాలి



పాయకరావుపేట రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త

సమాజసేవలో యువత భాగస్వామ్యులు కావాలని డిస్ట్రిక్ట్ గవర్నర్ రొటేరియన్ ఏకెభాస్కరరరావు తెలిపారు. శుక్రవారం పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థ అనుభందసంస్థ స్ప్రెసెస్ డిగ్రీకళాశాల యందు రోటరాక్టుక్లబ్‌లను ఆయన సందర్శించారు. విద్యార్థిదశలోనే సేవాదృక్పదం పెంపొందించుకోవాలని తెలిపారు. పోలియోనివారణ కొరకు పనిచేయాలని సూచించారు. అనంతరం ఆయనను జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాయింట్‌సెక్రటరీ విజయప్రకాష్, కళాశాల ప్రిన్సిఫాల్ డాక్టర్ కెవీరాజు, తునీ రోటరీక్లబ్ అధ్యక్షులు రొటేరియన్ ఎన్‌సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హింస లేని సమాజాన్ని సృష్టిద్దాం

### సిఐ - జి డి బాబు

అరకులోయ, నవంబర్ 25, ప్రభాతవార్త



హింస లేని సమాజాన్ని సృష్టించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకరించాలని అరకులోయ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి డి బాబు కోరారు. శుక్రవారం స్థానిక దండకారణ్య కళాశాల లో గిరిజన మహిళా సంఘం మరియు ఐద్వా రా ష్ట్ర నాయకురాలు వి వి జయ ఆద్వర్యంలో హింస వ్యతిరేక దినోత్సవంను పురష్కరించుకుని సెమినార్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిది గా పాల్గొన్న సిఐ జి డి బాబు మాట్లాడుతూ హింసలేని సమాజాన్ని సృష్టించడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. సమాజంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసు శాఖ నిరంతరం శ్రమిస్తుందన్నారు. దీని కొరకు ప్రత్యేక చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు. హింసా మార్గం లో నడిచే వారు తన ప్రవర్తనను మార్చుకోవాలని, మంచి మార్గం లో నడిచి హింస లేని సమాజానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా రాష్ట్ర నాయకురాలు వివి జయ మాట్లాడుతూ ఐద్వా ఆద్వర్యంలో నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు 16 రోజులు పాటు హింసను అరికడదాం, హింసలేని సమాజాన్ని సృష్టిద్దామనే నినాదం తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2 వేలు సంవత్సరం నుంచి ఐక్య రాజ్య సమితి హింసపై ప్రచార కార్యక్రమాన్ని అధికారికంగా అన్ని దేశాలకు పిలపు నిచ్చిందని తెలియజేసారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ముగ్గిరి మహిళలో ఒక మహిళ హింస కు గురవుతుందన్నారు. ప్రతి ఏటా మహిళలపై హింస పెరుగుతుందన్నారు. ఆడ పిల్లలకు విద్య, ఉద్యోగాలు, సమాన వేతనాలు అందుబాటులో లేకుండా సమానత్వం అసాధ్యమని చెప్పారు. మహిళలకు సామాజికంగా, ఆర్ధికంగా, రాజకీయంగా, మగ వారితో పాటు సమాన అవకాశాలు కల్పించినపుడే అణిచి వేత అంతమవుతుందన్నారు. కాగా హింస వ్యతిరేక దినోత్సవం సందర ్భంగా హింస, అత్యాచారాలు, హత్యలు జరగడానికి కారణాలు, వాటి పరిష్కార మార్గాలపై వ్యాస రచన పోటీలు జరగగా, పోటీల్లో 70 మంది విధ్యార్థులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ చలపతిరావు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బేతా రాజారావు, స్థానిక ఎస్ఐ కుమార్ బాబు, వార్డు సభ్యులు అప్పలమ్మ, దండకారణ్య కళాశాల ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, సన్యాసమ్మ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలు, మూడ నమ్మకాలకు దూరంగా ఉండండి



అరకులోయ, నవంబర్ 25, ప్రభాతవార్త:

యువత చెడు వ్యసనాలకు, మూడ నమ్మకాలకు దూరండా ఉండాలని అరకులోయ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి డి బాబు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్థానిక ఎస్ఐ కుమార్ బాబుతో కలిసి విధ్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జిడి బాబు మాట్లాడుతూ విధ్యార్థులు క్రమ శిక్షణ తో విధ్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు లోను కాకుడదన్నారు. అలాగే మూడ నమ్మకాలను నమ్మవద్దని చెప్పారు. అదే విదంగా విద్యార్ధులు ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో రేస్‌గా వాహనాన్ని నడపకూడదని తెలిపారు. తెలియక చేసే చిన్న తప్పు వలన తనతో పాటు, ఎంతో మంది ఇబ్బందులుకు గురవుతారని చెప్పారు. అనంతరం సిఐ జి డి బాబు కళాశాల సమీపంలో వాహన తనిఖీలు చేపట్టి రికార్డులను పరిశీలించారు.

## సిఎం సంక్షేమ పాలనకు గిరిజనులు సంపూర్ణ మద్దతు

### భారీగా వైసీపీలోకి చేరికలు - ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, నవంబర్ 25, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన కు గిరిజనులు తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ, వైసీపీ లోకి బారీ గా చేరుతు న్నారని అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తెలిపారు. శుక్రవారం అరకులోయ నియోజకవర్గం పరిదిలోని బొండాపల్లి గ్రామ సచివాలయం, పోయిపల్లి గ్రామ పంచాయతీ పరిదిలో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ గడప గడపక మన ప్రభుత్వం కార్యక్రమం ను నిర్వహించి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గురించి వివరించారు. అలాగే అక్కడి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకున్నారు. అనంతరం పోయిపల్లి పంచాయతీకి చెందిన వివిద పార్టీలకు చెందిన 186 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ సమక్షంలో వైసీపీలోకి చేరారు. వారందరికి ఎమ్మెల్యే వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం సంక్షేమ పాలనకు ప్రజలు జేజేలు పలుకుతూ వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారన్నారు. గిరిజన ప్రాంతంలో అరకులోయ నియోజకవర్గం పరిదిలో బారీ గా పార్టీలో చేరుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన లో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆనందం గా చెబుతున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాలు సిఎం జగనన్న నేతృత్వంలో ప్రగతి బాట పడుతున్నాయని, అందుకే వైసీపీ లో చేరుతున్నామని ఈ సందర్భంగా పారిలో చేరిన నాయకులు స్పష్టం చేసారు. వైసీపీ లో చేరిన వారిలో గాళ్ళేపుట్, సలుగుపుట్టు, సకిరేవ్, అర్లబ్ తదితర గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ విలేకరులకు తెలియజేసారు. అలాగే వారిలో పలువురు ఎంపిటీసిలు, మాఈ ఎంపిపిలు, మాజీ జెడ్పీటీసీ లు కూడా ఉన్నట్లు తెలిపారు.

## సంతూర్ ఆరెంజ్ కొత్త-బ్రాండ్ అవతార్‌ను మళ్ళీ విడుదల

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త

సంతూర్ ఆరెంజ్ కొత్త బ్రాండ్ అవతార్‌ని మళ్ళీ విడుదల చేసింది యవ్వనంగా కనిపించే చర్మం లూక్ కి తాజా టేక్‌తో వస్తోంది. బ్రాండ్ తన సబ్బుని ఉత్తమమైన తేమదనం సువాసన కొత్త ప్యాకేంజింగ్‌తో కొత్త కోణాన్ని జోడిస్తోంది, జాతీయ 2022 సంతూర్ విప్రో కన్‌ష్యూమర్ కేర్ లైటనింగ్ బ్రాండ్ ఫ్లోగషిప్ దాని క్లాసిక్ చదనం మరియు పసుపు ఉన్న సబ్బు సంతూర్ ఆరెంజ్ రిలాంచ్‌ని ప్రకటించింది. రీలాంచ్ గురించి నీరజ్ ఖత్రి చీఫ్ ఎక్సిక్యూటివ్ కన్‌ష్యూమర్ కేర్ ఇండియా, సార్క్ బిజినెస్ విప్రో కన్‌ష్యూమర్ కేర్ లైటనింగ్ సంతూర్ విప్రో కన్‌ష్యూమర్ దశాబ్దాలకు పైగా మిలియన్ల కొద్ది భారతీయ స్త్రీలు సంతూర్‌ని నమ్మారు యవ్వన చర్మం అంటే సంతూర్ చందనం, పసుపు ఉన్న సబ్బు అని మా అభివృద్ధి వ్యూహంలో భాగంగా కొత్త తరం వినియోగదారులు అవసరాలకు తగ్గట్టుగా సరిపోవడానికి సంతూర్ నిలకడా ఎప్పుడూ మారుతూనే ఉంది. స్నానంలో మృదువుగా శుభ్రపరిచే వాగ్ధానం చేసిన మా ఫ్లాగ్‌షిప్ ఉత ్పత్తిని మళ్ళీ ఉత్తేజపరిచే వెర్షన్‌గా విపులీకరించడాని ప్రణాళిక తయారు చేశామన్నారు.

## కాకినాడ లంగరు రేవులో మౌలిక సదుపాయాలను సాగరమాల పథకం

### శంకుస్థాపన కార్యక్రమంలో ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



కాకినాడ లంగరు రేవులో మౌలిక సదుపాయాలను సాగరమాల పథకం నందు అభివృద్ధి చేయుట శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకుస్థాపకులుగా ఇండస్ట్రీయల్ మినిస్టర్ గుడివాడ అమర్నాథ్, శాసనసభ్యులు కాకినాడ సిటీ సభాధ్యక్షులుగా ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, ముఖ్యఅతిధులుగా



పార్లమెంట్ సభ్యులు, చైర్మన్ దిశ కమిటీ వంగా గీతా విశ్వానాథ్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గౌరవ అతిథులు ప్రతిపక్ష నాయకులు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి యనమల రామకృష్ణుడు, రాష్ట్ర పశుసంవర్ధత మత్స్య శాఖమాత్యులు సిదిరి అప్పలరాజు, రాష్ట్ర రహదారులు, భవనాలు శాఖమంత్రి దాడిశెట్టి



రామలింగేశ్వరరావు, రాష్ట్ర వెనుకబడిన తరగతుల ప్రజా సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ, జిల్లా ప్రజాపరిషత్ కాకినాడ జిల్లా విప్పర్థి వేణుగోపాలరావు, శాసనసభ్యులు చిక్కాల రామచంద్రరావు, చైర్మన్ కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ రాగిరెడ్డి చంద్రకళ దీప్తికుమార్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భోగస్ సంఘాలను నమ్మొద్దు

### ఏపీ విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామస్వామి

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రహ్మణ సంఘం 563/73 రిజిస్టర్ నెంబర్‌తో మాతృసంఘంగా ఆంధ్రప్రదేశ్‌లో వినియోగంలోయ ఉందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేవూరి రామస్వామి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమిటీ సభ్యులతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఏపి విశ్వబ్రహ్మణ సంఘం రిజిస్ట్రేషన్ సంఘానికి 2021 నుంచి అధ్యక్షునిగా తానే కొనసాగుతున్నానని తెలిపారు. ఇదే నెంబర్ పై అనధికారంగా అక్రమంగా స్వలాభం కొసం దొడ్డిదారిన ప్రభుత ్వ అధికారిగా పనిచేస్తున్న పావులూరి హనుమంతురావు పదవీకాంక్షతో రాష్ట్ర అధ్యక్షులుగా చెప్పుకుంటూ సంఘాన్ని చిన్నాభిన్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగా విశాఖ ముడసర్లోవ లో ఈనెల 27న పిన్నిక్ ఏర్పాటు చేసి, ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారని దీనిని తాము పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. పిక్నిక్ వరకు ఎవరైనా చేసుకోవచ్చని దానికి తమకు అభ్యంతరం లేదన్నారు. కానీ సంఘానికి సంబంధానికి సంబందం లేని వ్యక్తులు ఎన్నికలు నిర్వహిస్తే కోర్టుకు వెళతామని హెచ్చరించారు. ముడసర్లోవలో పిక్నీక్ నిర్వహించే వాళ్లు నిర్వహించే ఎన్నికలు చట్టబద్ధం కాదని అందరూ గమనించాలని కోరారు. తప్పుడు సమాచారంతో మభ్య పెట్టే వారిని నమ్మొద్దని బెదిరింపులకు లొంగొద్దని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామస్వామి విశాఖ జిల్లా అధ్యక్షుడిగా నాగులకొండ సూర్యాచారిని అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా మత్తుర్తి గంగారావుని అల్లూరి సతీరామారాజు జిల్లా అధ్యక్షునిగా నవర గోవిందరావు, ప్రకటించారు. ఈసమావేశంలో సంఘ పూర్వపు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగులకోండ ఆశ్లేష ఆచారి, ప్రధాన కార్యదర్శి గోకవరపు శ్రీను, కార్యనిర్వాహక కమిటి చైర్మన్ బోదిలపాటి ఉమమహేశ్వరావు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గోడి అరుణ, ఉమ్మడి విశాఖ జిల్లా పూర్వపు అధ్యక్షులు గోవింద్ పూర్వపు ప్రధాన కార్యదర్శి ఎస్‌వి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కె కె రాజును కలిసిన అంబటి శైలాష్

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



ఇటీవల ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యేను అంబటి శైలేష్ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజును బాలయ్య శాస్త్రి లేఔట్‌లో గల పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నియమితులయినందుకు సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూస్ పేపర్ బాయ్స్‌కి హ్యాండ్ గ్లౌస్ క్యాప్స్ పంపిణీ

అగనంపూడి, నవంబర్ 25, ప్రభాతవార్త



అగనంపూడి ఏరియా న్యూస్ పేపర్ బాయ్స్‌కి ఉలెన్ మంకీ క్యాప్స్, హ్యాండ్ గ్లౌజెస్ వితరణ చేసిన ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ. అగనంపూడి సెంటర్లో తెల్లవారుజామున ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ, వాన చలికాలంలో సూర్యోదయం చే ముందే ఇంటి వద్దకు న్యూస్ పేపర్ వెయ్యడములో పేపర్ బాయ్స్ చేస్తున్న కృషి ఎనలేనిదని తల్లిదండ్రులకు కూలీ పనిచేసుకుంటూ వారికి చేదోడుగా ఉండటానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కొంతమంది పేపర్ బాయ్స్ వృత్తి నిర్వహించడం జరుగుతుందని అగనంపూడి పునరావాస కాలనీ, 79వ వార్డు లగనంపూడి ఏరియా, దువ్వాడ కొత్తపాలెం వరకు అన్ని రకాల న్యూస్ పేపర్ ,2వేల వరకు అన్ని రకాల న్యూస్ పేపర్స్ ప్రతిదినము వేయడం జరుగుతుందని ముఖ్యంగా శీతాకాలం పేపర్ బాయ్స్ వరికి ఇబ్బంది పడుతున్నారు. ఉద్దేశంతో మంకీ క్యాప్స్ గ్లౌజెస్ ఇవ్వడం జరిగిందని అన్నారు. వారు మంకీ క్యాప్స్ గ్లౌజెస్ అందజేసినందుకు పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కొండయ్యవలస శ్రీమరిడిమాంబ ఆలయ అభివృద్ధి కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లా రవి సహాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎడిసి డైరెక్టర్ తోకాడ రాము, స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టర్ లేబర్ యూనియన్ నాయకులు వట్టి నర్సింగరావు, దువ్వాడ గణేష్, చిన్ని పూర్ణ, న్యూస్‌పేపర్ ఏజెన్సీ శివాజీ, శేఖర్, హరిపేపర్ బాయ్స్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

అగనంపూడి ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి పెదమడక లో నున్న సరపహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు రోజువారి కూలి కుటుంబాలకు నిత్యావసర సరుకులు, ట్రస్ట్ నిబంధన ప్రకారం మరణించిన ట్రస్ట్ వృద్ధ పింఛను దారు కుటుంబానికి అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం రెండువేల రూపాయలు నగదు అందజేశారు. అగనంపూడిలో నివసిస్తున్న రోజువారి పని చేసుకుంటున్న కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ట్రస్ట్ వారిని సహాయం కోరగా ఆ రెండు కుటుంబాలకు 25 కేజీల బియ్యం, పప్పులు, చింతపండు నూనె, నిత్యావసర సరుకులు, మరణించిన ట్రస్ట్ వృద్ధ పింఛను దారు బహుదూర్ కుటుంబానికి అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం రెండువేల నగదు అధ్యక్షులు వానపల్లి వెంకటరమణ, డ్రైవర్ దంతులు చేతుల మీదుగా అందజేశారు. ఈకార్య క్రమంలో గ్రామ పెద్దలు, పొన్నగంటి వెంకటరమణ, ట్రస్ట్ వ్యవస్థాపకులు గురే సుశీల గజేంద్రరావు, ప్రధాన సంబధారుడు పట్టాభా అప్పారావు, ప్రతినిధులు పొన్నగంటి కొండలరావు, లక్ష్మరాజారాము, పొన్నగంటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన షటిల్ కోర్టు ప్రారంభం

### - విశాఖ జిల్లా షటిల్ అండ్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



కొత్త వెంకోజిపాలెంలో శ్రీ సాయి షటిల్ అండ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన నూతన షటిల్ కోర్టును విశాఖ జిల్లా బ్యాడ్మింటన్ అండ్ షటిల్ అసోసియేషన్ అధ్యక్షులు విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు, గ్రామ అధ్యక్షులు మద్దాల వీర ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొని



మాట్లాడుతూ శరీర సౌష్టవానికి దృఢత్వానికి మానసిక ఒత్తిడిని అదిగమించడానికి క్రీడలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నిరంతరం వ్యాయామంలో భాగంగా షటిల్ ఆట ఎంతో మానసిక ఉత్తేజాన్ని ఇస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు షటిల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## 43వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు నందగిరినగర్ కృష్ణుడు గుడి జంక్షన్ వద్ద ఇరవై రెండు లక్షల ముప్పై వేలు రూపాయల వ్యయంతో నందగిరినగర్, శ్రీనివాసనగర్ ఏరియాలో సీసీ డ్రైన్ నిర్మాణం అబివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ



ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజవకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, తిరుపతిరావు, రమణ బాబు, జక్కంపూడి సత్యనారాయణ, వెంకట్, బాధ శ్రీను, నర్సి ంగరావు, పారుపల్లి రవి, సన్యాసినాయుడు, భానుమూర్తి సంన్యాసిరావు, పద్మశేఖర్, రామారావు, రఘు, వీరబాబు, లక్ష్మణ్, రాణి, రమ, అప్పల నరసమ్మ, రాజు, కోలని పెద్దలు సచివాలయం సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నగర అధ్యక్షులు పంచకర్లకు ఘన సత్కారం చేసిన లీగల్‌సెల్

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపీ నగర్ అధ్యక్షుడు పంచకర్ల రమేశ్‌బాబుకు వైఎస్ఆర్సిపీ లీగల్ సెల్ ఘన సత్కారం చేశారు. శుక్రవారం ఉదయం వైఎస్ఆర్సిపీ లీగల్ సెల్ సభ్యులు ఆయనను కార్యాలయంలో పంచకర్ల రమేశ్‌బాబును వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్ కె విన్ శశికళ వాగుపల్లి చెన్నారావు, గుడిపల్లి సుబ్బారావు, పైన శ్రీనివాసరావు, పైడితల్లి రాజారావు నల్గోండ శ్రీనువాసరావు, బంటు కృష్ణారావు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## గంజాయి రవాణా ముఠా అరెస్ట్

### - ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు రవాణా
### - 80 కేజీల గంజాయి స్వాధీనం

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



విశాఖ కేంద్రంగా ఇతర రాష్ట్రాలకు గంజాయి రవాణా జరిపే ముఠాను టాస్క్‌ఫర్, ఎస్ఈబి అధికారులు నిఘా వేసి పట్టుకొన్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో, సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా గంజాయి రవాణా ముఠాపై నిఘా వేశారు. ఈమేరకు ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు గంజాయి అక్రమ రవాణా చేసేందుకు ప్రయత్నిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి ముఠాలోని ముగ్గురు యువకులతో పాటు ఓ మహిళ ఉంది. నిందితుల నుంచి 80 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

## శ్రీఆంజనేయస్వామి వారి ఆలయంలో డిసెంబర్ 5న హనుమత్ వ్రతం

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



విశాఖ నగరంలో మెయిన్ రోడ్డులో వేంచేసిన పూర్ణామార్కెట్ దరి శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో డిసెంబర్ 5న హనుమత్ వ్రతం ఉత్సవం జరుగనున్నదని హనుమత్ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు అందుకొరకు భక్తులు తమ గోత్రనామాలు చెప్పి రూ. 216/- రుసుము చెల్లించి రసీదు పొందాలని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## దంత వైద్యులకు గీతంలో ఎండో డాంటిక్‌పై వర్క్‌షాప్

రుషికొండ, నవంబర్ 25, ప్రభాతవార్త




దంత వైద్యంలో కీలకమైన చికిత్స విధానంగా పేర్కొనే ఎండో డాంటిక్ పై గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం దంత వైద్యులకు రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ ను నిర్వహించారు. విశాఖలో త్వరలో జరగనున్న 41వ ఆంధ్రరాష్ట్ర దంత వైద్యులు సమావేశాలకు ముందుస్తుగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించనట్లు భారత దంత వైద్యుల సంఘం విశాఖ అధ్యక్షుడు డా.చంద్రశేఖర్ తెలిపారు. వర్క్‌షాప్‌లో చెన్నైకి చెందిన ఠాగూర్ దంత వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.వందన జేమ్స్ రిసోర్స్ పర్సన్‌గా హాజరై ఎండోడాంటిక్స్‌లో నూతన చికిత్స విధానాలపై ప్రసంగించారు. కార్యక్రమానికి గీతం దంత కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డా.డిఎస్ రాజు బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.ఎమ జ్యోతి ఎండో డాంటిక్స్ విభాగం అధిపతి డాక్టర్ కె శిరీష పాల్గొన్నారు.

## గీతంలో ఫార్మశీ వారోత్సవాల ముగింపు

రుషికొండ, నవంబర్ 25,ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా జరుగుతున్న ఫార్మశీ వారోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఈసందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ పి రామారావు మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో ఫార్మశీ నిపుణుల పాత్ర కాలానుగుణంగా మారుతోందన్నారు. మందులు పంపిణీ చేసే ఫార్మశీ పాత్ర నుంచి ఆరోగ్య రక్షణ నిర్వహణ (హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్) ని నిపుణులుగా ఫార్మసిస్ట్‌లు తమ పరిధిని విస్తరించుకుంటున్నారని తెలిపారు. ఔషధాల పరిశోధన నాణ్యత ప్రమాణాల నిర్ధారణ, వైద్యులకు సహాయ పడటం వంటి వివిధ నైపుణ్యాలను ఫార్మశీరంగం అందిస్తుందన్నారు. ఫార్మశీ వారోత్సవాల భాగంగా వివిధ పోటీలను విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తరు నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు


అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజవకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు నీలిరవి, పైడి రమణ, సీనియర్ నాయకులు వసంతల అప్పారావు, కె చిన్న, సునీల్, సుజాత, రామారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి ఆర్ధిక తోడ్పాటు అందించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



వచ్చేనెలలో హర్యానాలో జరిగే 26వ ఒకినావా నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2022కు నగరానికి చెందిన యలమంచిలి సందీప్‌కు అర్హత సాధించిన నేపథ్యంలో ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యదవ్ 10వేల రూపాయల ఆర్థికంగా వెనుకబడినప్పటికి కరాటేలో విశేష ప్రతిభ కనబరుస్తున్న సందీప్‌కు తనవంతు సహాయ సహకారాలు వుంటాయని తెలిపారు. నేషనల్ పోటీలో విజయం సాధించి ఇంటర్నేషనల్ పోటీలకు వెళ్ళాలని అన్నారు. నిరంతరం కృషి, సాధన ద్వారా తప్పకుండా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని అన్నారు. వైసీపీ ప్రభుత్వం క్రీడాకారులకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు.

## శ్రీధర్‌రెడ్డిని అభినందించిన మహిళా నాయకురాలు రోజారమణి





గాజువాక, నవంబర్ 25, ప్రభాతవార్త

మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఎండి సురేందర్‌రెడ్డికి స్కిల్ ట్రైనింగ్ జాఫర్ సలహాదారునిగా నియిమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైసీపీ మహిళా నాయకురాలు గంగులూరి రోజారాణి శుక్రవారం శ్రీధర్‌రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేశారు. మెమొంటో అందజేసి సత్కరించి బొకే అందజేశారు. వైసీపీ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పార్టీ అభివృద్ధికి ఎప్పుడు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.



వైస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులుగా పంచకర్ల రమేష్‌బాబును నియమించిన సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం ఉదయం శుభాకాంక్షలు తెలియజేశారు. (అల్లిపురం-ప్రభాతవార్త)

## ప్రతిపక్షాలు చేసిన విమర్శలను ఖండిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన నేడు

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



26న భారతరాజ్యాంగ దినోత్సవం నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన భారత రాజ్యాంగంపై అగౌరవంగా ప్రతిపక్షాలు చేసిన విమర్శలను ఖండిస్తూ ఈనెల 26న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్ట్ర్ కార్యాలయం వద్ద వైస్సార్సీపీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఉదయం 10గంటలకు వైఎస్ఆర్సిపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు జీఎం రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ వైయస్సార్సీపీ రాష్ట్ర లీగల్ సెల్ సభ్యులు అరుణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కోర్టు సమీపంలో గల బిఏకే ఛాంబర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26వ తేదీన డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలకు పార్లమెంటు సాక్షిగా ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం నెలకొల్పడానికి రాజ్యాంగ పరిషత్ లో ఆమోదించబడి చట్టబద్ధం చేయబడింది అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వాగుపల్లి చెన్నారావు, డాక్టర్ బోసుబాబు, గుడిపల్లి సుబ్బారావు, దేవుపల్లి రేనాకుమారి కుంచె మధు కార్పొరేటర్ కె విన్ శశికళ, పైలా శ్రీనివాసరావు, కదిరి రాము తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ ఐపిఎస్‌లకు కోస్టల్ సెక్యూరిటీపై అవగాహన

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)




విశాఖ నగరానికి విచ్చేసిన 24 మంది ట్రైనీ ఐపిఎస్‌లకు మాడ్యూల్ శిక్షణలో భాగంగా కోస్టల్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నగర కాన్ఫరెన్స్ హాల్‌లో నగర కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ట్రైనింగ్ ఐపిఎస్‌ల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ, నగర డిసిపి సుమిత్ సునీల్ గరుడ్, కోస్టల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశివరామకృష్ణ దేవాలయంలో 29న సుబ్రహ్మణ్య షష్ఠి

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త

శ్రీ శివరామకృష్ణ దేవాలయం దేవాదాయ ధర్మదాయ శాఖ అస్సా గర్డెన్స్ విశాఖ మంగళవారం సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా స్వామివారి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీవల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణం ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ప్రముఖ అధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ వ్యాఖ్యతగా వ్యవహరిస్తారు. మరిన్ని వివరాలకు అర్చక స్వామి బులుసు సాయికృష్ణ శర్మని సెల్ నెంబర్ 8985362354 సంప్రదించాలని కోరారు.


## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎంవిపికాలనీ, సింధియా, పెందుర్తి, ములగాడ, స్టీల్‌ప్లాంట్, ఎన్ఎడి, కె.కోటపాడు, రావికమతం, దేవరాపల్లి, నాతవరం, రోలుగుంట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-11-2022 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9848306312

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**ముంచంగిపుట్టు, నవంబర్ 25 (ప్రభాతవార్త**

మండలం కిలగాడ గ్రామపంచాయితీ కిలగాడ ప్రాథమిక పాఠశాలలో శుక్ర వారం నాంది హెచ్‌పీసీఎల్ సంస్థల తరుపున 1వ నుండి 5వ తరగతి ఆడ పిల్లలకు బ్యాగులు పుస్తకాలు, రంగు పెన్సిళ్లు చలి బనియన్లు గ్రామపంచాయితీ సర్పంచ్ కె.శివశంకర్ ఆధ్వ ర్యంలో ఇచ్చారు. ఇందుకు గ్రామ పంచాయితీ సర్పంచ్ మాట్లాడుతూ నాంది సంస్థ నుండి ఇస్తున్న ప్రతీదీ కూడ సక్రమంగా ఉపయోగించు కోవాలని ప్రతిరోజు బడికి యునిఫాం వేసుకొని రావాలని అలాగే తల్లిదండ్రులు కూడ పిల్లలకు బడికి పంపాలని అన్నారు. ఒక ప్రభుత్వం నుంచి కాకుండ మన గిరిజనులకోసం ప్రత్యేకమైన దృష్టి పెట్టి నాంది సంస్థ ద్వారా మనకు ఇవ్వడం జరుగుతుందని కావున ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. నాంది టీచర్ బి.తేజవతి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె.బంగారయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్‌రావు పి-ఈటి శ్యామ్ సుందర్ పాఠశాల ఎస్ఎంఎస్ కమిటి చైర్మెను పి.మూర్తి పిల్లల తల్లిదండ్రులు బి.శ్రీను భూపతి పి.సురేష్ కె.గోపి పి.సీతమ్మ జీ.ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరు అయ్యి ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం వైసిపి

### మండల అధ్యక్షుడు కిల్లో బలరాం

**ముంచంగిపుట్టు, నవంబర్ 25 (ప్రభాతవార్త**



మండలం మారుమూల బరడ పంచాయితీ ఒండ్రెంగేల గ్రామం లో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చ్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో బలరాం ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కిల్లో బలరాం మాట్లాడుతూ ఒండ్రెంగేల గ్రామంలో బరడ గ్రామం నుండి ఒండ్రెంగేల గ్రామానికి 4కిలోమీటర్ల మేర రోడ్డు సౌకర్యం లేదని రోడ్డు గుంతలతో ప్రయాణం చేయడానికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని గ్రామంలో డ్రైనేజ్, సీసీ రోడ్డు లేక వర్షం పడితే కాలు పెట్టలేదని పరిస్థితి మారుమూల గ్రామాల్లో ఉందని రాష్ట్రంలో 2,3 ఎకరాలు ఉన్న పింఛను దారులకు పింఛనులు తీసేసిన దౌర్భాగ్య ప్రభుత్వం వైసిపి అని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో సుమారుగా 50మంది జగనన్న చేయూత అర్హత కలిగిన వారు ఉంటే ముగ్గురికి జగన్నన చేయూత రావటం చాలా దుర్మార్గమని రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని గత తెలుగుదేశం పార్టీ హయాంలో స్వర్గీయ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు హయాంలో లబ్బురు నుండి సుమారుగా 20 కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగిందని కానీ నేడు వైసిపి ప్రభుత్వం వచ్చి మూడు సం.లు గడిచిన కనీసం తారు రోడ్డు మంజూరు చేయాలని స్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, వనభంగి సర్పంచ్ వనుము లక్ష్మణ్, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరాంజి ప్రసాద్, టీడీపి సీనియర్ నాయకులు మండి కిషోర్ కుమార్, కిల్లో లైకొన్, మండల టిఎన్ఎస్ ఎఫ్ ప్రతినిధి మజ్జి చిన్నిబాబు, చిన్ని, గ్రామస్తులు వార్డు మెంబర్ జి.శివ, కె.రాము, జి.లైకొన్, టిబు, సాధురం, జోయో, శివ, బరడ టీడీపి నాయకులు కామేశ్వరరావు, దొంబు నాయుడు, పరశురామ్, గోపాల్‌రావు పాల్గొన్నారు.

## ఘనంగా వనభోజనాల కార్యక్రమం

**చింతపల్లి నవంబర్ 25 (ప్రభాతవార్త**



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహ ప్రధానోపాధ్యాయుడు కొండలరావు, వసతి గృహ నిర్వాహకులు మాకరత్నం ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం శుక్రవారం వసతి గృహ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వసతి గృహ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు హాజరై ఈ వనభోజన కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ వన భోజనాల కార్యక్రమానికి ఆహ్వానితులుగా మండల జెడ్పీటీసి పోతురాజు బాలయ్య, అల్లూరి సీతారామ రాజు జిల్లా వెలుగు డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వైకుంఠరావు లు విచ్చేశారు. ఈ సందర్భం గా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కార్యక్రమానికి ఆహ్వానించిన వెంటనే విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థినులు గిరిజన సాంప్రదాయ థింసా నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## పాఠశాల భవనం నిర్మాణానికి శంకుస్థాపన

**హుకుంపేట, నవంబర్ 25(ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నాడు-నేడు కార్యక్రమం ద్వారా నూతన భవనం మంజూరయ్యిందని స్థానిక సర్పంచ్ పాటి లక్ష్మి అన్నారు. అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్ర పరిధిలో గల పాతకోట పంచాయితీ ఎగరుడి గ్రామంలో రూ.35 లక్షల వ్యయంతో నూతనంగా పాఠశాల భవనం నాడు-నేడు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడు పథకం ద్వారా విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉందని పాఠశాల భవనం లేనప్పుడు రేకుల షెడ్డు లోనే విద్యార్థిని, విద్యార్థులు 28 మంది విద్యనభ్యసించే వాళ్లు వర్షాకాలంలో చాలా ఇబ్బంది పడుతూ ఉండేవారని ఈ నూతన భవనం మంజూరు కావడంతో చదువుకోవడానికి అన్ని రకాల సదుపాయంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం గతంలో ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదని, వైసీపీ పాలనలోనే విద్యార్థులకు మేలు కలుగుతుం దని అన్నారు. ఈ నూతన భవనం నాణ్యతగా పూర్తి కావాలని గ్రామస్తులు సక్రమంగా వినియోగించు కోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ పి అభి, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటరావు, వైస్ సర్పంచ్ బాలన్న, వైయస్సార్ సిపి నాయకులు చిన్నయ్య, వార్డు మెంబర్ బోంజు బాబు, వాలంటీర్ అనిల్, రాంబాబు గ్రామస్తులు భాస్కర్ రామారావు పాల్గొన్నారు.

## ఆంగ్ల, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకి ఎల్ఐపిపై శిక్షణ


**యలమంచిలి, నవంబర్ 25 (ప్రభాతవార్త**



పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం 9గం టల నుంచి సాయంత్రం 5వరకు ప్రారంభమయ్యే, ఉన్నత పాఠశాల లో 6,7,8వ తరగతులకు బోధించే యలమంచిలి, రాంబిల్లి మండలాలలో పనిచేస్తున్న ఆంగ్ల, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకి లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. అదే విధంగా శనివారం కొత్తపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం, బయోలాజికల్ సైన్స్ సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు నిర్వహించే ఎల్ఐపి శిక్షణకు హాజరవ్వాలని విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవిద్యాశాఖాధికారి జి.లక్ష్మణరావు, మండల విద్యాశాఖాధి కారి విశ్వనాథం, రిసోర్సింగ్ పర్సన్స్ కె.శ్రీమూర్తి, సూర్యప్రకాష్, ప్రధానోపాధ్యాయులు బి.సాయిబాబా, యలమంచిలి, రాంబిల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ తల్లికి బోనాలు సమర్పణ

**ఎస్.రాయవరం, నవంబర్ 25, (ప్రభాతవార్త**



మండలంలోని ధర్మవరం అగ్రహారం గ్రామదేవత శ్రీ నూకాలమ్మతల్లికి గ్రామస్తులు బోనాలు సమర్పించారు. శుక్రవారం ఉదయం అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్క రించుకుని పాతధర్మవరం, కొత్తధర్మవరం గ్రామాలకు చెందిన ముత్తయిదువులు, యువతులు అమ్మవారికి పసుపు కుంకుమ, సారె చీరలతో పాటు బోనాలు పట్టుకుని గ్రామమంతా తిరిగారు. భక్తి శ్రద్ధల మధ్య అమ్మవారిని స్తుతిస్తూ జయ జయ ధ్వానాలతో గ్రామమంతా భక్తిభావంతో నిండిపోయింది. అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకుని గ్రామంలోని వారంతా ఆయురారోగ్యాలతో ఉండేలా చల్లని చూపులు ప్రసరిం చాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఆర్డీవో



**గొలుగొండ, నవంబర్ 25 (ప్రభాతవార్త**

మండలంలో మొట్టమొదటిసారిగా నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి జయరామ్ పాత కృష్ణదేవిపేట ఆనుకొని నిర్మాణం జరుగుతున్న నేషనల్ హైవే నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మండల జరుగుతున్న సమగ్ర భూ సర్వే విధానంపై వివరాలను తహశీల్దార్ ఆనందరావును అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులకు శాశ్వత భూ సమస్య పరిష్కారం దొరుకుతుందని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, తహశీల్దార్ ఆనందరావు, వ్యవసాయ అధికారి సుధారాణితో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని, ప్రభుత్వం ప్రాముఖ్యతగా తీసుకున్న సచివాలయాలు రైతు భరోసాలు, ప్రాథమిక హెల్త్ సెంటర్లు సకాలంలో పూర్తయ్యేలా చూడాలన్నారు. వరి కోతలు ప్రారంభం కావడంతో ధాన్యం కొనుగోలు ఆర్‌బిఎల్ ద్వారా జరగాలని అందుకు తగిన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఏవోకు సూచించారు. ఓటర్ నమోదు సవర్ణ, ఆధార్ అనుసంధానం, ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ఎన్నికల నియమావళి అనుసరించి నిర్దేశించిన సమయంలో పూర్తిచేయాలని తహశీల్దార్ ఆనంద్‌రావుకు ఆదేశాలు ఇచ్చారు. ఆర్డీవో వెంట డివిజన్ సర్వేలు డిఐఓఎస్‌లు, రమణ, దేవి, మండల్ సర్వేర్ చినబాబు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక ఆలయ నిర్మాణానికి ముందుకొస్తున్న దాతలు





**నక్కపల్లి, నవంబర్ 25 (ప్రభాతవార్త**

నక్కపల్లి, పట్టణంలోని జాతీయ రహదారి ప్రక్కనే వీవర్స్ కాలనీ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వినాయకుని ఆలయానికి రోజురోజుకు సహకరించే దాతలు కమిటీ వారి విజ్ఞప్తి మేరకు ముందుకొస్తున్నారు. శుక్రవారం నిర్మిస్తున్న ఆలయాన్ని చూసిన నక్కపల్లికి చెందిన హార్డ్‌వేర్ వ్యాపారి నున్నా శ్రీనివాసరావు (వాసు) దంపతులు ఆలయానికి సంబంధించిన బోర్ మోటారు ఎలక్ట్రికల్ సామగ్రి (25వేలు విలువ)ని కమిటీ సభ్యులకు అందజేశారు. వీరితో పాటు బైక్ మెకానిక్ గోపురంపై కలశానికి కొంత నగదును నక్కపల్లికి చెందిన బొడ్డా రాంప్రసాదులు వితరణగా ఇచ్చారు. కమిటీ నిర్వాహకులు మామిడి వరహాలు బాబు, బద్రి, మహేష్, రాజబాబు, వెంకటరమణ, కృష్ణ త్రిమూర్తులు వారిని సత్కరించారు.

## షిరిడీ బాబా ఆలయానికి దాతలు వితరణలు



**నక్కపల్లి, నవంబర్ 25 (ప్రభాతవార్త**





నక్కపల్లి పట్టణంలో నూతనంగా ఇటీవల అంగరంగ వైభవంగా నిర్మించిన విజయ గణపతి సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి, షిరిడీ బాబా ఆలయానికి పలురూపాల్లో దాతలు ముందుకొచ్చి వెండి సామగ్రిని అందజేస్తున్నారు. ఈ ఆలయంలో ప్రధాన పూజారి ఆధ్వర్యంలో నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు నక్కపల్లికి చెందిన సింగంశెట్టి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు బాబా, దత్తాత్రేయ స్వామి, గణపతి స్వాములకు వెండికిరీటాలు, ముద్దాసాయి ప్రియ, పిట్ల సన్యాసిరావు, (అమెరికా వాసి), సింగంశెట్టి శ్రీదేవి, నున్నా మౌనిక, కొత్తా సత్యనారాయణ, శ్రీరామచంద్రమూర్తి, ముద్దా నాగేశ్వరరావు, కొత్త భగవాన్‌లు కలిసి బాబాకి అభయహస్తం, పాదములు తొడుగు, సీతారామలక్ష్మణ, ఆంజనేయస్వాములకు కిరీటాలు, బాబా పాదుకలు, శఠగోపం వితరణగా అందజేశారు. ఆలయానికి అందజేసిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం



**నక్కపల్లి, నవంబర్ 25 (ప్రభాతవార్త**

మండలంలోని వేంపాడు పంచాయితీ పరిధిలో మండల పరిషత్ నిధుల నుంచి ఎంపీటీసీ కుంచే మధు ఆధ్వర్యంలో చేపట్టి సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, గ్రామ నాయకులు పల్లారాం బాబు, శివ, పల్లా నాగరాజు, దార బాల అప్పారావు, ఇసరపు పాపారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కస్తూరి నగర్ కళంజయ వేడుకలు

**విశాఖపట్నం, నవంబర్ 25 (ప్రభాతవార్త**



కస్తూరి నగర్ కళంజయ వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలోని 46వార్డు కస్తూరినగర్‌లోని కార్యాలయంలో కలశాన్ని పూలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకలను శోభన జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శోభన మాట్లాడుతూ 1998లో వైశాఖీ కళంజయ ఏర్పాటు అయిందని చెప్పారు. 1999లో శాంతి నగర్ కళంజయ ఏర్పాటు అయిందన్నారు. మహిళల్లో ఆర్థిక అసమాన తలు తొలగించడమే కళంజయ లక్ష్యం అని వివరిం చారు. గత 22ఏళ్లుగా మహిళలకు చేయూత అందిస్తూ వస్తున్నట్టు పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన జరగాలన్నదే తమ లక్ష్యం అని ఆ దిశలో కార్య క్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం పేద మహిళలకు బియ్యం, రూ.1500 నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో కుమారి, టీచర్ శ్యామల, బివోడిలు పద్మ, వెంకట లక్ష్మి, ఈరోతి శశి, మంగ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మేక సూరిబాబుకు ఘన నివాళులు

**పాడేరు నవంబర్25 (ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో రైతు బజారులో కామ్రేడ్ మేక సూరిబాబు వర్ధంతి సందర్భంగా ఎఐటి యుసి అల్లూరి జిల్లా సమితి ఆధ్వ ర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐటి యుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు తెడ్డు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ మేక సూరిబాబు విశాఖ మన్యంలో సీపీఐ నిర్మాణానికి ప్రారంభకులని సీపీఐ నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు నిర్వహించారని అలానే గిరిజ నులు సాగుచేస్తున్న 55 వేల ఎకరాలు భూములను గిరిజనులకు పంపిణీ చేయటం సూరిబాబు నాయకత్వంలో సీపీఐ ఆధ్వర్యాన జరిగిందని అన్నారు. వారికి పట్టాదారి పాస్ పుస్తకాలు పంపిణీ చేశారని అన్నారు. గిరిజన ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు నాటి దళారీలు దోచుకుతింటున్న సం దర్భంలో దళారీలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని అన్నారు. అలానే ఆనాటి కాలం లోనే అటవీ, గిరిజన ఉత్పత్తులపై కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి గిరిజనులు జీవన శైలి, ఆర్థి కంగా ఎదుగుదలకు ప్రభుత్వాలు ప్రోత్సహించాలని అన్నారు. అలానే ఇక్కడ అటవీ ఉత్పత్తు లైన అడ్డాకులు చెట్లను అడవిలో విత్తనాలు వేసి వాటి ఉత్పత్తిని పెంచి పర్యావరణాన్ని కాపాడాల ని అన్నారు. అడ్డాకుల ఉత్పత్తులపై పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఎఐటియుసి డిమాండ్ చేస్తోందని అన్నారు. కామ్రేడ్ మేక సూరిబాబు ఆశయ సాధనకై ఎఐటియుసి భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. అల్లూరి జిల్లా కన్వీనర్ జల్లి రాజుబాబు, కో -కన్వీనర్ అమర్, కిలగడ సురేష్, రామకృష్ణ, మచ్చమ్మ, వరలక్ష్మి, సిహెచ్.వరలక్ష్మి పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తుకు యువతే మార్గదర్శకం : ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ

**పాడేరు నవంబరు 25 (ప్రభాతవార్త**



దేశ భవిష్యత్తుకు యువతే మార్గదర్శకం కావాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. సెట్విస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన యువజనోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అంటే ముందుగా గుర్తుకు వచ్చేది స్వామి వివేకానంద అని అన్నారు. వివేకానందుడి చికాగో ప్రసంగం యువతకు ప్రేరణ ఇస్తోందన్నారు. భారత దేశ సంపద యువతేనని చెప్పారు. యువత సత్ మార్గాలవైపు అడుగులు వేయాలన్నారు. చిన్న చిన్న ఆనందాలకు ఆకర్షితులై బంగారు భవిష్యత్తుకు దూరమవుతున్నారన్నారు. చరవాణిల మాయలో పడి కాలాన్ని వృథా చేయకూడదని చెప్పారు. కష్టపడి చదవకండి... ఇష్టపడి చదవండి అంటూ హితవు పలికారు. గిరిజన యువత క్రమశిక్షణగా ఉంటున్నారని చెప్పారు. జయాపజయాలు కంటే పోటీలలో భాగస్వామ్యం ముఖ్యమన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు ప్రభు త్వ డిగ్రీ కళాశాల అల్లూరి సీతారామరాజు విశ్వ విద్యాలయంగా ఆవిర్భవించాలని ఆయన ఆకాం క్షించారు. పాడేరు ఎంపిపి ఎస్.రత్నకుమారి మాట్లాడుతూ చదువు అజ్ఞానపు చీకట్లను తొలగించి విజ్ఞానపు వెలుగులు నింపుతుందన్నారు. గిరిజన విద్యార్థులు ఉన్నతంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విధ్యాభివృద్ధికి అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, విద్యాకానుక వంటి అనేక విద్యా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జానపద నృత్యాలు, వకృత్వపు పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సెట్విస్ సిఇఓ పి.నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డా.టి.ఎన్.రసూల్, ఎన్ఎస్ఎస్ పిఓ గౌరీ శంకర్, వివిధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి నిద్ర పట్టడం లేదు : ఎమ్మెల్యే ఫాల్గుణ

**అరకులోయ, నవంబర్25 (ప్రభాతవార్త**



అరకులోయ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాల పండగ కొన సాగుతోంది. తెలుగుదేశం, ఇతర పార్టీల నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలను ధరిస్తున్నారు. కొన్ని వారాలుగా కండువాల పండగ దిగ్విజయంగా కొన సాగడంతో తెలుగుదేశం పార్టీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ తుడిచిపెట్టు పోవడం ఖాయంగా కనిపిస్తుంది. ఈ భయం టిడిపి నాయకులకు నిద్ర పట్టనివ్వడం లేదు. నియోజకవర్గంలో గల పెదబయలు మండలం నుండి సుమారుగా 186 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అయ్యారు. పోయిపల్లి పంచాయితీ గాళ్ళేలా పుట్టు, సలుగు పుట్టు, సరిరేవు, అర్లబ్ గ్రామాల నుండి 186 మంది కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరాయి. గ్రామ పెద్ద బుల్లి దొర, ఎంపిటిసి పోయిబా పూర్ణారావు, సర్పంచ్ బొండ చిట్టి, బొండ అప్పలరాజుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ సమక్షంలో వైసిపి కండువుల పండుగ జరిగింది. పార్టీలోకి వచ్చే ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా వైసిపి కండువాలు వేసి ఎమ్మెల్యే స్వాగతం పలికారు.

### వైసిపి కండువాల పండుగలు

ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ అరకులోయ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలియజేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నానన్నారు. తమ ప్రియతమ నేత సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన ప్రతి గడపకు వెళ్లి తెలియజేస్తున్నానని, ప్రభుత్వం పాలన, సంక్షేమం, అభివృద్ధి, వివరించడంలో విజయవంతం అయ్యానన్నారు. తన శ్రమకు, కృషికి, పేదలకోసంతన పట్టుదలను గుర్తించిన నియోజకవర్గము టిడిపి నా శ్రేణులు, వైసిపి కండువాలు ధరించి, జగనన్న కుటుంబ సభ్యులు కావాలని, ముందుకు రావడం అభినందనీయమన్నారు. రానున్న ఎన్నికల్లోగా టిడిపిని పూర్తిగా నియోజకవర్గం నుండి మాయం చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో జెర్సంగి బాలంనాయుడు, మాజీ ఎంపీపీలు జర్సంగి గంగ భవాని, కొరవంగి లీలావతి, జెర్సంగి సూర్యనారాయణ, మాజీ జడ్పిటిసి కంట సూర్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ గంపరాయి వెంకయ్య, ఆగ్రో డైరెక్టర్ సన్యాసి సర్పంచులు సురేష్, మత్స్యరాజు, సత్తిబాబు, చిన్నారావు, లోహితాసు, కృష్ణారావు, రవిశంకర్, ఎంపీటీసీలు ఆనంద్, కొండలరావు, క్రియాశీల నాయకులు సూరయ్య, కనకరాజు, బాలరాజు, రాజారావు, జోగి తదితరులు పాల్గొన్నారు.



## బీసీలో చేర్చాలని వినతి

**భీమునిపట్నం, నవంబర్ 25, (ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బిసిలుగా వున్న 26 కులాలను (నాగవంశంతో కలిపి) తెలంగాణ రాష్ట్రంలో ఓసిలుగా పరిగణిస్తూ వుండడాన్ని నిరసిస్తూ వారిని వెంటనే బిసి జాబితాలో చేర్చేలా చొరవ తీసుకోవాలని రాజ్యసభ సభ్యులు, బిజెపి జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్, ఎంఎల్‌సి, బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో 26 బిసి కులాల ప్రతినిధులు తెలంగాణ గవర్నర్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. నాగవంశం నుంచి ఉత్తరాంధ్ర నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంటుభుక్త రామానాయుడు, భీమిలి మండల జడ్‌పిటిసి సభ్యుడు, విశాఖ జిల్లా పశుగణాభివృద్ది చైర్మన్ గాడు వెంకటప్పడు, హైదరాబాద్ నగర నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుగత శివ, ప్రతినిధులుగా పాల్గొన్నారు.

## స్వామీలకు అన్నదానం

**ఆనందపురం, నవంబర్ 25, (ప్రభాతవార్త**



ఆనందపురం పంచాయితీ పొడుగుపాలెం దొంతల వారి కల్లాలు పీఠం స్వామీలకు భక్తులకు శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్సీపి మండల యూత్ అధ్యక్షుడు చందక అప్పల స్వామి రూ.12 వేలు ఆర్థిక సాయంతో ప్రసాదం, పీఠంలోని 60 మంది స్వామీలకు 40 రోజులు పాటు మధ్యాహ్నం భిక్షలో సుమారు రూ.24 వేలు బియ్యాన్ని అందించారు. ఆనందపురం-2 ఎంపీటీసీ బంటుబిల్లి అప్పలస్వామి రూ.6 వేలు ఆర్థిక సాయంతో 60 మంది స్వామీలు ఒక్కొక్కరికి పది ప్యాకెట్లు చొప్పున టాటా గ్లూకోజ్‌ను అందజేశారు. పీఠంలోని స్వామీలు ఆర్థిక సాయంతో సుమారు 2500 మందికి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్రోతు సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి మండల యూత్ అధ్యక్షులు చందక అప్పల స్వామి శినగం రామారావు, చందక శంకర్రావు దొంతల శ్రీను, దొంతల బంగార్రాజు, వెంకట నారాయణ, దొంతల అప్పలనారాయణ గ్రామంలోని యువకులు స్వామీలు పాల్గొన్నారు.

## చోడవరం తాలూకా ఎన్‌జిఓ కార్యవర్గం



**చోడవరం నవంబర్ 25 (ప్రభాతవార్త**

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ చోడవరం తాలూకా యూనిట్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ చోడవరం తాలూకా యూనిట్ కార్యాలయం నందు జరిగిన ఈ ఎన్నికలలో 11 మంది కార్యవర్గ సభ్యులుగాను 11 నామినేషన్లు మాత్రమే రావడం వలన ఎన్నికల అధికారి ఏవీఎస్ ఎస్వి సుబ్రహ్మణ్యం జిల్లా ట్రెజరీ, చోడవరం తాలూకా యూనిట్ ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. చోడవరం తాలూకా యూనిట్ ప్రెసిడెంట్‌గా కె.సత్యనారాయణ ఎంపీహెచ్ఎస్ పీహెచ్సీ రావికమతం, సెక్రటరీగా డి.శేషు కుమార్ సీనియర్ సహాయకులు పీహెచ్సీ బుచ్చయ్యపేట, బి.పైడ్రాజు సీనియర్ అకౌంటెంట్ ఎస్టీఓ ఆఫీస్ చోడవరం ట్రెజరర్, కె.పార్వతి సీనియర్ అసిస్టెంట్ వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్ చోడవరం అసోసియేట్ ప్రెసిడెంట్ గానూ, ఓ రమణమ్మ ఎంపిహెచ్ఎఫ్ పిహెచ్ సి.వడ్డాది, ఎస్ బాలకృష్ణ జూనియర్ అసిస్టెంట్ వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్ చోడవరం బి.పద్మ ఎంపీ హెచ్ఏ గవరవరం తదితరులు వైస్ ప్రెసిడెంట్ గానూ బి.ఈశ్వరరావు ఎస్‌డబ్ల్యూవో ఎస్‌డబ్ల్యూ బాయ్స్ హాస్టల్ చోడవరం బి.శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ పిహెచ్సి తురకలపూడి బి.గోవిందరాజు లైవ్ స్టాక్ అసిస్టెంట్ తదితరులు జాయింట్ సెక్రటరీలుగాను ఎన్నికయ్యారు. అలాగే ఎం.ఆర్.సత్యవతి ఎంపిహెచ్ఏఎఫ్ గవరవరం మహిళా జాయింట్ సెక్రెటరీ గాను ఎన్నికైనట్లు ప్రకటించారు. జిల్లా ప్రెసిడెంట్ వై.నారాయణరావు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఈశ్వర్ రావు, జిల్లా సెక్రెటరీ డి.రమేష్ బాబు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమా శ్రీనివాసు ముఖ్యఅతిథి వి.కామేశ్వరరావు ఎస్‌టిఓ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పూజ

**భీమునిపట్నం, నవంబర్ 25, (ప్రభాతవార్త**

భీమిలీ జోన్ జీవీఎంసీ 1వ వార్డ్ బంగ్లామెట్టలో అయ్యప్పస్వామి పీఠంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కరమాని చిన్నబాబు ఆధ్వర్యంలో స్వామి వారి పూజ నిర్వహించి సుమారు 800మంది స్వామిలకు, భవానీలకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్నికి జీవీఎంసీ 1వ వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి అక్కరమాని, పద్మావతి రామునాయుడు చేతులు మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఠం గురుస్వాములు తమ్మిన సూరిబాబు పాల్గొన్నారు.

# నేడు వైవీ సుబ్బారెడ్డి రాక

విశాఖపట్నం, నవంబర్ 25 ప్రభాతవార్త

విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల ఇన్‌చార్జి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శనివారం ఉదయం తొమ్మిది గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఆర్కేబీచ్‌లో ఓ హోటల్‌కు చేరుకొని.. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో మమేకమవుతారు. స్థానిక వుండే వివిధ సమస్యలపై వివిధ సమస్యలపై ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జీలతో చర్చిస్తారు. మద్దిలపాలెంలో వున్న వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి కూడా ఆయన వచ్చే అవకాశముంది.

# మిలీనియం శ్రీధర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కె కె రాజు

7వపేజీ తరువాయి

విశాఖ ఉత్తర నియోజవకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, మాజీ కార్పొరేటర్ పోతు సత్యనారాయణ, 48వ వార్డు ఇంచార్జి నీలిరవి, సీనియర్ నాయకులు బోగవల్లి గోవింద్, వసంతల అప్పారావు, కె.చిన్నా సుకుమార్, సునీల్, జి కృపా తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

7వపేజీ తరువాయి

ఇక్కడ రైతులు పండించిన ధాన్యం 100 కేజీలకు గాను రూ.2 వేల 60 వారికి ఇవ్వబడుతుందని ఇలా ప్రతీ కేంద్రంలో జరుగుతుందని రైతు బాగుంటేనే మనమంతా బాగుంటామని రెండవది చూసుకుంటే విద్యావిధానంలో నాడు నేడులో భాగంగా పాఠశాలలు అయితే నేమి కళాశాలలు అయితేనేమి వినూత్న రీతిలో సుందరీకరణమైన మౌళిక సదుపాయాలు కల్పించి కార్పొరేట్ విద్యా సంస్థలకి ధీటుగా చేశారు. ముఖ్యమంత్రిది ఒకటే లక్ష్యం అని భావితరాలకు మనం ఇవ్వబోయే గొప్ప ఆస్తి ఏదైనా ఉందంటే అది కేవలం విద్యే అని విద్యార్థులు కూడా ప్రభుత్వం అందించే పథకాలు సద్వినియోగం చేసుకుని మంచి క్రమశిక్షణతో మెలగి బాగా చదువుకోవాలని మాట్లాడారు. అవంతి శ్రీనివాసరావు చొరవతో ఆయన పాలన సారథ్యంలో భీమిలీ నియోజకవర్గంతో పాటు పద్మనాభం మండలంలో పలు అభివృద్ధి పనులు చేసేందుకు నాయకులు, ప్రజలు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, అధికారులు, కె.జి.బివి కళాశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ, ఎంపీపీలు కంటుబోతు రాంబాబు, వైస్ ఎంపీపీలు జెడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచ్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రణాళికా బద్ధంగా సంక్షేమం అభివృద్ధి : ఉప ముఖ్యమంత్రి బూడి

7వపేజీ తరువాయి

కేంద్రంగా ప్రజలకు తెలియజేస్తామన్నారు. పక్షపాతి ధోరణి లేని ప్రభుత్వం మనదని మనం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సమస్యను వెతుక్కుంటూ వెళ్లేలా నాయకులు ఉండాలని కచ్చ డ్రైన్ ఏర్పాటు పూర్తిస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రాధాన్యతల వారీగా అత్యవసర పనుల కోసం కార్యాచరణ జరగాలన్నారు. మొదటి విడతలో దాదాపు అన్ని రోడ్లను పూర్తి చేస్తున్నామని లింక్ రోడ్డులను తారు రోడ్డుగా నవీకరిస్తున్నామని అంచెలంచెలుగా జరుగుతున్న అభివృద్ధికి అందరూ భాగస్వామ్యం కావాలని ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు మానుకుంటే మంచిదని హితవు పలికారు.

# సంక్షేమానికి చిరునామా జగనన్న

7వపేజీ తరువాయి

కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను అలాగే మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పథకాలు ద్వారా ప్రజల కందిన ఆర్థిక సాయం వివరిస్తూ సంక్షేమ పథకాలతో కరపత్రాలను అందించారు. ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులు సచివాలయ సిబ్బంది సకాలంలో సహకరిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల్లో ఆత్మ విశ్వాసం రెట్టింపు అయిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పలు గ్రామాల్లో ప్రజలు సహకారంతో సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. గ్రామాల్లో ప్రజలకు పార్టీ, కులం, మతం, వర్గ భేదం లేకుండా అందరికి సంక్షేమ పథకాలు అందించడం తమ ప్రభుత్వానికి చెల్లిందన్నారు.

### సామాజిక భవనానికి ప్రారంభోత్సవం

చిన్న నందిపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సామాజిక భవనాన్ని నాలుగు లక్షల రూపాయలతో పూర్తి చేసి, గడప గడపకు కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన అంగన్వాడీ కేంద్రాన్ని దర్శించి చిన్నారులతో మమేకమయ్యారు.

### జల్‌జీవన్ మిషన్‌తో గడపగడపకు కుళాయి

గ్రామంలో మంచినీటి సమస్య తెచ్చేందుకు ప్రతీ ఇంటికి జలజీవన్ మిషన్ ద్వారా కుళాయిలు వేస్తున్నట్టు ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు తెలిపారు. 71 లక్షల రూపాయలతో చిననందిపల్లి గ్రామంలో ప్రతీ ఇంటికి నీటి సౌలభ్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రామ పర్యటనలో భాగంగా పరిసరాల్లో ఉన్న డ్రైనేజీ, సీసీ రోడ్లు, విద్యుత్ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించారు. సచివాలయం, వాలంటీర్ సిబ్బందికి ఆదేశాలు తూరవ సచివాలయం ఫైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని పరిధిలోని గ్రామాల అభివృద్ధి పాటుపడాలని, సమస్యలపై సమగ్ర సర్వే సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా పర్యవేక్షణ చేయాలని, వాలంటీరులు వారికి కేటాయించిన ఇళ్లకు మరింత బాధ్యతగా సేవ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుషికొండలో పర్యావరణ అత్యాచారం

7వపేజీ తరువాయి

ఆపివేశారు. అక్కడి నుంచి ప్రభుత్వ వాహనంలో ఆయన్ను రుషికొండ తీసుకువెళ్లారు. మిగతా వారెవ్వరికీ అనుమతి లేదని దూరంగా నిలిపివేశారు. పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించి రుషికొండ వైపు వెళ్ళే వాహనాలను దారి మళ్లించారు. ద్విచక్రవాహనదారులను గుర్తింపు కార్డులు అడిగి, ఎక్కడికి వెళుతున్నారంటూ ఆరా తీసి అనుమతించారు. దాదాపు గంటన్నర సేపు రుషికొండ పరిశీలించిన అనంతరం నారాయణ విలేకరులతో మాట్లాడారు. రుషికొండను పెద్దఎత్తున తొలిచివేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి విధ్వంసానికి పాల్పడిందని దుయ్యబట్టారు. దీనికి రాష్ట్ర వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. తవ్వకాల ద్వారా సహజ సిద్ధమైన రుషికొండను ధ్వంసం చేశారని అన్నారు. సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను ధ్వంసం చేసే పునరుద్ధరించడం సాధ్యం కాదని అన్నారు. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా రుషికొండలో ముఖ్యమంత్రి కార్యాలయం తరహా నిర్మాణాలు జరగడం లేదని అన్నారు. విలాసవంతమైన విల్లాలు, గదులు, ఫంక్షన్ హాలు, రెస్టారెంట్లు నిర్మిస్తున్నారని చెప్పారు. వీటి నిర్మాణం కోసం రుషికొండను ధ్వంసం చేయాల్సిన అవసరం లేదని, వేరేచోట ఎక్కడైనా వాటిని నిర్మించవచ్చని అభిప్రాయపడ్డారు. వీటి నిర్మాణానికి కోర్టు నుంచి అనుమతి తీసుకున్నామని అధికారులు చెప్పినట్టు తెలిపారు. రుషికొండ నిర్మాణాలను రహస్యంగా ఉంచడం వెనుక అపోహలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. నిర్మాణ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్న కారణంతో ఎవరినీ అనుమతించడం లేదని అధికారులు చెబుతున్నారన్నారు. ఆగస్టులో రుషికొండ పరిశీలనకు పోలీసులు అనుమతించలేదన్న విషయాన్ని గుర్తుచేశారు. దీంతో కోర్టును ఆశ్రయించామని, ఆగస్టు 22న కోర్టు నుంచి అనుమతి వచ్చిందన్నారు. అయినా అనుమతి ఇవ్వడంలో పర్యాటకశాఖ ఎండి ఉద్దేశపూర్వకంగా జాప్యం చేశారని విమర్శించారు. క్యూబా పర్యటన నుంచి తిరిగి వస్తూ ఫోర్టులో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డగించిన విషయం టీవీల్లో స్క్రోలింగ్ వచ్చిందని, దాన్ని చూసి ఉద్దేశపూర్వకంగా పర్యాటకశాఖ ఎండి రుషికొండ పర్యటనకు రావాలని వాట్సప్ మెసేజ్ పెట్టారన్నారు. చివరికి కోర్టు ధిక్కరణ కేసు వేయడంతో రుషికొండ పరిశీలనకు అనుమతించారన్నారు.

### రాష్ట్రంలో పరదాల ప్రభుత్వం.. పాలనలో పారదర్శకత లేదు : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ వైసీపీ పాలనలో పారదర్శకత లేదని విమర్శించారు. రుషికొండ డిఫెన్స్ పరిధిలోని ప్రాంతంకావడం, దాని పరిశీలించడానికి ప్రభుత్వం నిరాకరించడాన్ని బట్టి ఏదో దాచిపెడుతున్న విషయం అర్థమవుతోందని అన్నారు. జగన్ పరదా ముఖ్యమంత్రిగా మారిపోయారని విమర్శించారు. ఆయన పర్యటిస్తున్న ప్రాంతాల్లో వేలాది మంది పోలీసులను మోహరిస్తున్నారని, రహదారులకు రెండువైపులా పరదాలు కడుతున్నారని, దుకాణాలను మూసి వేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎక్కడికి వెళుతున్నా పోలీసులతో అడ్డుకుంటున్నారని చెప్పారు. పోలీసులకు ఈ పని తప్ప వేరే పని లేకుండా పోయిందని విమర్శించారు.

### ప్రభుత్వ నిర్బంధం అప్రజాస్వామికం.. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి..

రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ కొత్త రిసార్ట్ల నిర్మాణం పేరుతో రుషికొండని తొలిచేస్తున్నారని విమర్శించారు. రుషికొండ పరిశీలన పర్యటనలో ప్రభుత్వ నిర్బంధం అప్రజాస్వామికమని విమర్శించారు. సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ.విమల, కసిరెడ్డి సత్యనారాయణ, ఎస్‌కె రెహమాన్, సింగ్ క్రిస్టోఫర్, ఎండి బేగం, ఎం. మన్మధరావు, వి. సత్యనారాయణ, కె. లక్ష్మణరావు, కె. మేఘారావు, జి వేంకగిరిరావు, సిహెచ్ కాసుబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైకాపా నేత శరగడం చిన్నప్పలనాయుడుపై పెందుర్తి పిఎస్‌లో ఫిర్యాదు

7వపేజీ తరువాయి

నడిపిన మద్దాల సరత అతనిపై అప్పట్లో ఫిర్యాదు చేసింది. రాత్రి తన అనుమతి లేకుండా దుకాణం తాళాలు పగులగొట్టి అందులోని సామాగ్రిని దొంగిలించి, ఫర్నిచర్‌ను శరగడం చిన్నప్పలనాయుడు అతని అనుచరులు ధ్వంసం చేసినట్టు అప్పట్లో ఆమె ఫిర్యాదు చేశారు. ఈమేరకు అప్పటి పెందుర్తి సిఐ పి.సూర్యనారాయణ అతనిపై కేసు నమోదు చేశారు. అప్పుడు టిడిపి పార్టీలో శరగడం చిన్నప్పలనాయుడు ఉండడంతో అప్పట్లో ఈ వార్త స్థానిక రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టించింది. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో నడుస్తోంది. అధికార పార్టీ అండతో శరగడం చిన్నప్పలనాయుడు ఈ విధంగా ఇబ్బంది కలిగించడం ఆశ్చర్యకరంగా ఉందని, సిఐ గొలగాని అప్పారావు నేతృత్వంలో ఫిర్యాదు చేశామని చెప్పారు.

# కొయ్యూరు పాఠశాల స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్న చర్చి నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయాలి

## స్పందనలో ధార్మిక సంస్థల ప్రతినిధులు, హిందువులు ఫిర్యాదు

పాడేరు,నవంబర్ 24,ప్రభాతవార్త

పాఠశాల స్థలాన్ని ఆక్రమించి ప్రార్థనా సమదాయాన్ని అక్రమంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయించాలని కోరుతూ అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో శుక్రవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కొయ్యూరు మండలం వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు,హిందువులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొయ్యూరు మండల కేంద్రంలో ఉన్న సిహెచ్ స్కూల్ పాఠశాల స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా భారీ చర్చి నిర్మాణం చేపడుతున్నారని, నిర్మాణం చేపట్టిన పక్క చుట్టూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల,ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. అక్రమ చర్చి నిర్మాణం వలన ప్రార్థనల ప్రచారంలో విద్యార్థులు ఏకాగ్రత లోపించేటందుకు పాటు పాఠశాల ప్రహరీ గోడ కూల్చి నిర్మాణం చేయడం దారుణమని ధార్మిక సంస్థల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో హిందువులు,హిందూ సంఘాలు పాఠశాల విద్యార్థుల ఏకాగ్రతను దృష్టిలో ఉంచుకొని అక్రమ చర్చి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరారు. ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, పాఠశాల స్థలంలో చర్చి నిర్మాణం చేపడితే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సంస్థల ప్రతినిధులు, హిందువులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డిని వివాహ మహోత్సవానికి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతిదేవి

అల్లిపురం, నవంబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో విజయనగరం జిల్లా ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతిదేవి, జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభస్వాతిరాణిలు మర్యాదపూర్వకంగా కలిసి తన కుమారుడు శోభ అన్వేష్‌కుమార్ వివాహ మహోత్సవానికి హాజరుకావాలని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వివాహ ఆహ్వానపత్రికను అందజేశారు.

# రాష్ట్రంలో ఆర్బీకెలు దేశంలో ఆదర్శవంతం

7వపేజీ తరువాయి

మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి కె.అప్పలస్వామి, మత్స్యశాఖ జెడి సుమలత, పశుసంవర్ధక శాఖ అధికారి మన్మధరావు, రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ బిందు సేద్యం, నీటి పారుదల అధికారులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ పవర్ డిస్కనెక్ట్ మోసాలపై బహుపరాక్..!

7వపేజీ తరువాయి

అప్డేట్ కాలేదని, హోల్డ్‌లో ఉంచడం వలన మెసేజ్ వచ్చిందని నమ్మిఇస్తాడు. తర్వాత మాయ మాటలతో నమ్మించి మొబైల్ నెంబర్‌కి ఒక లింక్‌ని పంపి దాని డౌన్ లోడ్ చేయమని అడిగి రిమోట్ ఆక్సెస్ అప్లికేషన్స్ అయిన టీం వ్యూయర్, ఎనీ డెస్క్ వంటి మొబైల్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేయిస్తాడు. తర్వాత సర్వీస్ టాక్స్ పే చేయాల్సి ఉంటుందని చెప్తాడు. ప్రాసెస్ చేయాలని నమ్మించి రూ. 10లు చెల్లించాలని ఒక లింక్‌ను పంపి, దాని ద్వారా అతని వ్యక్తిగత వివరాలను, బ్యాంక్ వివరాలు తెలుసుకుని తద్వారా బాధిత వ్యక్తి అకౌంట్ నుంచి డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకుంటారు. బాధిత వ్యక్తి మొబైల్‌లో ఈ రీఛార్జి, మిర్రర్ ఆధారిత అప్లికేషన్లు ఉన్నంత వరకు అతని సహాయం లేకుండా కూడా సైబర్ నేరగాళ్లు మనీ ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. కావున విశాఖలో నివసించే ప్రజలు ఇటువంటి మెసేజ్లపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా ఎవరైనా తెలియని వ్యక్తి ఏ ఉద్దేశ్యంతో అయిన నమ్మించే ప్రయత్నంలో మిర్రర్ అధారిత మొబైల్ అప్లికేషన్ డౌన్‌లోడ్ చేయమని అడిగిన ఎట్టి పరిస్థితుల్లోను డౌన్లోడ్ చేయరాదని సూచిస్తున్నారు.

### ఆన్లైన్ పార్ట్ టైమ్ జాబ్ మోసాల బారిన పడొద్దు...

ఆన్లైన్ పార్ట్ టైమ్ జాబ్ మోసాల బారిన పడొద్దని విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకమంది నిరుద్యోగులు వారి వ్యక్తిగత సమాచారాన్ని షైన్ డాట్ కామ్, నౌకరీ డాట్ కామ్‌లో పెట్టి ఉద్యోగానికి ఎదురుచూస్తుంటారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్లు మహిళలు, గృహిణులను, నిరుద్యోగ యువతను టార్గెట్ చేసుకొని పార్ట్ టైం జాబ్ పేరుతో మోసాలు చేస్తున్నారు. వారు ముందుగా ఫేస్బుక్, ఇన్స్టగ్రామ్‌తో పాటు గూగుల్లో పార్ట్‌టైం జాబ్ పేరుతో ఒక లింక్‌ను వుంచుతారు. లింక్‌పై క్లిక్ చేసిన అది నేరుగా వాట్సప్ అకౌంట్‌కి కనెక్ట్ చేయబడుతుంది. ఒక మెసేజ్ వచ్చి అందులో అమెజాన్‌లో అమ్మకానికి పెట్టే వస్తువుల యజమాని ప్రోడక్ట్ ఎక్స్పోజర్ నిమిత్తం ఆన్లైన్ షాపింగ్ ఆర్డర్స్ పెంచడమే ఈ జాబ్ ఉద్దేశ్యమని వుంటుంది. చిన్న టాస్క్ లిని పూర్తి చేసిన మంచి కమిషన్ పొందవచ్చునని, కేవలం మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా ఈ లెవెల్ టైపు టాస్క్ జాబ్ పూర్తి చేయవచ్చని చెబుతారు. నిజం అని నమ్మి రిజిస్టర్ మొబైల్ నెంబర్ ద్వారా రిజిస్టర్ అవుతారు. రీఛార్జి చేసుకుని తర్వాత జాబ్ ప్రాసెస్ నిమిత్తం ఒక టెలిగ్రామ్ అకౌంట్ లింక్‌ను పంపి రిజిస్టర్ చేసుకోమని చెబుతారు. తర్వాత కొన్ని టాస్క్, రీఛార్జి అమౌంట్, వాటిపై వచ్చే కమిషన్ కలిపి లిస్ట్ రూపంలో పెట్టి రీఛార్జి చేసుకోమని అడుగుతారు. అది నిజం అని నమ్మి రీఛార్జి చేయించుకొన్నాక ఫస్ట్, సెకండ్ లెవెల్‌లో అమౌంట్‌ని కమిషన్‌తో పాటుగా విత్‌డ్రా చేసుకొనక సౌకర్యం కల్పిస్తారు. తర్వాత నుంచి రీఛార్జి చేసుకున్న మొత్తంతో పాటు కమిషన్‌ని కలిపి టోటల్ అమౌంట్ ఫ్రీజ్‌లో ఉన్నట్టు చూపిస్తూ విత్ డ్రా చేసుకోవడానికి మళ్లీమళ్లీ రీఛార్జి చేసేలా చేస్తారు. అలా బాధిత వ్యక్తి తనకు తానుగా తెలుసుకొనే వరకు రీఛార్జి చేసేవిధంగా ప్రేరేపిస్తారు. ముఖ్యంగా విశాఖపట్నంలో నివసించే ప్రజలు ఇటువంటి మెసేజ్లను నమ్మకూడదని, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ గూగుల్‌లో కనిపించే పార్ట్‌టైం జాబ్ ఆఫర్‌పై వచ్చే ఎటువంటి లింక్లను ఓపేన్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# డిసెంబర్‌లో మాకవరపాలెంకు సిఎం జగన్ రాక !

నర్సీపట్నం, నవంబర్ 25,ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తున్న అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గ పర్యటన కార్యక్రమం దాదాపు ఖరారైందని, డిసెంబర్ నెల చివరిలో మాకవరపాలెనికి రానున్నారని నర్సీపట్నం శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్‌గణేష్ చెప్పారు. శుక్రవారం పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలసిన సందర భంలో నర్సీపట్నం నియోజకవర్గానికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు, చేపట్టేబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ఆయనకు వివరించడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం నియోజకవర్గంలోని మాకవరపాలెం కేంద్రంగా 500 కోట్లతో మెడికల్ కళాశాలకు, 470 కోట్ల రూపాయలతో ఏలేరు నుంచి తాండవ ప్రాజెక్టుకు లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన పనులకు శంకుస్థాపన చేసేందుకు వస్తానని చెప్పారని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతో సంతోషదాయకమైన విషయమని, నర్సీపట్నం నియోజకవర్గానికి 3 సంవత్సరాల అనంతరం ముఖ్యమంత్రి రావడం, ఒకేసారి 970కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఇది నర్సీపట్నం నియోజకవర్గానికే చరిత్రని ఎమ్మెల్యే అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం పట్ల ముఖ్యమంత్రి చూపించిన ప్రత్యేక శ్రద్ధకు ఈప్రాంత ప్రజలందరం రుణపడి ఉంటామని, ఎన్ని జన్మలెత్తినా రుణం తీర్చుకోలేమని గణేష్ అన్నారు. ఈ మెడికల్ కళాశాల, లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు నియోజకవర్గ పార్టీ నాయకులతో చర్చించి, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరినీ భాగస్వామ్యం చేసేటట్లు నేటి నుంచి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని గణేష్ అన్నారు. ప్రధానంగా ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం నియోజకవర్గానికి సంబంధించి గడప గడప కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్కక సచివాలయానికి 20 లక్షలు చొప్పున కేటాయించడం జరిగిందని, కొన్ని చోట్ల పనులుప్రారంభమయ్యాయని, కొన్ని టెండర్స్ పనులకు పిలవడం జరిగిందని అన్నారు. 34 సచివాలయాల్లో 61 పంచాయితీలను భాగస్వామ్యం చేస్తూ, పనులు జరుగుతున్నాయని గడప గడపకు వెళ్లేటపుడు ఒక్కొక్క కుటుంబం ప్రభుత్వం నుంచి 3 నుంచి 4 లక్షల వరకు అందుకున్న సంక్షేమ పథకాలు వారు తెలియజేస్తున్నారని వారి మాటలు చూస్తే ఎంత సంతోషంగా ఉంటుందని , ఇది ముఖ్యమంత్రి వ్యూహాత్మకమైన ఆలోచనలన్నారు. మూడు రాజదానులకు మద్దతుగా బైక్ ర్యాలీ చేస్తున్న సమయంలో కాలుకు దెబ్బ తగలడం వల్ల గడప గడప ద్వారా ప్రజలను కలుసుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదీ ఏమైనప్పటికీ ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం విజయవంతం చేయాలనే ఆలోచనతో వైద్యుల సలహా తీసుకోవడం జరిగిందని, ఇప్పటి వరకు 50రోజుల పాటు ఇంటి వద్దే చికిత్స చేయించుకున్నానని అన్నారు. వాకర్స్ సహాయంతో నెలరోజుల పాటు జాగ్రత్తగా నడిచేటట్లు వైద్యులు సలహా ఇచ్చారని, అయినప్పటికీ ప్రజలను కలుసుకోవాలనే ఏకైక లక్ష్యంతో వీల్‌ఛైర్ సహాయంతో ఈనెల 28 నుంచి నాతవరం మండలం శృంగవరం గ్రామం నుంచి గడప గడప ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే గణేష్ చెప్పారు. నర్సీపట్నం, గొలుగొండ ప్రాంతాల్లో ఈ గడప గడప కార్యక్రమం పూర్తి చేసేందుకు సిద్దంగా ఉన్నామని చెప్పారు. ఈకార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## రోడ్డు నిర్మించాలని ఐటిడిఎపిఓ గోపాలకృష్ణకు యు.చీడిపాలెంవాసుల వినతి

కొయ్యూరు, నవంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల యు.చీడిపాలెం పంచాయితీలోని 20 గ్రామాలను కలుపుతూ వీరవరం నుండి జెర్రిగొందిరోడ్డును నిర్మాణానికి చర్యలుచేపట్టి తమకు రహదారిసౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని యు.చీడిపాలెం సర్పంచ్ దడాలరమేష్ నేతృత్వంలో గిరిజనులు పాడేరు ఐటిడిఎపిఒ గోపాలకృష్ణ రోణంకు వినతినందించారు. రహదారిసౌకర్యంలేక తామంతా అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు వెళ్లాలన్నా, ఉన్నతాధికారులను కలిసేందుకు పాడేరు వెళ్లాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో ఈ రోడ్డునిర్మాణానికి చర్యలు ప్రారంభించి అటుపై అటవీశాఖ అనుమతులు లేవంటూ ఆపేసారని గుర్తుచేసారు. అలాగే పంచాయితీలోని పలుగ్రామాల మధ్యగల వంతెనలను నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు వైసిపినేతలు సీతన్న, జాన్, దామోదర్, గణపతి, బాలకృష్ణ తదితర 15మంది గిరిజనులు పాల్గొన్నారు.

# బూదరాళ్ల సచివాలయాన్ని తనిఖీచేసిన జిల్లాకలెక్టర్



కొయ్యూరు, నవంబర్ 25, ప్రభాతవార్త

శుక్రవారం మండలంలోని బూదరాళ్ల గ్రామసచివాలయాన్ని అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీచేసారు. ఈ సంధర్భంగా సచివాలయ సిబ్బంది వివరాలను అడిగితెలుసుకున్నారు. అటుపై గ్రామసచివాలయపరిధిలోని పలుగ్రామాల్లో నాన్‌ఏక్టివ్ బ్యాంకు అకౌంట్లు కలిగిఉన్న గిరిజనుల వివరాలను గ్రామవాలంటీర్ల ద్వారా సేకరించి, ఆ వివరాలతో తనవద్దకు రావాలని వెల్ఫేర్‌అసిస్టెంటు, డిజిటల్‌అసిస్టెంటులను ఆదేశించారు. ఈ సంధర్భంగా కార్యాలయంలో లేని సిబ్బంది ఏఏ విధులపై వెళ్లిందీ అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్యాలయసిబ్బంది వెల్ఫేర్‌అసిస్టెంటు శ్రీలక్ష్మి, ఇంజనీరింగు అసిస్టెంటు సంధ్య, మహిళాపోలీసు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.


# గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

కొయ్యూరు, నవంబర్25, ప్రభాతవార్త

పంచాయితీలోని గ్రామాల అభివృద్ధిలో వార్డుమెంబర్లు భాగస్వాములు కావాలని సర్పంచ్ మాదలసత్యవతి కోరారు. శుక్రవారం మండలంలోని మర్రివాడ గ్రామసచివాలయంలో సర్పంచ్ మాదలసత్యవతి అధ్యక్షతన పంచాయితీ కార్యదర్శి ఆగూరుఅశోక్, విఆర్వో మరియమ్మ నేతృత్వంలో పంచాయితీలోని వార్డుమెంబర్ల సమావేశం నిర్వహించారు. సర్పంచ్ సత్యవతి మాట్లాడుతూప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమపథకాలు సక్రమంగా అమలుకావాలన్నాసరే, అర్హులకు అందాలన్నాసరే వార్డుమెంబర్లు కీలకపాత్ర పోషించాలని, పంచాయితీ అభివృద్ధికి తగుసూచనలు, సలహాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది డిజిటల్‌అసిస్టెంటు, వెల్ఫేర్ అసిస్టెంటు, మహిళా పోలీసు, ఇంజనీరింగుఅసిస్టెంటు, వెటర్నరీఅసిస్టెంటు, సిబ్బంది, వార్డుమెంబర్లు, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

# బూదరాళ్ల విద్యుత్ సమస్యపై అధికారుల 'స్పందన'

కొయ్యూరు, నవంబర్25, ప్రభాతవార్త



మండలంలోని బూదరాళ్లపంచాయితీలోని పలు గ్రామాలు విద్యుత్‌సౌకర్యానికి నోచుకోక అంధకారంలోనే ఉన్నాయని పాడేరులో స్పందనలో సర్పంచ్ సాగినముత్యాలమ్మ నేతృత్వంలో వార్డుమెంబర్ సాగినసంజీవ్ తదితర గిరిజనులు జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదుచేసిన నేపథ్యంలో శుక్రవారం ఈ పంచాయితీలోని బి.కొత్తవీధి గ్రామాన్ని విద్యుశాఖాధికారులు సందర్శించారు. విద్యుత్‌శాఖ డిఇ, ఎడి, ఎఇ, అలాగే జెఎల్‌ఎంలు లక్ష్మణ్,లోవరాజులు పర్యటించి గ్రామానికి విద్యుత్‌సౌకర్యం అందించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా బి.కొత్తవీధి, సూదులపాడు, సల్దిగెడ్డ, తూములోవ గ్రామాలకు విద్యుత్‌సరఫరా అందించాలని, గతంలో సోలార్‌ద్వారా వీధిలైన్లకు అందించిన తీగలు శిధిలమైనందున కొత్తగా నిర్మించాలని తదితర సమస్యలను విద్యుత్‌అధికారులకు గ్రామస్థులు వివరించారు.

# ఉత్సాహంగా గురుకులం పాఠశాలలో గార్డెన్ పార్టీ

జి.మాడుగుల,నవంబర్ 25 ప్రభాతవార్త



స్థానిక గురుకులంలో శుక్రవారం ఉత్సాహంగా వన మహోత్సవ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ శర్మ మాట్లాడుతూ స్నేహానికి ప్రతీకగా వనభోజనం ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులం కళాశాల ప్రిన్సిపల్ పారయ్య, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎంలు బాలరాజు, ప్రదీప్ చంద్ర, కేజీబీవీ ప్రత్యేక అధికారి పార్వతి, మినీ గురుకులం ప్రత్యేక అధికారి సువర్ణ కుమారి పాల్గొన్నారు.

# 27న వన సమారాధన

భీమునిపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

చిట్టివలస, తగరపువలస నాగవంశీయుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27న వన సమారాధన నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు ఎర్నింటి వెంకట్రావు (ఈవిఆర్), ప్రధాన కార్యదర్శి లచ్చు బుగత గణపతి రావు తెలిపారు. రాజుల తాళ్లవలస లెజెండ్ లేఔట్ వెనుక హాసిని వర్మ లేఔట్‌లో ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. కావున చిట్టివలస, తగరపువలస, సంగివలస, బాలాజీ నగర్, ఆదర్శనగర్‌లో ఉన్న నాగవంశీయులు కుటుంబాలతో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాగవంశ సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, ఎమ్మెల్సీ అభ్యర్థి మరియు 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్న కుమారి లక్ష్మి, రాష్ట్ర నాగవంశ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు అప్పలకొండ, బొడ్డు అప్పలనాయుడు, ఉత్తరాంధ్ర నాగవంశ సంక్షేమ సంఘ అధ్యక్షులు కంటుభుక్త రామానాయుడు, జడ్పీటిసి సభ్యుడు గాడు వెంకటప్పడు, మాజీ రాష్ట్ర నాగ వంశ సంక్షేమ సంఘ అధ్యక్షులు ప్రొఫెసర్ రాంబుక్త కన్నారావు, గాడు వెంకటనారాయణ, గాడు, శ్రీను, పద్మనాభం ఎమ్.పి.పి. కంటుబోతు రాంబాబు, బుగత నర్సింగరావు విచ్చేస్తున్నారన్నారు.

# భారీగా అన్నదాన కార్యక్రమం

ఆనందపురం, నవంబర్ 25, ప్రభాతవార్త



ఆనందపురం పంచాయితీలో కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన శ్రీశ్రీ జయ సంతోషి మాత వార్షికోత్సవ సందర్భంగా ఆనందపురం గ్రామంలో భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వరరావు పాల్గొని ఆనందపురం మండలంలో అమ్మవారిని పలు పంచాయితీల నుంచి భక్తుల తండోపతండాలుగా వచ్చి అమ్మవారి దీవెనలు ఆశీస్సులు పొందుతున్నారని కోరిన వరాలను ఇచ్చే కల్ప వల్లి శ్రీ సంతోషిమాత అని వివరించారు. అలాగే ప్రతి శుక్రవారం అన్నదానాలు కార్యక్రమాలు చేస్తున్నారు. కాని దానికి వంట వండటానికి వంటశాల లేదు అని గ్రామస్తులు, నాయకులు చొరవ తీసుకుని ఆలయానికి వంటశాలను ఏర్పాటు చెయ్యాలని తెలియజేశారు. అదే విధంగా ఆలయ ధర్మకర్త జగన్ ఆలయాన్ని దర్శించడానికి విదేశాల నుంచి రావడం విశేషం అని ఈ కార్యక్రమంలో ముడసల శ్రీను, శ్రీనాథ్ నారాయణరావు ఎక్స్ కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్, కొట్టాడా రెడ్డి బాబు ఎక్స్ ఏఎంసి మెంబర్ తదితరులు పాల్గొన్నారు.


# నేడు తిమ్మాపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, నవంబర్ 25 ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించవలసిన పనులు వర్షం కారణంగా శనివారం 26వ తేదీకి మార్చబడింది. కావున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు తిమ్మాపురం, నగరపాలెం, సొమ్మన్నపాలెం, రెడ్డిలపాలెం, కాపులదిబ్బడిపలెం, మంగమారిపేట, గొల్లల పాలెం, కాపులుప్పడ జగనన్న కాలనీ, ఉదా అపార్ట్మెంట్, గ్రేహౌండ్స్, పారిశ్రామిక వాడలన్నీ దేశీయ, దేసియేతర పారిశ్రామిక తదితర ప్రాంతాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్, ఆపరేషన్, ఏఇఇ యూ.సకరయ్య పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఆర్ఐటిలో మహిళా రక్షణ సదస్సు

ఆనందపురం, నవంబర్ 25 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళాపై హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా దిశ పోలీస్ అధికారి ఎం.నిర్మల పనిచేస్తున్న మహిళలు లైంగిక వేధింపులు గురికాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన చట్టాలు, వాటి ఉపయోగం, ఏ విధంగా న్యాయం పొందవచ్చొ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ దిశ చట్టం, ప్రత్యేక ఠాణాలను అందుకే నిర్వహిస్తున్న విషయం గుర్తు చేశారు. మహిళల పట్ల హింస, వేధింపులు సమాజంలో ఉండకూడదు అని పునరుద్ఘాటించారు. విద్యార్థినుల ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక మాధ్యమంలో ఎటువంటి చిత్రాలు పెట్టవద్దు అని సూచించారు. వ్యక్తి గతంగా చాలా జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థులు మహిళలపై హింసను ప్రతిఘటించి సమా జంలో మార్పు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపక, సిబ్బంది ఫేం ఫ్లొరా క్లబ్, దిశా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ గడపలో అరకు, శాసనసభ్యునికి అపూర్వ స్వాగతం

ముంచంగిపుట్టు, నవంబర్ 25 ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం పెదబయలు మండలం బొండాపల్లి గ్రామ సచి వాలయం (10290232) పోయిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని రంగ లోయి, జరసింగ్, పోయి పల్లి, గల్లేలాపుట్, సాకి రేవు, సల్లంగిపుట్టు, గ్రామాలలో నేడు మొత్తం 271 గడపలలో గడప గడపకు మన ప్రభుత్వం గడపగడపకు సంక్షేమం కార్యక్రమంలో ప్రజాపతి అరకు, నియోజకవర్గం, శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ పాల్గొన్నారు. గ్రామాలలోని ప్రజలు ఆనందోత్సవాల మధ్య శాసనసభ్యులకి స్వాగతం పలికారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో శాసన సభ్యులు మాట్లాడుతూ ఏ ప్రజా ప్రతినిధులు పర్యటించని ఈ ప్రాంతా లలో మనోధైర్యంతో పర్యటించడం చాలా సంతోషం అని ప్రతి పేద గిరిజనుడికి సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని జగనన్న నాయకత్వంలో ప్రతి మారుమూల గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని ఆదివాసి గిరిజన ప్రజలకు వైసిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ప్రజాపతి అరకు నియోజకవర్గం శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. పోయిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బోండా చిట్టి (అప్పల రాజు) పోయిపల్లి గ్రామ పంచాయతీ ఎంపీటీసీ పొయిభా పూర్ణ రావు వైసీపీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జర్సింగ్ సూర్యనారాయణ పెదబయలు మండల వైస్ ఎంపీపీ కొర్ర రాజుబాబు పెదబయలు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రూఢకోట, పంచాయితీ సర్పంచ్ కాతరి సురేష్ కుమార్ పెదబయలు మండలం వైసీపీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు బోండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బసుదోర మత్స్యరాజు గోమంగీ గ్రామ పంచాయితీ సర్పంచ్ కొర్ర సత్తిబాబు పర్రెడా గ్రామ పంచాయతీ సర్పంచ్ చెండా రవి శంకర్ పెదబయలు మండలం వైసీపీ కన్వీనర్ కొమ్మ బాలరాజు పెదబయలు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంపరాయి వెంకయ్య నాయుడు గలగండ, గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి లోవి దాసు సీకరి గ్రామ పంచాయతీ సర్పంచ్ గల్లేల కృష్ణారావు కుంతుర్ల, గ్రామ పంచాయతీ సర్పంచ్ వంతాల చిన్నారావు పెదబయలు మండలం మాజీ ఎంపీపీ పోయిభా లీలావతి పెదబయలు మండలం మాజీ జడ్పీటిసిలు కొంట సూర్యనారాయణ రావు జర్సింగ్ గంగాభవాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ వన్నెలబా సన్యాసిరావు పెదబయలు మండల వైకాపా నాయకులు గంపరాయి సూరయ్య జర్సింగ్ బాలం నాయుడు పోయిభ అప్పారావు కొర్ర రాజారావు గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు వార్డు సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



# అక్రమంగా నిల్వ ఉన్న 93 బస్తాల బియ్యం పట్టివేత

కొయ్యూరు, నవంబర్ 25, ప్రభాతవార్త

రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన ఒక వ్యాపారి ఉంట్లో అక్రమంగా నిల్వఉంచిన 93 బస్తాలు అనగా సుమారు 4740 కిలోల పిడిఎస్ బియ్యాన్ని ముందస్తుసమాచారం మేరకు దాడిచేసి పట్టుకున్నట్టు తహశీల్దార్ తిరుమలరావు తెలిపారు. ఈ విషయమై కేసునమోదుచేసి కృష్ణదేవిపేట జిసిసిగొడౌన్‌కు తరలించామని, కేసు అనంతరం సంభంధితవ్యక్తులకు అప్పగించనున్నట్టు తహశీల్దార్ వివరించారు. కార్యక్రమంలో పలువురు తహశీల్దార్ కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో పెరిగిన చలి



ముంచంగిపుట్టు, నవంబర్ 25 (ప్రభాతవార్త)

ముంచంగిపుట్టు మండలంలో చలి తీవ్రత పెరిగింది. ఉదయం పూట మంచు విపరీతంగా కురుస్తుంది. దీనికి తోడు చలిగాలులు తోడు అవ్వడంతో గిరిజనులు గజగజ వణుకుతున్నారు. ఆదివారం ఉదయం మండలంలోని సుజనకోట వనసపుట్టు, పెదగూడ, దారెల పంచాయితీలో మత్స్యగెడ్డ పరివాహక గిరిజన గ్రామాలపై మంచు తెరలు ఉదయం 10 గం.వరకు కప్పబడి ఉన్నాయి. దీంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాలు హెడ్‌లైట్ వెలుతురులోనే రాకపోకలు కొనసాగాయి. రోజువారి పనులకు వెళ్లే వారు చలికి గజగజలాడారు.

## లింగ వివక్షతకు ఇక ముగింపు

చింతపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త



18 ఏళ్ల కంటె తక్కువ వయసున్న ఆడ పిల్లలకి వివాహం జరుగుతుందన్న విషయం తెలిసిన వెంటనే 1098కి సమాచారం అందించాలని వెలుగు డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వైకుంఠరావు అన్నారు. ఈనెల 25 నుంచి డిసెంబర్ 23 వరకు జరిగే మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలను సమన్వయం చేసుకొని గిరిజన బాలికల వసతి గృహం నుంచి హనుమాన్ జంక్షన్, పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్ల లపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు అరికట్టాలని, అశ్లీల చిత్రాలను నిషేధించా లంటూ విద్యార్థినిలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వివక్షను రూపుమాపాలని ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. 18 ఏళ్ళ కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడ పిల్లలకు వివాహం జరుగుతుందని 1098కి సమాచారం అందించినా మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. గిరిజన ప్రాంతంలో అధికంగా ఆడపిల్లలకి బాల్యవివాహాలు జరుగుతున్నాయన్నారు. తక్కువ వయసులో వివాహం చేయుట వలన వారి యొక్క ఆరోగ్యము బాగోదని, వారికి పుట్టే పిల్లలు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టారని ఆయన అన్నారు. బాల్య వివాహాలు లేకుండా చూడాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతంలో బాల్య వివాహాలు జరగకుండా ఉండడానికి మనమందరం కృషి చేయాలన్నారు. బాల్యవివాహాలు చేసే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వివాహం రద్దు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. మహిళలపై లింగ వివక్ష జరగకుండా మన అందరి పైన ఉందని ఆయన తెలిపారు. సర్పంచ్ దురియా పుష్పలత, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపీటీసీలు దాసరి ధారలక్ష్మి, చింతాడ జయలక్ష్మి, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## 30న మెగా ఉచిత వైద్య శిబిరం



చింతపల్లి నవంబరు 25 ప్రభాతవార్త

అశోక చక్ర అవార్డు గ్రహీత గ్రేహండ్స్‌లో వీరమరణం పొందిన కీర్తిశేషులు కరణం వరప్రసాద్ జ్ఞాపకార్థం ఈ నెల 30న చింతపల్లి డిగ్రీ కళాశాల మైదానంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు దూన బోయిన రమణ తెలిపారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ చింతపల్లి గ్రామంలో ఈ మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. విశాఖపట్నం నుండి మెడికవర్, గీతం, విశాఖ ఐకేర్, ఆసుపత్రి వైద్యులతోపాటు గైనకాలజీస్టు, డైటీసన్, డెంటల్, జనరల్ ఫిజిషియన్ వైద్యులు హజరవుతారని తెలిపారు. ఈ ప్రాంత వాసులతోపాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకోవాలని తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి జైలు

యలమంచిలి, నవంబర్ 25 ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 8మందికి యలమంచిలి న్యాయస్థానం జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వరరావు తెలిపారు. ఎస్సై తెలిసిన వివరాల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నమోదు చేసిన 8 కేసులకు శుక్రవారం కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు తెలియజేశారు. వీటిలో ముగ్గురికి 1 రోజు జైలు శిక్ష, ఒకరికి ఒకరోజు జైలు శిక్ష, నలుగురికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.40000 జరిమానాగా విధించారన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనం నడపరాదని ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## మధ్యాహ్నమైనా వదలని మంచు దుప్పటి

యలమంచిలి, నవంబర్ 25 (ప్రభాతవార్త)



సూర్యోదయ వేళ మేఘం విరిగిపడినట్లు మంచుపొగలు పట్టణాన్ని కమ్మేయి. శుక్రవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతం కావడంతో సాయంత్రం చీకటి పడేవరకు యలమంచిలి శివారు ప్రాంతమంతా మంచు పల్లకిలో ఉన్నట్లు మన్యాన్ని తలపించింది. ప్రధాన రహదారిపై మంచు కమ్ముకోవడంతో రోడ్లు కూడా కనపడక వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్లారు. మొత్తానికి మంచు అందాలు ప్రకృతి ప్రేమికులను కట్టిపడేశాయి.

## ఎస్‌ఈబిలో వాహనాల వేలంపాట

యలమంచిలి, నవంబర్ 25 (ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా, యలమంచిలి ఎస్ఈబిలో నాటు సారాయి, అక్రమ మద్యం కేసులలో పట్టుబడిన నాలుగు ద్విచక్ర వాహనాలను వేలంపాట వేసేందుకు ఏర్పాటు చేశారు. స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో ఈ నెల 29న యలమంచిలి ఎస్ఈబి స్టేషన్ నందు వేలం వేయడానికి డిప్యూటీ కమిషనర్ నుండి అనుమతి లభించిందని, అనకాపల్లి వారి ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు తెలియజేశారు. ఈ వేలంలో పాల్గొనేవారు రూ. 3వేలు డిపాజిట్ కట్టవలసి ఉంటుందని యలమంచిలి స్టేషన్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్ జె.జనార్దన్‌రావు గురువారం తెలిపారు.

## మద్యం సీసాలతో పట్టుబడిన వ్యక్తి

యలమంచిలి, నవంబర్ 25 (ప్రభాతవార్త)

పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న యలమంచిలి మండలం తురంగలపాలెంకి చెందిన వ్యక్తిని పట్టుకుని అక్రమంగా తరలిస్తున్న 8మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు టౌన్ ఎస్సై కె.సావిత్రినాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేకంగా మద్యం తరలించినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## మహిళల రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయి

### ఐటిడిఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ

పాడేరు నవంబరు 25 ప్రభాతవార్త



మహిళల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని మహిళలను వేధించడం చట్ట రీత్యా నేరమని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలక్రిష్ణ అన్నారు. మహిళా చట్టాలపై స్త్రీలకు అవగాహన ఉండాలని చెప్పారు. శుక్రవారం స్థానిక కాఫీ హౌస్ లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల పట్ల జరుగుతున్న హింస వేధింపులు నివారణపై నిర్వహించిన అవగాహనా సమా వేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు తెలిసిన వ్యక్తులే అసభ్యంగా వ్యవహరిస్తుంటారని అన్నారు. కుటుంబంలోనే బాలికలు, బాలుర పట్ల వ్యత్యాసాలు చూపిస్తుంటారని, అటువంటి వ్యత్యాసాలు చూపించ కూడదని తలిదండ్రు లకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్భయ చట్టం దశ యాప్ పంటి మహిళా రక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయన్నారు. కుటుంబ వ్యవస్థలో మహిళలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. మహిళలను గౌరవించిన చోట దేవతలు నడయాడతారన్నారు. 2015, 2016, 2017 సివిల్స్ పరీక్షలలో మహిళలు అగ్రస్థానంలో నిలిచి ఉన్నత ర్యాంకులను సాధించారన్నారు. కుటుంబం నుండే మహిళల పట్ల ఆలోచనా విధానంలో మార్పు రావాలని అన్నారు. సబ్‌కలెక్టర్ వి.అభిషేక్ మాట్లాడుతూ మహిళలను మానసికంగా వేధించడం, అవమానకరంగా మాట్లాడటం, దాడి చెయ్యటం మహిళలను అగౌరవపరచడం నేరమని చెప్పారు. మహిళల పట్ల పాల్పడుతున్న హింసలను నిరోధించాలని అన్నారు. తెలిసిన వ్యక్తులే మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తారని అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కాఫీ హౌస్ నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళా చట్టాలను అతిక్రయించే వారిపై ఈ కార్యక్రమం లో ఐసీడి ఎస్ పథక సంచాలకులు ఎన్.సూర్యలక్ష్మి, జిల్లా వైద్యారోగ్య శాఖా భాషా, అదనపు జిల్లా వైద్యాధికారి డా.లీలా ప్రసాద్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు ఎం.సరస్వతి, పలువురు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కార్యక్రమం

### -ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం -ప్రజలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి: ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి నవంబర్ 25 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సచివాలయం-1, పందిరాయి కొత్తగూడెం, పూజారి పాకలు, సచివాలయం-2 గూడెంఆద్దరవీధి, గూడెం కొలనీ, డేరాల, ఆర్‌వి నగర్ ఎర్రవరం, గ్రామాలలో సుమారు 350 గడపలను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సందర్శించడం జరిగింది. వివరాల్లోకి వెళితే మారుమూల గ్రామాలలో సైతం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ఆ ప్రాంతీయుల సమస్యలు తెలుసుకోవడానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అలుపెరగకుండా విస్తృతంగా పర్యటిస్తుంది. ప్రజా సమస్యలే ధ్యేయంగా పరిష్కారమే మార్గంగా ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ ఫలాలు అందరికి అందుతున్నాయా లేదా ఇంకేమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేస్తూ మన్యప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుడుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను మూడేళ్లలో 98% సంక్షేమ పథకాలను అందించడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేయడానికి ప్రాంతాలతో సంబంధం లేకుండా ప్రజల సంక్షేమమే ముఖ్య ఉద్దేశ్యంగా భావించి వాతావరణ పరిస్థితులను పక్కన పెడుతూ, ముందుకు సాగుతూ, సమస్యల పరిష్కారానికి నాంది పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 75 సం.ల స్వాతంత్ర భారతదేశంలో అభివృద్ధికి నోచుకోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, తూచా తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తూ, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకొనుటలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంతో దోహదపడు తుందని, ప్రజలతో మమేకమై వారి స్థితిగతులను చూస్తూ జీవన విధానాలను పరిశీలిస్తూ వారితో గడపటం ఎంతో ఆనందదాయకమని ఆమె అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం ఏర్పడిన మూడు సంవత్సరములలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు కార్యరూపం దాల్చా యని గతంలో ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి కార్యక్రమాలు చేయటంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధిని అనుసరించిందని అన్నారు. ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రం చేయడం లేదని ప్రజలందరూ గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహశీల్దార్ రాజకుమార్, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, ఈపిఓఆర్ డి.పాపారావు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, సర్పంచులు, కొర్ర సుభద్ర, కుందేరి రామకృష్ణ, వీరేంద్ర ప్రసాద్, కాసులమ్మ, వైస్ సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, కృష్ణమూర్తి, రాజులమ్మ, ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, పిఆర్ జెఈ జ్యోతిబాబు, మండల కార్యదర్శులు, ఆర్ఐలు, వీఆర్వోలు, వైఎస్సార్సీపి మండల నాయకులు వంతల అరుణ్ కుమార్, గిరిప్రసాద్, మజీద్, నూకరాజు, వైఎస్సార్సీపి శ్రేణులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పందుల నిర్మూలనపై చర్యలు పటిష్టం





మధురవాడ, నవంబర్ 25 ప్రభాతవార్త

జోన్-2లో పందుల నిర్మూలనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న వెట ర్నరీ డా.కిషోర్ మాట్లాడుతూ నగరంలో పందుల పెంపకం దారుల తీరు మితిమీరిపోతుం దని వీరు పందులను పూర్తిగా వీధుల్లోకి వదిలేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వీటిని విచ్చలవిడిగా వీధులలోకి వదిలి వేయడం వల్ల అవి జనావాసాలలోకి చొచ్చుకొని పోయి చుట్టు పక్కల ప్రదేశాల్లో కాలువల్లో చేరి ఆ ప్రదేశంలో నానా దుర్భరంగాతయారు చేస్తున్నాయని వీటిపై ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా అరికట్ట లేకపోవడంతో జీవీఎంసీ అధికారులు మరొక్క అడుగు ముందుకు వేశారు. జీవీఎంసీ కమిషనర్ రాజా బాబు ఆదేశాల మేరకు నగరంలో మొత్తం 8 జోన్లలో వేట ముమ్మరం చేశారు. కాగా జోన్-2 మధురవాడ శిల్పారామం లో పందులు పర్యాటకులను భయబ్రాంతులను చేస్తున్నాయని శిల్పారామం ఏఓ జీవీఎంసీ జోన్-2 కమిషనర్‌కు ఫిర్యాదు ఇవ్వడంతో శిల్పారామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పందుల ఏరివేతపై దృష్టి పెట్టిన జోనల్ సిబ్బంది నగర వ్యాప్తంగా ఉన్న ఎనిమిది జోన్లలో పందుల వేటను సంబంధిత అధికారులు ముమ్మరం చేశారు. నగర వ్యాప్తంగా 112 పందులను హతమార్చగా జోన్-2 లో 43 పందులను హతమార్చారు. దీనిపై పందుల పెంపకం దారులు అడ్డుకోవడమే కాకుండా జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాముతో వాగ్వివాదానికి దిగడంతో పోలీసులకు సమాచారం చేరవేయగా పెంపకం దారులు తమ ద్విచక్ర వాహనాలను విడిచి పారిపోవడంతో అధికారులు 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా ప్రభుత్వ విధులకు అడ్డు పడు తున్న కారణంగా వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముతో పాటుగా ఎ.ఎం.హెచ్.ఓ కిషోర్, జోన్-2 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గరుడాద్రి పర్వతంపై ఘనంగా జరిగిన సుదర్శన హెూమం


నక్కపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం ఎక్కంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఉదయం సుదర్శన హెూమం ఘనంగా నిర్వహించారు. గ్రామ రాష్ట్ర అభివృద్ధి స్తిత్యర్థం ఆలయ అర్చకులు సంకర్షణ పల్లి కృష్ణమాచార్యులు 40 రోజులు పాటు సుదర్శన శతక పారాయణ నిర్వహించిన సందర్భంగా గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద సుదర్శన హెూమం పంచసూక్త హెూమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం కొండ దిగువున గల ఆలయం నుండి శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని ఊరేగింపుగా గరుడాద్రి పర్వతంపై గల మూలవిరాట్ సన్నిధికి తీసుకుని వెళ్లి శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూల విరాట్‌కు శ్రీ సుదర్శన పెరుమాళ్‌కు ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత సుదర్శన శతక హెూమం పంచసూక్త హెూమం పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం కొండ దిగువన దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో బాల భోగ రాజ భోగ నివేదనలు తీర్థ గోష్టి అనంతరం సుమారు 200 మందికి అన్న ప్రసాదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం విజయవాడ జోన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు నిరసన

పాడేరు, నవంబర్24, ప్రభాతవార్త



ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ శుక్రవారం రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా పాడేరు ఆర్టీసీ డిపో వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్‌డబ్ల్యూఎఫ్ ఏపీ ఆర్టీసీ పాడేరు డిపో కార్యదర్శి బి.వెంకటరావు మాట్లాడుతూ 2017 పే ఏరియాస్ వెంటనే చెల్లించాలని, ఓటి అలౌన్స్, డే అవుట్ అలౌన్స్ ఏ నెలకు ఆ నెల అందించాలని, అద్దె బస్సులు వద్దు ఆర్టీసీ సంస్థ నే బస్సులు కొనుగోలు చేయాలి. పాత పద్ధతిలోనే ఆర్టీసీలో వైద్య సౌకర్యం అమలు చేయాలని, ఆర్టీసీలో ప్రమోషన్ తీసుకున్న 2096 మంది ఉద్యోగులకు కొత్త పే స్కేల్ వెంటనే అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్సులు అమలు చేయాలి, 2017, 2018, 2019, 2020, 2021, లీవ్ ఆన్ క్యాష్ మెంట్ చెల్లించాలని 2022 లీవ్ ఎన్క్యాష్‌మెంట్ చెల్లించాలని, విద్యుత్ బస్సులు నేరుగానే ఆర్టీసీ కే కేటాయించాలి. కాన్సర్షియం పేరుతో ప్రైవేటీకరణ ఆపాలన్నారు. ఈ కార్యక్రమానికి కార్మికులు టిఆర్.లింగం, సిటు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు, ప్రభు, వరహాలు, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలు పోస్టర్ విడుదల

ఎస్.రాయవరం, నవంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని బంగారమ్మపాలెం గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర 29వ మహాసభలు పోస్టర్ని ఏపీ వ్యవసాయ శాఖ జిల్లా అధ్యక్షులు ఎం.సత్యన్నారాయణ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి పం చాలి, కూలి పెంచాలి అనే నినాదంతో జంగారెడ్డిగూడెంలో డిసెంబర్ 8,9,10వ తేదీల్లో మహాసభలు జరుగుతాయని ఆయన తెలిపారు. 2004లో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ చట్టాన్ని ప్రస్తుత ప్రభుత్వం నీరుగార్చడం శోచనీయమని, ఈ పథకానికి నిధులు తగ్గించడం వల్ల ఉపాధి కూలీలు నష్టపోతున్నారని ఆయన అన్నారు. కాబట్టి 200 పని దినాలు కల్పించి రూ.600లు కూలీ ఇచ్చి ఉపాధి కూలిలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అనకాపల్లి జిల్లా రావికమతం మండలంలో డిసెంబర్ 4న జరిగే జిల్లా మహాసభలను జిల్లాలోని ఉపాధి కూలీలు మెట్టు వృత్తిదారులు కార్మికులు అందరూ పాల్గొని సభను జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## గిరిజన యువతను దగా చేసిన వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం

### బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు

పాడేరు, నవంబర్ 25, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు బీజేపీ కార్యాలయం వద్ద బీజేవైఎం (భారతీయ జన తా యువ మోర్చా) జిల్లా అధ్య క్షులు లకే భాస్కర్ అధ్యక్షతన బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రం లో అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయినా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించిందన్నారు. అన్నొస్తే అన్ని మంచి రోజులేనని, మెగా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని ప్రగల్భాలు పలికి నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగాల ఖాళీలతో పూర్తి స్థాయిలో జాబ్ క్యాలండర్ ప్రకటించలేదని ధ్వజమెత్తారు. యువతకు నైపుణ్య శిక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిర్మించిన వైటిసిలను సైతం ఈ రాష్ట్ర ప్రభుత్వం కబ్జా చేసి, గిరి యువ తకు నైపుణ్య శిక్షణ అందకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అన్నారు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గిరి యువతకు ఉపాధి కల్పించటంలో వైఫల్యం చెందింద న్నారు. రాబోయే రోజుల్లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత సమస్యలపై భారీ ఆందోళ న కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బీజేవైఎం ఆధ్వర్యంలో రాబోయే కార్యక్రమాల గురించి పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏం.గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, బీజేపీ ఎస్టి మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి కురుస రాజారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కె రాఘవేంద్ర రావు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాకూరి శేఖర్, బీజేవైఎం నాయకులు డి.సోమలింగం, జి.కొండ బాబు, ఎస్.శంకర్, ఎస్.సతీష్, పి.కృష్ణ, వైఎస్ బోస్, వాడపల్లి అబ్బులు 11 మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వంలో చేపట్టిన పసులకు ప్రాధాన్యత

### ఐటిడిఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ

పాడేరు, నవంబరు 25 ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరత గతిన పూర్తి చేయాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ బి.దయానిధితో కలిసి వివిధ మండలాల నుండి పచ్చిన అర్జీదారుల నుండి శుక్రవారం స్పందనలో ఫిర్యాదులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రతీ శుక్రవారం నిర్దిష్టమైన సమయానికి స్పందనకు హాజరు కావాలన్నారు. కొత్తగా జిల్లా ఏర్పడింది కాబట్టి అభివృద్ధిపై అంచనాలు ఎక్కువగా ఉంటాయని గిరిజనుల ఆకాంక్షల మేరకు పనులు పూర్తి చేయాలని సూచించారు. స్పందన సమస్యలు పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో డివిజన్ పరిధిలో రోజుకి 55 వేల మందికి పని కల్పించాలని అన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా జల్ జీవన్ మిషన్‌లో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలన్నారు. కోర్టు కేసులకు విజయవాడ వెళ్లి అఫిడవిట్ దాఖలు చేయవలసిన అవసరం లేదని ఆంధ ప్రదేశ్ ఆన్‌లైన్ కోర్టు కేసుల మేనేజ్‌మెంట్ సిస్టంలో అఫిడవిట్‌లు దాఖలు చేయాలని సూచించారు.

### స్పందనలో 95 ఫిర్యాదులు స్వీకరణ

స్పందనలో 95 ఫిర్యాదులను స్వీకరించారు. హుకుంపేట మండలం గన్నీరుపుట్టు సర్పంచ్ ఎస్.కృష్ణారావు మదుము గ్రామానికి మినీ అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ తులబడ గామస్తులు కె.శంకరరావు, వి.వంళింద్రమ్మ తదితరులు కమ్యూనిటీ భవనం మంజూరు చేయాలని కోరారు. కొయ్యూరు మండలం మూలపేట, కుమ్మర్ల, జాజుల బంద, ధారగెడ్డ, పాల మామిడి, పొర్లు బంద గ్రామాలకు మెటల్ రోడ్డు మంజూరు చేయాలని జెడ్‌పిటిసి వారా నూకరాజు, కె.చిట్టిబాబు వినతిపత్రం అందజేశారు. కొయ్యూరు మండలం గొట్టెలపాడు వాగుపై పంతెన నిర్మాణానికి గత ఏడాది మంజూరు చేశారని, నిర్మాణం చేపట్టాలని డి.రమీష్ వినతి పత్రం సమర్పించారు. చింతూరుకు చెందిన భరణి వికలాంగుల పింఛను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, ఎపిఓవి ఎస్ ప్రభాకర రావు, ఇఇలు డివిఆర్ ఎం రాజు, కె.వేణుగోపాల్, డిఎల్‌పిఓ పిఎస్ కుమార్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, పంచాయితీ రాజ్ ఇఇ కొండయ్యపడాల్, జిసిసి డిఎం కె.పార్వతమ్మ పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంబన సాధించాలి

### రూ.17.56 లక్షల రుణాల చెక్కుల పంపిణీ -ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ

పాడేరు నవంబరు 25 ప్రభాతవార్త



ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంబన సాధించాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ సూచించారు. ప్రధాన మంత్రి ఎంప్లాయ్‌మెంట్ హామీ ప్రోగ్రాం కింద ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 56 వేల 500 రుణాలను శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ బి.దయానిధి, డిఆర్‌డిఏ పిడి మురళి, ఎల్‌డి ఎం.రవితేజ, పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు ఎం.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ పర్యటన

పాడేరు నవంబరు 25 ప్రభాతవార్త

ఈనెల 26, 27 తేదీలలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ (క్యాబినెట్ ర్యాంక్) మరుమూడి విక్టర్ ప్రసాద్ జిల్లాలో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం తెలిపారు. ఈ నెల 26న చీపురుపల్లి నుండి బయలుదేరి రాత్రి 9గంటలకు అరకువ్యాలీ చేరుకుంటారని పేర్కొన్నారు. 27న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. మధ్యాహ్నం 3 గంటలకు అరకు వ్యాలీలో బయలుదేరి మచిలీలపట్నం వెళతారన్నారు.

## పెదలువ్వసింగి పంచాయితీలో ప్రతి ఇంటికి కొళాయి

జి.మాడుగుల, నవంబర్ 25 ప్రభాతవార్త



పెదలువ్వసింగి పంచాయితీలో పినలువ్వసింగి, ఎస్తాల, వంద్రంగి పాడు, సోపాలు, కిల్లుపల్లి, పోర్లు గుంట, కందులగాడి, వసబండ గ్రామాల్లో జెజెఎం పనులను పూర్తి చేసి గ్రామాల్లో ప్రతి ఇంటికి కొళాయి ఇవ్వటం జరిగింది. సర్పంచ్, ఎంపీటీసీ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## నూతన వరి విత్తనాలతోనే అధిక దిగుబడి సాధ్యం

### – ఆర్ఎం పివిఆర్ మహేశ్వరరెడ్డి



**కొత్తూరు, నవంబర్ 25 ప్రభాతవార్త**

నూతన వరి విత్తనాల వాడకంతోనే రైతులకు అధిక దిగుబడులు సాధ్యమని నవయుగ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ పివిఆర్ మహేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలం కర్లెమ్మ శివారులో విజయలక్ష్మి రైతు డిపో ఆధ్వర్యంలో నవయుగ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రైతులకు మేలు జాతి విత్తనాల వాడకంలో కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నవయుగ సీడ్స 5 జిల్లాలకు చెందిన రీజనల్ మేనేజర్ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ చీడపీడలకు దోమపోటుకు తట్టుకునే విధంగా శాస్త్రీయ పద్దతిలో జై, అమూల్య వరి వంగడాలను రూపొందించడం జరిగిందన్నారు. అదేవిధంగా గాలులకు చేను ఒంగిపోకుండా జై అమూల్య విత్తనాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. నారుపోసిన 20 నుంచి 25 రోజుల్లో నాటుల వేయాలని అలా సకాలంలో వేసిన రైతుకు ఎకరాకు 40 బస్తాల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ మేలూజతి విత్తనాల వాడకంతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులు కూడా తగ్గుతాయన్నారు. వీటితో పాటు సాధారణ రకాల వరికంకులకు 230 నుంచి 240 గింజల వరకు దిగుబడి వస్తుందని రైతుల కిచ్చిన డెమో ప్రదర్శనలో వెల్లడించారు. రబీకాలంలో జై అనే కొత్తరకం వరివిత్తనం రూపొందించినట్లు తెలిపారు. 120 రోజుల్లో దిగుబడి వస్తుందన్నారు. అదే విధంగా పొద్దుతిరుగుడు, ప్రత్తి, మొక్కజొన్న, విత్తనాలపై వివరించారు. కార్యక్రమంలో నవయుగ సీడ్స్ ఏరియా సేల్స్ మేనేజర్ ఎల్ దామోదరరావు, విజయలక్ష్మి రైతు డిపో యాజమాన్యం ఎద్దు దాస్‌నాయుడు, ఎల్ రవికుమార్, జోగినాయుడలతో పాటు సుమారు వందమంది రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### – చైర్మన్‌కు వినతించిన కార్మిక సంఘ నేతలు



**పాలకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త :**

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ పాలకొండ కమిటీ ఆధ్వర్యంలో నగరపంచాయతీ చైర్మన్ యందవ రాధాకుమారికి వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దావాల రమణారావు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన పారిశుద్ధ్య సిబ్బందిని పెంచాలని, ఇటీవల మరణించిన కుటుంబాల్లో తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని, స్పెషల్ డ్రైవ్‌లో పనిచేసిన 34 మంది కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని, కరోనా సమయంలో విధులు నిర్వహించిన కార్మికులను కొనసాగించాలని, పనిముట్లు సరఫరా చేయాలని తదితర డిమాండ్లతో వినతించారు. ఈ సందర్భంగా రెగ్యులర్ కమినర్ వచ్చిన వెంటనే సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పడాల భాస్కరరావు, చింతల సంజీవి, ఉపాధ్యాక్షులు సురేష్, కోశాదికారి పడాల వేణు తదితరులున్నారు.

### అగ్నిప్రమాద బాధితులకు

## నిత్యావసర సరుకులు పంపిణీ



**ఎల్ఎన్‌పేట, నవంబర్25 ప్రభాతవార్త :**

పాతపట్నం నియోజక వర్గం, మెళియాపుట్టి మండలం వెంకటాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని ఎగువ బందపల్లి గిరిజన గ్రామంలో వంటగ్యాస్ లీకై సుమారు తొమ్మిది ఇళ్లు అగ్ని ప్రమాదంకు ధ్వంసం అయ్యాయి. ప్రమాదంలో సుమారు రూ.11లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు చెబుతున్నారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ బాధితులను పరామర్శించి. వారికి నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వం పరంగా సంబంధిత అధికారులకు తెలియజేసి ఆధుకుంటామని వారికి బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య,సర్పంచ్ బెజ్జి జయమ్మ,పాపారావు, ఎంపీటీసీ ప్రతినిధి ఉర్లాన రుషి,బాణాపురం సర్పంచ్ పి.చంద్రరావు, వైకాపా కార్యకర్తలు పాల్గుణరావు, శేషగిరిరావు, వినోద్‌కుమార్,షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్షను వ్యతిరేకిద్దాం



**వీరఘట్టం, నవంబర్ 25 ప్రభాతవార్త**

లింగ వివక్షణు వ్యతిరేకించి సమ సమాజ స్థాపిద్దామని ఎంపిపి దమల పాటి వెంకటరమణ నాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో లింగ వివక్ష వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా వెలుగు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయం, వివక్ష హింస లేకుండా గౌరవ ప్రదమైన జీవితానికి నిర్మాణాత్మక అడ్డంకులను పరిష్కరించడం ద్వారా మహిళలు లింగ వివక్షకు దారితీయకుండా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో మంచి పరిణామమన్నారు. ఈనల 25 నుండి డిసెంబర్ 23 వరకు మాసోత్సవాలు కొనసాగిస్తున్నట్టు ఎపిఎం బి.శివున్నాయుడు తెలి పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.ప్రభాకరరరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఏపిజిఇఏ గౌరవ అధ్యక్షులుగా సతీష్‌కుమార్



**సీతంపేట,ప్రభాతవార్త నవంబర్ 25 :**

ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపిజిఇఏ)డివిజనల్ గౌరవ అధ్యక్షులుగా సీతంపేట ఐటిడిఎ డిపీవో వై సతీష్‌కుమార్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉద్యోగుల సమస్యల పై అంకిత భావంతో పనిచేస్తామన్నారు. ఆయనను జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.భరత్‌భూషన్‌రాజు, తాలుకా అధ్యక్షులు, కార్యదర్శులు బి.జగదీష్, బి.గణేష్‌బాబు, కోశాధికారి పి.జయకుమార్ అభినందనలు తెలియజేసారు.

## మూడు రాజధానులతో సమగ్ర అభివృద్ధి

### – రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు





**ఇచ్చాపురం,ప్రభాతవార్త నవంబర్ 25 :**

మూడు రాజధానులతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు.ఆయన శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పాల్గొని మాట్లాడారు.ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌వెస్ట్‌మెంట్ బ్యాంక్ సౌజన్యంతో రూ.58.83కోట్లతో మున్సిపాలిటీలో చేపట్టనున్న మంచినీటి సరఫరా ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసారు.రూ.1.04కోట్లతో ఆర్అండ్‌బి బంగ్లా ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభించారు.ప్రజాప్రస్థాన విజయవాటిక వద్ద రూ.75లక్షలతో గ్రీనింగ్ కార్పొరేషన్ నిధులతో చేపట్టనున్న టూరిజం పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆర్ఎఫ్ఐడి విధానాన్ని ప్రారంభించారు.అంతకుముందు కొర్లాం నుండి ఇచ్ఛాపురం వరకు మూడు రాజధానులకు మద్దతుగా భారీ ర్యాలీ చేపట్టారు.అనంతరం టూరిజం పార్క్ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతు చంద్రబాబు స్వార్థం వలనే రాజధానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయని,రాష్ట్రంలో విశాఖపట్నానికి మించిన రాజధాని మరొకటి లేదని అన్నారు.శివరామక్రిష్ణ కమిటీ నివేదిక ఉన్నప్పట్టికి అమరావతిలోనే రాజధాని ఏర్పాటుచేసారని అన్నారు.విశాఖ రాజధానికి అందరూ మద్దతు పలకాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధర్మాన క్రిష్ణదాస్,రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ,సీడప్ చైర్మన్ పాడి శ్యాంప్రసాద్‌రెడ్డి,రెడ్డిక్ కార్పొరేషన్ చైర్మన్ డి లోకేశ్వరరెడ్డి,కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్,ఉత్తరాంధ్ర జేఏసి కన్వీనర్,మాజీ వైస్ చాన్సిలర్ హనుమంతు లజపతిరాయ్,మున్సిపల్ చైర్‌పర్సన్ చిలక రాజ్యలక్ష్మి,వైస్ చైర్‌పర్సన్‌లు భారతి దివ్య,లాభాల స్వర్ణమణి,నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్,డా.దానేటి శ్రీధర్, చేట్ల తులసీదాస్ రెడ్డి,కె దేవరాజు,ఉప్పాడ చినబాబు,పి యాదవరెడ్డి,డిసిఎంస్ చైర్‌పర్సన్ పల్లా సుగుణ,ఎంపిపి బోర పుష్ప,జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ,పిఏసిఎస్ చైర్మన్ నర్తు నరేంద్రయాదవ్,ప్రిన్సిపాల్ పలికల రజనీకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బికె కేంద్రాల ద్వారానే ధాన్యం కొనుగోళ్లు

### – వ్యవసాయశాఖ రాష్ట్ర కమిషనర్ అరుణ్‌కుమార్



**పాలకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త :**

రైతు ప్రయోజనాలకోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్య మంత్రి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతా యని, వీటిలో ఎటువంటి అపోహలకు తావులేదని వ్యవ సాయశాఖ రాష్ట్ర కమిషనర్ హచ్.అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని బెజ్జి రైతుభరోసా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు కూడా వ్యవసాయ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ పద్దతి ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు వుండవన్నారు. ఇకనుండి రైతుభరోసా కేంద్రాల్లో గోనె సంచులు, వాహనాలు, ఇతర వాహన సదుపాయాలను అందుబాటులో వుంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన స్పష్టం చేశారు. వాలంటీర్ల ద్వారా శాంపిల్స్‌ను సేకరించి తేమ శాతం గుర్తించి తదనుగుణంగా రైతుకు మద్దతు ధర అందిస్తామని ఆయన వెల్లడించారు. రైతులే గోనె సంచులు, వాహనాలు ఏర్పాటు చేసుకుంటే తాము మద్దతు ధరతో పాటు వాటి చార్జీలు కూడా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్వింటాకు ఒక్కో సంచికి 6.50 పైసలు చెల్లిస్తామని క్వింటాకు కూలీలకు 280 రూపాయల చొప్పున చెల్లిస్తామ న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మిల్లర్లతో కూడా మాట్లాడి రైతులకు ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ధాన్యం ఇచ్చిన రైతులకు 21 రోజుల లోగా చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఒ ఆనంద్‌ను సూచించారు. ఈయనతో పాటు సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్, వ్యవసాయశాఖ జెడి రాబర్ట్‌పాల్, ఎడి రత్న కుమారి, తహశిల్దార్ పి.సోమేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి వై.వాహిణిలు ఉన్నారు.

## కొత్తూరులో టీం జగనన్న శిక్షణా కార్యక్రమం




**ఎల్ఎన్‌పేట,నవంబర్25,ప్రభాతవార్త :**

పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మండలంలో వైస్ ఎంపీపి లోతుగెడ్డ తులసిబాబు ఆధ్వర్యంలో యువకులతో టీం జగనన్న శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిబాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం 2024లో 175 స్థానాలకు 175 స్థానాలు గెలుపే లక్ష్యంగా మనమంతా కృషిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. అందుకు ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు లోతుగెడ్డ తాతబాబు, కొయిలాపు సంజీవ రావు, ఎంపీపి ప్రతినిధి సవర రమేష్, పడాల వెంకట కృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

## పట్టణ వార్డుల సమస్యలపై మున్సిపల్ చైర్మన్ పర్యటన



**పాలకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త :**

పాలకొండ పట్టణంలో ఉన్న వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించేందుకు నగరపంచాయతీ చైర్మన్ యందవ రాధాకుమారి పర్యటన మొదలు పెట్టారు. శుక్రవారం ఆమె 10, 12, 14, 17 వార్డుల్లో ఆయా కౌన్సిలర్లతో పాటు పర్యవేక్షించారు. వార్డుల్లో కలియతిరుగుతూ అక్కడ సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, మంచినీటి సరఫరాపై ఆరా తీశారు. ప్రజా సమస్యలను అడుగుతూ అనంతరం సచివాలయ సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె వెంట 8వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి తూముల లక్ష్మణరావు, 17 వార్డు కౌన్సిలర్ దుప్పాడ పాపినాయుడు, 9వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పల్లా భాను, 10వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కొంచాడ అరుణ్‌కుమార్ 12వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కొడెం బాబి, లక్ష్మి సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 26 నవంబర్ 2022

## మన్యంలో అరకు ఎంపి పర్యటన

### – ఇండోర్ స్టేడియం పరిశీలన



**సీతంపేట, ప్రభాతవార్త నవంబర్ 25 :**

సీతంపేట మన్యంలో అరుకు ఎంపి గొడ్డేటి మాధవి రెండు రోజుల పాటు పర్యటించారు.శుక్రవారం ఉదయం ఐటిడిఎ కార్యాలయ సమీపంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ ఇండోర్ స్టేడియం, జిమ్, షటిల్ కోర్టును పరిశీలించారు. అనంతరం బాస్కెట్‌బాల్‌ను గిరిజన విద్యార్థులతో కలిసి ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## అల్పపీడనంతో రైతు గుండెల్లో గుబులు



**ఎల్ఎన్‌పేట, నవంబర్25, ప్రభాతవార్త :**

గత రెండు రోజులుగా బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈనేపధ్యంలో ఎల్ఎన్ పేట, హిరమండలం, సరుబుజ్జిలి మండలాల వ్యాప్తంగా రైతులు అప్రమత్తమై వరి పంట ఇంటికి చేర్చుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు. పలు చోట్ల కోతమిషన్లు నూర్పుడి యంత్రాలతో వరి కోత పనులు చేపట్టారు. పూర్తి స్థాయిలో వరి కోతలకు దిగాల్సిన సమయంలో ఒక్క సారిగా వాతావరణం మారడంతో రైతన్న గుండెల్లో గుబులు పుట్టుకుంది.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

### ఎంపిడివో గీతాంజలి



**సీతంపేట,ప్రభాతవార్త నవంబర్ 25 :**

నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన పదకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలు వేగ వంతం చేయాలని మండల ఎంపిడివో గీతాంజలి సూచించారు. శుక్రవారం పెదరామ పంచాయతీ పరిధిలో మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు ఆమె అవగాహన కల్పించారు.ఇంత వరకు ప్రారంభం కాని ఇళ్ల పై అధికారులతో సమీక్షించారు.ఈ సమీక్షలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, విఆర్ఓ, వాలంటీర్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్స్‌లు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనాలకు వేలం పాట



**వీరఘట్టం, నవంబరు 25 ప్రభాతవార్త**

నాటుసారాతో పట్టుబడిన వాహనాలను శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సెబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.విజయ కుమార్ ఆధ్వర్యంలో వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో నాలుగు ఆటోలు, ఒక జీపు, నాలుగు ద్విచక్రవాహనాలకు వేలం వేశారు. వీటి వెల 4 లక్షల 64 వేల 400 రూపాయలు నిర్ణయించగా 4 లక్షల 66 వేల 500 రూపాయలు వేలం దారులు వేలం పాటలో దక్కించుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు 18శాతం జిఎస్‌టి 83 వేల 970 రూపాయలు కలిపి సుమారుగా 5,90,470 రూపాయలు ఆదాయం సమకూరింది. ప్రభుత్వం అనుకున్న ఆదాయం కంటే అదనముగా 86,070 రూపాయలు సమకూరింది. ఈ కార్యక్రమంలో విజయనగరం అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటిండెంట్ జి.శైలజారాణి స్థానిక ఎస్ఐ ఎం.హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 27న ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో వనమహోత్సవం

**వీరఘట్టం, నవంబరు 25 ప్రభాతవార్త :**

ఈనలె 27వ తేదీన మండలంలోని చిట్టిపూడివలస బస్ షెల్టర్ తోట సమీపంలో ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటు అధ్యక్షులు మండల మురళి, ప్రధాన కార్యదర్శి రఘుమండల ధనుంజయనాయుడు, ఆర్దిక కార్యదర్శి దత్తి వెంకటనాయడు తెలిపారు.కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగ విధానాలు, తీరుతెన్నులపై చర్చ, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చ జరుగుతుందన్నారు. విశిష్ట అతిధిగా ఫాలకపాటి రఘువర్మ, ముఖ్య అతిధిగా ఎంఇఒ పద్రి క్రిష్ణమూర్తి, ఉత్తమ ఉపాధ్యాయులు మరిశెర్ల జగన్మోనరావు, తదితరులు హాజరుకానున్నట్టు తెలిపారు.

### మృతుని కుటుంబాన్ని

## పరామర్శించిన వైస్ ఎంపిపి లోతుగెడ్డ



**కొత్తూరు, నవంబర్ 24 ప్రభాతవార్త :**

కొత్తూరు మండలం కర్లెమ్మ గ్రామ పంచాయతీ పరిధిలో గల నేతాజీనగర్ కాలనీకి చెందిన జిల్లా వ్యవసాయ సంఘ సలహా సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు కుమారుడు లోతుగెడ్డ రవికిషోర్ బుధవారం ఆకస్మికంగా మరణించిన విషయం తెల్సిందే. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావు మృతుని కుటుంబాన్ని గురువారం పరామర్శించి మృతుడు రవికిషోర్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ తిరుపతిరావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు వెంట కొంత మంది అనుచరులు కూడా ఉన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై చర్చించాలి



**కొత్తవలస, నవంబర్ 25 ప్రభాతవార్త :** బాదుడే బాదుడు నియోజకవర్గంలో పలు ప్రజా సమస్యలపై చర్చించనున్నట్లు ఎస్.కోట నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ జాతీయ పార్టీ అద్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. నియోజకవర్గ సమస్యలపై చర్చించినట్లు, చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# గిరిజనాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి



**శృంగవరపుకోట, నవంబర్ 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కడుబండి శ్రీనివాసరావు, ఇందుకూరి రఘురాజులు తెలిపారు. శుక్రవారం మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ, దబ్బగుంట గ్రామం నుంచి కొండప్రాంతలో ఉన్న దారపర్తి పంచాయతీ పల్లపుదుంగాడ గ్రామం వరకు పిఎంజిఎస్‌వై పథకం కింద నాలుగు కోట్ల 89 లక్షల రూపాయలు అంచన విలువతో చేపట్టబోయే రహదారి నిర్మాణానికి సంబంధించి జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు కడుబండి శ్రీనివాసరావు, ఇందుకూరి రఘురాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ముఖ్యంగా దృష్టి సారించాలని,అందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని గిరిజన ప్రాంతాల్లో రహదారులు నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయన్నారు. అలాగే శుక్రవారం ఎస్.కోట మండలం దారపర్తి పంచాయతీ గిరిజన ప్రాంతంలో కోట్లాది రూపాయలతో పక్కా రహదారి నిర్మాణం చేపట్టడం ఇక్కడ గిరిజన ప్రాంత ప్రజలకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఇచ్చిన వరమని వారు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి స్థాయిలో జరిగితే ఈ కొండ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు ఏ ప్రాంతానికి వెళ్ళాలన్నా రాకపోకలకు అనుకూలంగా ఉంటుందని ముఖ్యంగా గిరిజనులకు విద్య,వైద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అలాగే ఈ రహదారి నిర్మాణం చేపట్టడం వలన నాలుగు గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ముఖ్యంగా గిరిజనులందరూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌కు రుణపడి ఉండాలని, మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ రావాలని, కోరుకోవాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు గిరిజనులను కోరారు. 70 ఏళ్ళ గిరిజనుల కల నెరవేరినట్లే దారపర్తి గిరిజన ప్రాంతానికి పక్కా రహదారి మంజూరు చేసేందుకు అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్మే, ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలుపు కుంటున్నామని, 70 ఏళ్ళ కల నెరవేర్చిన అలాగే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌కు జన్మ జన్మలు రుణపడి ఉంటామని సర్పంచ్ సన్యాసిరావు, మాజీ సర్పంచ్‌లు పాడి ఎర్రయ్య, బుచ్చయ్య, పలువురు గిరిజనులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, సహకాబ్యాంకు అద్యక్షులు ఐ.రామరాజు, వైస్ ఎంపిపి సుధారాజు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# కారులో తరలిస్తున్న నాటుసారా స్వాధీనం : ఎస్ఇబి సిఐ



**సాలూరు, నవంబర్ 25 ప్రభాతవార్త :** ఒడిసా రాష్ట్రం నుంచి ఆంధ్రకు అక్రమంగా కారులో సారా రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని స్పెషల్ ఇన్ఫోసిమెంట్ బ్యూరో సి.ఐ ఈశ్వరరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. శుక్రవారం ఆయన చెప్పిన వివరాలు ప్రకారం ఒడిసా రాష్ట్రంలో ఉన్న కాందిలి నుంచి ఆంధ్ర సాలూరు పట్టణం వైపు అక్రమంగా మారుతి కారులో నాటుసారా రవాణా చేస్తుండగా సమాచారం మేరకు వాహనాల తనిఖీలలో భాగగా స్వాధీనం చేసుకున్నామన్నారు. కారుని సీజ్ చేసి వెయ్యి సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రాథమిక విచారణలో ఒరిస్సా కాందిలి గ్రామానికి చెందిన సురేష్‌పై కేసు నమోదు దర్యాప్తు చేరస్తున్నామని తెలియజేశారు. ఎస్.ఇ.బి.ఎస్.ఐ నాగేశ్వరరావు, సిబ్బంది రాముడు, అప్పన్న, శ్రీనివాసరావు, సింహచలం, పుషప దళితులు పాల్గొన్నారు.

## దళారులు సిద్ధం..

# కొనుగోలు కేంద్రాలు తాత్సర్యం!

### – ఇది రైతు భరోసా కేంద్రాల తీరు



**బొబ్బిలి, నవంబర్ 25 ప్రభాతవార్త :** రైతులు సంవత్సరం పొడవున పండించిన పంట చేతికందక నరక యేతన పడుతుండం ప్రతి సంవత్సరం జరుగుతున్న తంతు.. అయిన ఈ సంవత్సరం ప్రజా ప్రతినిధులు, అధికారులు కొత్త తరహాలో ధాన్యం కొనుగోలు సేకరిస్తామని చెప్పడం కొత్తవింతగా చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం ప్రభుత్వాలు మారినా కొనుగోలులో మార్పులు రాక రైతులు ఆరుగాలం పండించి పంటలను అమ్ముకోవడానికి నానా అవస్తలు పడకతప్పలేదు. దళారులు గోతికాడ నక్కలా మిల్లర్లు చూస్తూన్నారు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు పెట్టినా పండించిన పంట సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో దళారులు అవకాశాన్ని వినియోగించడంలో ప్రత్యేక శ్రద్దవహిస్తున్నారు. అయినా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎన్ని మాటలు చెప్పినా పండిన పంట సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతు కష్టాలు మొదటికివచ్చాయని చెప్పవచ్చు. మిల్లుర్లు అదే చదునుగా కాసుకు కూర్చోన్నారు. జిల్లా అధికారిక లెక్కల ప్రకారం 416 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని తెలియజేస్తున్నారు. 510 రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా తెలియజేస్తున్నారు. ఇంత వరకు 3.50 లక్షల గన్నీ బ్యాగులు అందజేస్తున్నట్లు అధికారులు తెలియజేస్తున్నారు.

దీనికి క్యింటాకు 25 రూపాయులు కళాశీ కూలీ అందజేస్తున్నారు. టన్ను ధాన్యంకు 295 రూపాయులు రవాణా ఛార్జీలు అందజేస్తున్నామని, ఇవి వాస్తవ రూపం ధాల్చడం అగమ్యగోచరమేనని పలువురు రైతులు అంటున్నారు. ఇంతలో దళారులు కళాశీలను పంటవద్దకే తీసుకుపోయి సొంత ఖర్చులతో రవాణా చేసుకొంటున్నారు. తక్షనమే డబ్బు చెల్లిస్తున్నారు. మన ప్రభుత్వాలు నిబందనలు ఎక్కువ.. పంటసేకరణ తక్కువగా చేస్తున్నారని చెప్పవచ్చు. పంట పక్కదారి పడుతుందని చెప్పడంలో సందేహం లేదు. ప్రస్తుతం రైతులు గుండెల్లో గుబులు రేపుతున్న తుఫాన్‌తో రైతులు భయాందోళన చెందుతున్నారు. కోతకోసి నూర్పుచేసి ధాన్యాన్ని అమ్మడానికి సిద్దంగా ఉంచినా ప్రభుత్వం తాత్సర్యంతో రైతు వ్యధ తీర్చనదిగా మారుతుంది. ప్రభుత్వం ఎన్నో నిభందనలతో పెట్టి చివరకు ధాన్యం కొనుగోలు చేసి డబ్బు చెల్లించడం వచ్చే సరికి చుక్కలు చూపిస్తారని రైతులో ఆందోళన చెందుతున్నారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ధాన్యం పంట విషయంలో చొరవ తీసుకొని జిల్లా రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**జిల్లాలో కొనుగోలు కేంద్రాలు సర్వసిద్ధం : జిల్లా పౌరసరఫరాల మేనేజర్ మీణాకుమారి**

జిల్లా కొనుగోలు కేంద్రాలు సర్వసిద్దం చేసామని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ మీణాకుమారి వెల్లడించారు. అన్ని కొనుగోలు కేంద్రాలు పక్కా ప్రణాలిక తో ముందుకు తీసుకు వెల్లుయున్నామని అన్నారు. రైతులు ధలారులతో ఎక్కడ మోసపోకుండా చేయాన్నల ముఖ్యమంత్రి మంత్రి ఆదేశాతో అన్ని ఆర్‌బికె కేంద్రాలను కొనుగోలు కేంద్రాలుగా చేస్తున్నామని అన్నారు.

# గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం!

### – ప్రతీ ఇంటా వైఎస్ఆర్ పథకాలు – ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



**కురుపాం, నవంబర్ 25 ప్రభాతవార్త :** గిరిసీమల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి శుక్రవారం మండలంలో పెద గొత్తిలి పంచాయతీ గిరిజన గ్రామాల్లో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతీ గ్రామంలో గిరిజనుల ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతీ ఇంటి ముందు ప్రభుత్వ పథకాలు అందిస్తుందని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో ఏ పని ఉన్నా ఆఫీసుల వెంట, అధికారుల చుట్టూ తిరిగేవారని ఈ ప్రభుత్వంలో అధికారులు మీ సమస్యలు తెలుసుకునేందుకు ఇంటి ముందుకే వస్తున్నారన్నారు. రాజకీయ నాయకుల వెంట పనులు చేయించుకునే వారిని నేటి ప్రభుత్వంలో సమస్యలు తెలుసుకునేందుకు గడపగడపకు వస్తున్నారన్నారు. ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, వైస్ ఎంపిపి రంగారావు, ఎ.ఎం.సి చైర్మన్ వెంకటరావు, మండల పార్టీ కన్వీనర్ గౌరీశంకరావు, మాజీ ఎంపిపి ఇందిరా కుమారి, మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షతకు ముగింపు పలకాలి



**గరుగుబిల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డే ఫర్ ద ఎలిమినేషన్ ఆఫ్ వైలెన్స్ ఎరైనెస్ట్ ఉమెన్ అనగా అంతర్జాతీయ మహిళా హింస నిరోధక దినోత్సవం కార్యక్రమం నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ఈ నెల 25 నుంచి డిసెంబర్ 23 వరకు నెల రోజులు పాటు మండలంలోని ప్రతి గ్రామంలో సామాజిక చైతన్య కార్యక్రమం ఏర్పాటు చేయమని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. లింగ వివక్షతకు ముగింపు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు ముగ్గుల పోటీల పోటీలు ముగ్గుల పోటీలు సామాజిక చైతన్య కార్యక్రమాలు ఈ నెల రోజులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి యాంకర్లగా మండల మహిళాసమైక్యకి అప్పగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గరుగుబిల్లి గ్రామ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి హెల్త్ డిపార్ట్‌మెంటు ఈసీ ఎంఇఒ నగిరెడ్డి నాగభూషణరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు పాత్రులు, ఎపిఎం వైకెపి వెలుగు అప్పలనాయుడు, సిసి చందాన తిరుపతి రావు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# నూతన వైద్యకళాశాల ఏర్పాటుకు పరిపాలనా అనుమతులు



**పార్వతీపురం రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నూతన వైద్యకళా శాల ఏర్పాటుకు 600 కోట్ల రూపా యలు నిధులు విడుదల చేస్తూ జి.వో ఎం.ఎస్ నవంబర్ 301 ఈ నెల 23 పరిపాలనా రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పార్వతీపురంలో 600 కోట్ల రూపాయల నిధులతో వైద్య కళాశాల, బోదన ఆసుపత్రి, క్వార్టర్స్, అనుబంద భవనాలు, నర్సింగ్ కళాశాల, హాస్టల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుం దన్నారు. పార్వతీపురం అర్బన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పార్వతీపురం ప్రాంత ప్రజలకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం నూతన జిల్లాకు ఏర్పాటు చేయడమే కాకుండా ఈ ప్రాంత ప్రజల ప్రజా ఆరోగ్య పరిరక్షణకై ప్రాంతీయ ఆసుపత్రిని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా ఆధునీకరిస్తూ ఈ మధ్య కాలంలో సుమారుగా యాభై కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడమే కాకుండా ఈ జిల్లా ప్రజలు చిరకాల వాంఛ వైద్యకళాశాల ఏరాపటుకు పూర్తి హామీ ఇవ్వడమే కాకుండా శుక్రవారం పరిపాలనా అనుమతులు కూడా మంజూరు ఏస్తూ జి.వో జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జోగారావు ముఖ్యమంత్రికి దన్యవాదాలు తెలియజేస్తూ ఈ కల సహకారం చేసిందేకు ఈ ప్రాంత ప్రజల ఆశ నెరవేర్చేందుకు కృషి చేసిన జిల్లా మంత్రులు, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

### టిడిపి నాయకుడు వెంకటేష్‌ను

# పరామర్శించిన కిమిడి నాగార్జున



**నెల్లిమర్ల, నవంబరు 25 ప్రభాతవార్త :** మండలంలోని సతివాడ గ్రామ టిడిపి నాయకుడు రెల్లి వెంకటేష్‌ను పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున శుక్రవారం పరామర్శ చేశారు. వెంకటేష్ సోదరుడు నవీన్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు నాగార్జున సతివాడ వెళ్లి వెంకటేష్‌ను ఆయన తల్లిదండ్రులను పరామర్శ చేశారు. మనో ధైర్యంతో ఉండాలని సూచించారు. తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అంతకు ముందు పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు,జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న తదితరులు కూడా సతివాడ వెళ్లి ఎంకటేష్‌ను పరామర్శ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆ గ్రామ అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు , పిన్నింటి లక్ష్మనాయుడు, చందక నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు



**గజపతినగరం, నవంబర్ 25 ప్రభాతవార్త :** క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం బొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎపి సిఎం స్పోర్ట్స్ ప్రెస్ మినీ టోర్నమెంటును ఎమ్మెల్యే అప్పలనర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. క్రీడాకారులు జిల్లా రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాలీబాల్, క్రికెట్, కబడ్డీ పోటీల్లో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

# 200 నాటుసారా ప్యాకెట్లు పట్టివేత



**పాచిపెంట, నవంబర్ 25 ప్రభాతవార్త :** 200 సారా ప్యాకెట్లతో అక్రమ రవాణా చేస్తుండగా శుక్రవారం ఉద యం పద్మాపురం జంక్షన్ వద్ద పట్టుకు న్నట్లు ఎస్.ఐ మామిడి వెంకటరమణ విలేకర్లకు తెలిపారు. పోలీసులకు ముందుస్తు సమాచారం మేరకు పద్మాపురం జంక్షన్ వద్ద వలపన్ని నాటుసారా తీసుకొస్తున్న రౌతు శంకరరావును అదుపులోకి తీసుకుని దిచక్రవ వాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. మత్తు పదార్థాలైన ఖైనీ, గుట్కా, గంజాయి, అక్రమ రవాణాకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 26 నవంబర్ 2022

# ఘనంగా అతావుల్లా బాబా జయంతోత్సవ వేడుకలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం సూఫీ మహనీయులు హాజరత్ ఖాదర్ వలీ బాబా ప్రియ శిష్యులు, సూఫీ పరంపర వారసులు ఆధ్యాత్మిక చక్రవర్తి, సూఫీ మహరాజ్ హాజరత్ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబావారి 86వ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని పవిత్ర శుక్రవారంనాడు ఖాదర్ బాబా దర్గా, దర్బార్‌లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం ఖురాన్ పఠనం, ప్రార్థనలతో అతావుల్లా బాబా తనయులు, ధర్మకర్త డా.ఎండీ ఖలీల్ షరీఫ్ షా భక్తులకు బాబా వారి జన్మదిన ముబారక్ తెలిపారు. అనంతరం ఏటికే-వెలుగు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వస్త్రాలు, పండ్లు పంచిపెట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు లంగర్‌లో అన్న సమారాధన చేశారు. శుక్రవారం సాయంత్రం ఖాదర్ బాబా దర్గాలో బాబా వారికి చాదర్ సుగంధ, గులాబీల సమర్పణ చేశారు. దర్బార్‌లో అతావుల్లా బాబావారి కోసం ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధనను నిర్వహించి, వేలాదిగా తరలి వచ్చిన భక్తులు, ప్రజలకు దివ్యన్యన ప్రసాదాన్ని అందించారు. ఈ వేడుకల్లో అతావుల్లా బాబా వారి ప్రేమిక బృందం లింగం రవిబాబు, శరత్‌బాబు, బసివిరెడ్డి కంబాల, మహేష్, రామిరెడ్డి, బంకు శ్రీను, భీమవరం ప్రసాద్, వైజాగ్ సుబ్రహ్మణ్యం, మరిశర్ల సీతాపతిరావు, డాక్టర్ అవసరాల శ్రీధర్, చౌదరీ బాబాయ్, అవసరాల సంతోష్‌కుమార్, సిద్దిక్, ప్రసాద్ రావు, ఆడిటర్ రవి, ముజాఫర్లు మక్బుల్ ఖాన్, అరీఫ్, బాబా, భవానీ, పి.రమేష్, జైరాజ్ పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు

### – రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 25 ప్రభాతవార్త :** అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఓటు హక్క కల్పించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2023 ప్రక్రియపై శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్త ఓటర్ల జాబితాపై దృష్టిసారించామన్నారు. 17 నుంచి 19 ఏళ్ళ వయస్సు ఉన్నవారి వివరాలను సేకరించి, వారందరికీ ఓటుహక్కు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా విద్యాసంస్థల్లో పెద్దఎత్తున అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఖచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహయ రిటర్నింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రత్యేక ఓటర్లు జాబితా సవరణ ప్రక్రియపై నియోజకవర్గాలవారీగా సమీక్షించన ఆయన అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని అదేసమయంలో అనర్హులను తొలగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఒ గణపతిరావు, ఆర్డీఒలు ఎం.వి సూర్యకళ, శేషశైలజ, అప్పారావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు సూర్యనారాయణ, సుదర్శనదొర, వెంకటేశ్వరరావు, పద్మలత, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మహేష్ పాల్గొన్నారు.

# వైసీపీ నేత జనసేనలో చేరిక




**గంట్యాడ, నవంబర్ 25 ప్రభాతవార్త :** గంట్యాడ మండలం కొత్త వెలగాడ గ్రామంలో గల గ్రీన్‌బ్రీజ్ రిసార్ట్స్‌లో మాజీ వైకాపా సాంస్కృతిక విభాం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సత్యనారాయణ శుక్రవారం జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.ఎస్ మాట్లాడుతూ యువత భవిష్యత్ కోసం నూతన రాజకీయాలకు శ్రీకారం చుట్టిన పవన్ కల్యాణ్ ఆశయాలు పార్టీ సిద్దాంతాలు నచ్చి పార్టీలో చేరానని గతంలో ప్రజారాజ్యం పార్టీలోనూ ప్రస్తుత అధికార వైసిపిలను సాంస్కృతిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చేసిన అనుభవం ఉందని, జనసేన బలోపేతం కోసం తమవంతు కృషి చేస్తానని జనసేన పార్టీ 2024లో గెలుపు దిశగా అహర్నిశలు పని చేస్తానని అన్నారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, ఎం.సత్యనారాయణ, తేడా రామకృష్ణారావు, పార్టీ పెద్దలు నాదెండ్ల మనోహర్‌ను సత్కరించారు.

# గొండయ్యపాలెం పోలింగ్ కేంద్రం సందర్శన



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 25 ప్రభాతవార్త :** డెంకాడ మండలం మోదవలస గ్రామ పంచాయతీ పరిధిలో గొండయ్యపాలెం గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని రాష్ట్రఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం సందర్శించారు. ఓటర్ల జాబితా సవరణ నమోదు కార్యక్రమంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జాయింట్ మయూరఅశోక్, ఆర్డీఒ సూర్యకళ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్యపీఠంలో భారీ ఇరుముడి కార్యక్రమాలు



**కొమరాడ నవంబర్ 25 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో శివిని గ్రామం దరి వేంచేసి యున్న శ్రీ సూర్యపీఠంలో మండల దీక్ష పూర్తి చేసుకున్న శ్రీ అయ్యప్ప స్వామి దీక్షాపరులైన భక్తులచే ఇరుముడి కార్యక్రమం జరిగింది. సుమారు రెండు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆ స్థాన మంటపంలో ఇరుముడి కార్యక్రమం చాలా బాస్కర ఋుసి వాటికలో పూజా దీక్ష కార్యక్ర మాలు నిర్వహించగా, శ్రీ సూర్యపీఠం ముందు బాగాన గల సయోధ్య మైదానంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అశేషశీముషీనిధి బ్రహ్మశ్రీ వేనుకోటి నరహరిశాస్త్రి ఆశీస్సులతో శ్రీ నాగేశ్వస్వామి గురుస్వామి, శ్రీశ్రీనివాస గురుస్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించగా, వేమకోటి వివేకానంద, టి.రామకృష్ణశర్మలు వైదిక సహకారం అందించారు. వై.సంతోష్‌స్వామి మండల దీ వనరుల సమకూర్చగా అన్నదాన కార్యక్రమం స్వాములందరూ సమిష్టిగా నిర్వహించారు. అనంతరం శబరిమలేశుని దర్శనానికి యాత్రగా బయలుదేరారు.

# తొలి వన్డేలో భారత్‌పై కివీస్ గెలుపు



**ఆక్లాండ్:** న్యూజిలాండ్‌ప్యటనలో టీమిండియా జోరుకు బ్రేక్‌పడింది. మూడు టి20ల సిరీస్‌ను 1:0తో కైవసంచేసుకున్న టీమిండియా వన్డేసిరీస్‌లో జోరుకును కొనసాగించలేకపోయింది. శుక్రవారం తొలిమ్యాచ్‌లో బౌలింగ్‌లో విఫలం అయిన గబ్బర్‌సేన ఏడు వికెట్ల తేడాతో కివీస్‌చేతిలో ఓటమి పాలయింది. 307 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. టీమిండియా ఫలితాన్ని న్యూజిలాండ్స్ ఇన్నింగ్స్ 40వ ఓవర్‌శాసించింది. శార్దూల్‌ఠాకూర్‌వేసిన ఈ ఓవరే మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్ అయింది. 39వ ఓవర్‌వరకూ భారత్ విజయావకాశాలు సజీవంగా

## శార్దూల్ వైఫల్యంతోనే టీమిండియా ఓటమి

ఉంటే 40వ ఓవర్‌లో టామ్ లాథమ్ ఒక సిక్స్, నాలుగు బౌండరీలతో 25 పరుగులు చేయడంతో మొత్తం కివీస్‌వైపు మ్యాచ్‌మళ్లింది. శార్ధూల్ వేసిన ఈ ఓవర్ తొలిబంతిని టామ్ లాథమ్ డీప్ బ్యాక్‌వార్డ్ దిశగా సిక్సర్ బాదాడు. రెండోబంతిని శార్ధూల్ వైడ్ వేయగా ఎక్స్‌ట్రా బాల్‌ను ఠాకూర్ బౌండరీకి తరలించాడు. తర్వాత మరో మూడు బంతులను బౌండరీలుగా మలిచాడు. తీవ్ర ఒత్తిడికి గురైన ఠాకూర్ చివరిబంతిని మరోవైడ్ వేయగా మరో ఎక్స్‌ట్రా డెలివరీకి సింగిల్ తీసిన లాథమ్ సెంచరీపూర్తిచేసుకున్నాడు.

పదేపదే షాట్ బాల్స్‌వేసిన శార్దూల్ మూల్యం చెల్లించుకున్నాడు. కేన్ విలియమ్సన్ టామ్ లాథమ్ నాలుగో వికెట్‌కు 221 పరుగుల భాగస్వామ్యం బ్రేక్‌చేసినా ఫలితం మారేది. పేలవమైన బౌలింగ్‌తో టీమిండియా సులువుగా గెలిచేమ్యాచ్‌ను చేజార్చుకుంది. మ్యాచ్ అనంతరం ఇరుజట్ల కెప్టెన్లుకూడా శార్దూల్ వేసిన 40వ ఓవరే టర్నింగ్ పాయింట్‌అని అంగీకరించారు. ముందు బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లకు 306 పరుగుల భారీస్కోరుచేసింది. శ్రేయస్ అయ్యర్ 76 బంతుల్లో నాలుగుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 80 పరుగులుచేసింది. శిఖర్ ధావన్ 77బంతుల్లో 13 ఫోర్లతో 72 పరుగులు చేస్తే శుభ్‌మన్‌గిల్ 65 బంతుల్లో ఒకఫోర్, మూడు సిక్స్‌లతో 37 నాటౌట్‌గానిలిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్‌సౌథీ, లూకీ ఫెర్గుసన్ మూడేసి వికెట్లుతీయగా ఆడమ్ మిల్నే ఒక వికెట్‌తీసాడు. లక్ష్యఛేదనకు దిగిన న్యూజిలాండ్ 47.1 ఓవర్లలో మూడు వికెట్లకు 309 పరుగులుచేసింది. టామ్ లాథమ్ 104 బంతుల్లో 19 ఫోర్లు, ఐదు సిక్స్‌లతో 145 నాటౌట్‌గా నిలిచాడు. అజేయశతకంతో చెలరేగాడు.

కేన్ విలియమ్సన్ 98 బంతుల్లో ఏడుఫోర్లు, సిక్స్‌తో 94 నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో ఉమ్రాన్ మాలిక్ రెండు వికెట్లు తీయగా శార్ధూల్ ఠాకూర్ ఓ వికెట్‌తీసాడు. మిగతా బౌలర్లు దారుణంగా విఫలం అయ్యారు. మూడు వన్డేల సిరీస్‌లో న్యూజిలాండ్ 1:0తో ఆధిక్యంతో నిలిచింది. రెండో వన్డే ఆదివారం జరుగుతుంది.



## హోరాహోరీ పోరులో వేల్స్‌జట్టుపై ఇరాన్ గెలుపు

**దోహా:** ఫిఫా ప్రపంచపక్‌లో ఇరాన్ బోణీకొట్టింది. శుక్రవారం జరిగిన తమ రెండోమ్యాచ్‌లో ఇరాన్ 2:0తో వేల్స్‌పై గెలిచింది. ఇంజ్యూరీ టైమ్‌లో గోల్స్‌చేసిన రూజ్‌బె చేష్మీ 90ప్లస్ ఎనిమిది నిమిషాలు, రామిన్ రిజయాన్ 90 ప్లస్ 11వ నిమిషంలో ఇరాన్‌కు అద్భుత విజయాలిచ్చారు. మ్యాచ్ ఆరంభంనుంచి ఇరుజట్లు హోరాహోరీ తలపడ్డాయి. వేల్స్ గోల్‌పోస్ట్‌లోకి ఇరాన్ ఆటగాళ్లు పదేపదే దాడిచేసినా ఫలితం లేదు. వేల్స్ డిఫెన్స్ విభాగం పాదరసంలా కదలడంతో ఇరాన్ ఆటగాళ్లు ఎంతో కష్టపడాల్సివచ్చింది. దాంతో ఇరుజట్లు ఫస్టాఫ్‌లో ఒక్కగోల్‌కూడాచేయలేదు. సెకండాఫ్‌లోనూ హోరాహోరీగా తలపడ్డాయి. అయితే వేల్స్‌గోల్‌కీపర్ వేన్ హెన్నెస్సీ అత్యుత్సాహం జట్టుకొంపముంచింది. ఇరాన్ ప్లేయర్‌ను కట్టడిచేసే సమయంలో హద్దులు దాటిన హెన్నెసీ ప్రత్యర్థి ఆటగాడు గాయపడేలా దురుసుగా ప్రవర్తించాడు. 86వ నిమిషంలో ఈ ఘటనచోటుచేసుకోగా రిఫరీ రెడ్‌కార్డ్ జారీచేసి కఠినచర్యలు తీసుకున్నాడు. దాంతో ఫిఫా ప్రపంచకప్‌లో రెడ్‌కార్డ్ అందుకున్న తొలి ఆటగాడిగా వేల్స్‌గోల్‌కీపర్ రికార్డుకెక్కాడు. ఊహించని ఘటనతో వేల్స్ తీవ్రంగా నష్టపోయింది. పదిమందితోనే మ్యాచ్‌కొనసాగించింది. దీనితో ఇరాన్ ఆటగాళ్లు వేల్స్ గోల్‌పోస్ట్‌పై దాడికి దిగారు. నిర్ణీత సమయంవరకూ పోరాడిన వేల్స్ డిఫెన్స్ ఇంజ్యూరీటైమ్‌లో చేతులెత్తేసింది. ఇరాన్ 2:0తో ఆధిక్యం సాధించింది. అదేజోరులో మ్యాచ్‌ను ముగించి అద్భుత విజయం సాధించింది. తొలిమ్యాచ్‌లో ఇంగ్లండ్‌చేతిలో ఇరాన్ 6:2 తేడాతో చిత్తుగా ఓడింది. తాజా విజయంలో పాయింట్స్ టేబుల్‌లో ఖతా తెరిచి ఇరాన్‌రెండోస్థానంలో ఉంది. అమెరికాతో ఈనెల 30వ తేదీ ఇరాన్ తమ తదుపరిమ్యాచ్ ఆడుతుంది.

## బౌలింగ్ లోపంవల్లే ఓటమి

### మ్యాచ్ అనంతరం కెప్టెన్‌శిఖర్‌ధావన్



**ఆక్లాండ్:** మైదానపరిస్థితులకు తగినట్లుగా బౌలింగ్‌చేయక పోవడమే తమ ఓటమిని శాసించిందని టీమిండియా తాత్కాలిక కెప్టెన్ శిఖర్‌ధావన్ అన్నాడు. ఎక్కువగా షాట్ ఆఫ్ లెంగ్త్ బాల్స్ వేయడం కొంప ముంచిందన్నాడు. న్యూజిలాండ్‌తో శుక్రవారం జరిగినమ్యాచ్‌లో టీమిండియా ఏడువికెట్లతేడాతో ఓటమి పాలయినసంగతి తెలిసిందే. లాథమ్ దూకుడుగాఆడి మ్యాచ్‌ను తమనుంచి లాగేసుకున్నాడన్నాడు. మైదానంకు తగినట్లు బౌలింగ్‌చేయడంలో విఫలం అయ్యామని చెప్పిన ధావన్ 40వ ఓవర్ టర్నింగ్‌పాయింట్ అయిందన్నాడు. ఇతర గ్రౌండ్లకంటే ఆక్లాండ్ గ్రౌండ్ భిన్నంగా ఉంటుందని, ఈ గ్రౌండ్‌కు తగినట్లుప్రణాళికలు వేయాల్సిందని ఎక్కువగా షాట్‌బాల్‌సవేసి మూల్యం చెల్లించామని అన్నాడు. టామ్‌లాథమ్ మాపై ఎదురుదాడికి దిగి మ్యాచ్ లాగేసుకున్నాడన్నాడు. 40 ఓవర్‌లో వరుసబౌండరీలతో మ్యాచ్‌మలుపులే తిప్పేసాడని, మాచ్ కదలికలు కూడా మారిపోయాయని ధావన్ అంగీకరించాడు. ఆటలో గెలుపు ఓటములు సహజం. జట్టులో ఉన్నది అంతా యువకులే. ఈ ఓటమి వారికి మంచి గుణపాఠం అని బౌలింగ్, ఫీల్డింగ్ విభాగంలోమెరుగుపడాలిస ఉంది. బ్యాటింగ్‌లోమరికొంత రాణించాలని ధావన్ వెల్లడించాడు.

## మెస్సీ రికార్డుబ్రేక్‌చేసిన రొనాల్డో



దోహా: ఖతార్‌వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్‌పోరులో పోర్చుగల్ జట్టులో ఆడిన క్రిస్టియానో రొనాల్డో తొలిగోల్ చేయడంతోపాటు లియోనల్ మెస్సీ రికార్డును కూడా బ్రేక్ చేసాడు. గడచిన ఐదు వరల్డ్ కప్‌ల్లో ప్రతి టోర్నీలోనూ గోల్స్ చేసిన ఏకైక ఆటగాడిగా రికార్డు సాధించాడు. 2006లో ఇరాన్‌పై తన తొలిగోల్‌సాధించాడు. పెనాల్టీ కిక్‌ను గోల్‌గా మలిచి జట్టుకు విజయం తెచ్చాడు. ఆ తర్వాత ప్రతి మ్యాచ్‌లోను ఏదో ఒక గోల్‌చేసాడు. 2006 తర్వాత వరుసగా వరల్డ్‌కప్‌ల్లో రొనాల్డో తన జట్టుతరపున గోల్స్‌చేసాడు. ఖతార్ టోర్నీకి ముందు ప్రపంచకప్‌లలో అధికగోల్స్‌చేసిన ప్లేయర్‌గా లియోనల్ మెస్సీ ఉన్నాడు. ఆతడు 19 మ్యాచ్‌ల్లో ఆరుగోల్స్ సాధించాడు. సౌదీపైకూడా ఈసారి గోల్‌చేసాడు. 20 మ్యాచ్‌ల్లో ఏడుగోల్స్‌గా మెరుగుపరుచుకున్నాడు. అదేసమయంలో రొనాల్డ్ ఈ వరల్డ్‌కప్‌ప్రారంబానికిముందువరకూ 17 మ్యాచ్‌ల్లో ఏడు గోల్స్‌తో ఉన్నాడు. ఘనాపై గోల్‌తో తనుకూడా 18 మ్యాచ్‌ల్లో ఎనిమిది గోల్స్‌గా రికార్డుసాధించాడు. దీనితోప్రపంచకప్ పోరులో అత్యధిక గోల్స్‌సాధించిన ప్లేయర్‌గా మెస్సీ రికార్డును రొనాల్డో బ్రేక్‌చేసినట్లయింది.

## శార్దూల్ బౌలింగే మాకు బలాన్నిచ్చింది

### కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్



**ఆక్లాండ్:** శక్తివంతమైన భాగస్వామ్యంతో ఆక్లాండ్‌గ్రౌండ్‌లో ఎలాంటి లక్ష్యం అయినా ఛేదించవచ్చున్న ఫార్ములాతోనే భారత్‌ను ఓడించామని న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అన్నాడు. టామ్‌లాథమ్ అసాధారణ బ్యాటింగ్‌తో రాణించాడని కొనియాడాడు. పరిస్థితులకు తగ్గట్లు ఆడి విజయం సాధించామన్నాడు. మ్యాచ్ సగం వరకూ భారత్ లక్ష్యం పోరాటంచేయగమనిపిం చిందని, ఆరంభంలో వికెట్ టర్న్ అవడంతో బ్యాటింగ్‌కు ఇబ్బంది పడ్డామని, క్రాస్ సీమర్స్‌కు అడ్వాంటేజ్ లభించిందన్నాడు. మిడిల్ ఓవర్లలో మేం ఇద్దరం ఏ ఓవర్‌లో కొట్టాలన్నది చర్చించుకున్నామని స్విచ్‌షాట్లతో లాథమ్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టేసాడన్నాడు. శార్ధూల్ 40వఓవర్ ఐదు బౌండరీలతో మ్యాచ్‌ను మావైపు తిప్పేసుకోగలిగామని చెప్పాడు.

## ఎస్ బ్యాంకు కో-ఓనర్‌కు బెయిల్

**న్యూఢిల్లీ, నవంబరు 25:** మనీలాండరింగ్ కేసులో జైల్లో ఉన్న ఎస్ బ్యాంకు సహ వ్యవస్థాపకుడు రాణా కపూర్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.466.51 కోట్ల అక్రమ నగదు చలామణి కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనను విచారిస్తోంది. 2020లో అక్రమ నగదు చలామణి నిరోధక చట్టం కింద రాణా కపూర్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. గతంలోనూ ఆయన అనారోగ్య కారణాలతో ట్రయల్ కోర్టులో బెయిల్‌ను కోరినప్పటికీ, తనపై ఉన్న నేరారోపణలను తీవ్రమైనవిగా పరిగణిస్తూ కోర్టు నిరాకరించింది. తాజాగా ఛార్జ్‌షీటు ప్రక్రియ పూర్తయిన కారణంగా తనను కస్టడీలో ఉంచడం అవసరం లేదని, అనారోగ్య కారణాలను పరిగణలోకి తీసుకుని బెయిల్ ఇవ్వాలని కోరిన కపూర్ అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు అంగీకరించింది. కాగా భారీగా రుణాలు మంజూరు చేయడం ద్వారా రాణా కపూర్ కుటుంబం ఆధ్వర్యంలోని కంపెనీలు రూ.4,300 కోట్ల విలువైన ప్రయోజనాలు పొందారనే ఆరోపణలను ఈడీ చేసింది. ఎస్ బ్యాంకులో రాణా కపూర్ బాధ్యతలు చేపట్టిన సమయంలో మొత్తం రూ.30వేల కోట్ల విలువైన రుణాలను మంజూరు చేశారు. ఇందులో రూ.20వేల కోట్ల వరకు మొండి బకాయిలుగా మారాయని ఈడీ వెల్లడించింది. అంతేకాకుండా పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల నుంచి రుణాలను సేకరించే విషయంలో కూడా లంచాలు తీసుకుని ఆయా కంపెనీల విషయంలో ఉదాసీనంగా ఉన్నారు. అందుకే ఆయా రుణాలు నిరర్థక ఆస్తుల కింద మారాయని ఈడీ పేర్కొంది. ఈ ఆరోపణలకు సంబంధించి సిబిఐ కూడా విచారణ నిర్వహించింది. ఇటీవలే ఛార్జ్‌షీటును కూడా దాఖలు చేసింది. ఈ క్రమంలోనే రాణా కపూర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా, కోర్టు అనుమతించింది.



## సిజిటి క్రమబద్ధీకరణకు కేంద్రం కసరత్తు

**న్యూఢిల్లీ, నవంబరు 25:** దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను నిర్మాణాన్ని హేతుబద్ధీకరించే అంశాన్ని కేంద్ర ఆర్థికశాఖ పరిశీలిస్తున్నట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. సారూప్యత ఉన్న ఆస్తుల మధ్య సమానత్వం, ఇండెక్సేషన్ లాభాల మదింపు ప్రాతిపదిక సంవత్సరాన్ని సమీక్షించడం వంటి మార్పులు చేసే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఒక యేడాది కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకొని ఉన్న షేర్లపై 10శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను విధిస్తున్నారు. స్థిరాస్తులు, రెండేళ్ల కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకొని ఉన్న నమోదుకాని షేర్లు. మూడేళ్ల కంటే ఎక్కువ కాలపరిమితి ఉన్న ఆభరణాలు, డెట్ సాధనాల విక్రయంపై 20శాతం పన్ను వర్తింపచేస్తున్నారు. పన్ను రేట్లను హేతుబద్ధీకరించడంతోపాటు దీర్ఘకాలిక మూలధన లాభాలను



లెక్కించేందుకు పరిగణనలోకి తీసుకునేగడువును మార్చే అంశాన్ని ఇప్పుడు రెవెన్యూ శాఖ పరిశీలిస్తోందని సదరు అధికారి తెలిపారు. వచ్చే యేడాది ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే 2023-24 బడ్జెట్‌లో దీనికి సంబంధించిన ప్రకటన ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రాతిపదిక సంవత్సరాన్ని మార్చాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

## నిలిపివేసిన పాత ఖాతాలకు మస్క్ గ్రీన్ సిగ్నల్

**వాషింగ్టన్, నవంబరు 25:** ట్విట్టర్‌లో పలు మార్పులు తీసుకొస్తున్న కొత్త యజమాని ఎలాన్ మస్క్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పలు కారణాలతో గతంలో నిలిపివేసిన ఖాతాలకు 'క్షమాభిక్ష' పెడుతున్నట్లు ప్రకటించారు. వచ్చే వారం నుంచే ఆ ఖాతాల పునరుద్ధరణ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్లు ట్విట్టర్‌లో వెల్లడించారు. ట్విట్టర్‌లో నిలిపివేసిన ఖాతాలకు క్షమాభిక్ష పెట్టాలా, వద్దా అన్నదానిపై మస్క్ పోలింగ్ నిర్వహించారు. ఈ పోలింగ్‌లో 31.6 లక్షల మంది పాల్గొన్నారు. 72.4శాతం మంది అనుకూలంగా ఓటెయ్యగా, 27.6శాతం మంది వ్యతిరేకించారు. అత్యధిక మంది క్షమాభిక్షకు ఓకే చెప్పడంతో మస్క్ ఆ ఖాతాలను పునరుద్ధరించేందుకు సిద్ధమయ్యారు. ప్రజలు చెప్పారు. వచ్చే వారం నుంచి ఈ క్షమాభిక్ష మొదలవుతుంది. ప్రజల మాటే దేవుడి మాట అని మస్క్ శుక్రవారం ట్వీట్ చేశారు. విద్వేషపూరిత పోస్టులు, నకిలీ సమాచార వ్యాప్తి తదితర కారణాలతో గతంలో పలువురి ఖాతాలను ట్విట్టర్ నిలిపివేసిన విషయం విదితమే. ఇందులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలువురు ప్రముఖులు కూడా ఉన్నారు. అయితే ట్విట్టర్‌ను మస్క్ హస్తగతం చేసుకున్న తర్వాత ఆ ఖాతాలను పునరుద్ధరిస్తారని ఊహాగానాలు వచ్చాయి.



# వాణిజ్యం

## ఆంక్షలతో ఫాక్స్‌కాన్ ఉద్యోగులు పరార్

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ప్రపంచంలోనే అతిపెద్ద ఐఫోన్ల తయారీ సంస్థ చైనాలోని ఫాక్స్‌కాన్ జెంగ్ జౌ ప్లాంట్ మరిన్ని కష్టాల్లో కూరుకుపోతోంది. ఒకవైపు మళ్లీ రికార్డుస్థాయిలో విజృంభిస్తున్న కరోనా, లాక్‌డౌన్, ఆంక్షలకు తోడు 20 మందికిపైగా ఉద్యోగులు కంపెనీ నుంచి పారిపోవడంతో ఐఫోన్ల ఉత్పత్తి అగమ్యగోచరంలో పడింది. దీంతో ఆపిల్ ఐఫోన్ 14 సిరీస్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిరాశే ఎదురుకానుంది. పైగా వీరంతా దాదాపు కొత్తవారే, అధిక జీతాలు, బోనస్‌లో ఆఫర్ చేసిన తీసుకున్న వారే కావడం విశేషం. 10వేల యువాన్‌లను తీసుకొని గందరగోళంలో ఉన్న ప్లాంట్‌ను విడిచి పెట్టాలనుకునే ఉద్యోగులకు ఆఫర్ చేసిన తర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటికే ఐఫోన్‌ల ఉత్పత్తి క్షీణించవచ్చనే అంచనాల మధ్య తాజా సంఘటనతో నవంబరు షిప్‌మెంట్స్ 30 శాతానికిపైగా పడిపోతాయనే వార్తలపై ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై ఫాక్స్‌కానక్ష వ్యాఖ్యానించడానికి నిరాకరించింది. సంవత్సరాంతపు సెలవుల సీజన్‌కు ముందు ఎలక్ట్రానిక్స్ తయారీదారులు సాధారణంగా బిజీగా ఉండాల్సిన తరుణంలో ఈ పరిణామాలు ఎలక్ట్రానిక్ ఉత్పత్తిపై భారీ ప్రభావం చూపిస్తాయని ప్రధానంగా ఆపిల్ లాంటి సంస్థలకు తీవ్ర దెబ్బ అని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే తాజాగా ఉద్యోగుల నిష్క్రమణలుతో నవంబరు చివరి నాటికి పూర్తి ఉత్పత్తిని పునఃప్రారంభించాలనే కంపెనీ లక్ష్యానికి ఇది విఘాతమేనని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 70శాతం ఐఫోన్ షిప్‌మెంట్‌లను ఇక్కడి నుంచే ఉత్పత్తి చేస్తోంది. ఫాక్స్‌కాన్ ఈ నెల ప్రారంభంలో బోనస్‌లు, అధిక జీతాలను అందచేస్తూ హైరింగ్ డ్రైవ్‌ను ప్రారంభించింది. అయినా ఫలితం దక్కడం లేదు.



## స్టాక్ మార్కెట్లకు స్వల్ప లాభాలు

**ముంబై, నవంబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఆద్యంతం ఒడుదుడుకుల మధ్య కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 20.96 పాయింట్లు లాభపడి 62,293.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 28.65 పాయింట్లు పెరిగి 18,512.75 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టైటాన్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎస్‌బిఐ, నెస్లే ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలో పూర్తిగా తమ పెట్టుబడుల్ని ఉపసంహరించుకునేందుకు పిఎన్‌బికి ప్రభుత్వం అనుమతించిన నేపథ్యంలో కంపెనీ షేరు ఇంట్రాడేలో 8శాతానికిపైగా పెరిగి రూ.54.90 వద్ద 21 నెలల గరిష్టానికి చేరింది. చివరికి 5.11శాతం పెరిగి రూ.53.45 వద్ద స్థిరపడింది.



## అన్నీ స్వచ్ఛంద రాజీనామాలే: అమెజాన్

**న్యూఢిల్లీ, నవంబరు 25:** భారత్‌లో ఏ ఉద్యోగినీ తాము బలవంతంగా విధుల నుంచి తొలగించలేదని అమెజాన్ ఇండియా కేంద్రప్రభుత్వానికి తెలిపింది. తాము ఇచ్చిన ప్యాకేజీని అంగీకరించి వారే స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకున్నారని పేర్కొంది. భారత్‌లో పెద్ద ఎత్తున ఉద్యోగుల్ని అమెజాన్ ఇండియా తొలగించి కార్మిక చట్టాల ఉల్లంఘనకు పాల్పడిందంటూ నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ (ఎన్ఐటిఇఎస్) కేంద్ర కార్మిక శాఖకు ఇటీవల ఫిర్యాదు చేసింది. దీనిపై కార్మిక శాఖ అమెజాన్‌కు నోటీసులు జారీచేసింది. దీనిపై అమెజాన్ ఇండియా తన స్పందనను తెలియచేసింది. బెంగళూరులోని డిప్యూటీ లేబర్ కమిషనర్ ముందు అమెజాన్ ప్రతినిధి నేరుగా హాజరవ్వాల్సి ఉన్నప్పటికీ, లిఖిత పూర్వకంగానే సమాధానం తెలియచేసింది. యేటా అన్ని విభాగాల్లోని ఉద్యోగులపై తాము సమీక్ష నిర్వహిస్తామని, పునర్వ్యవస్థీకరణ అవసరమని భావిస్తే ఆ ప్రక్రియను చేపడుతుంటామని అమెజాన్ తన స్పందనలో పేర్కొంది. పునర్వ్యవస్థీకరణ అవసరమని భావిస్తే పరిహార ప్యాకేజీ చెల్లిస్తుంటామని చెప్పింది.




## టివిఎస్‌లో క్యాస్ట్రాల్‌కు 7% వాటా

**ముంబై, నవంబరు 25:** టివిఎస్ ఆటోమొబైల్ గ్రూపు అనుబంధ సంస్థకి మొబిలిటీ సొల్యూషన్స్‌లో 7.09 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు ల్యూబ్రికెంట్స్ తయారీ సంస్థ క్యాస్ట్రాల్ ఇండియా లిమిటెడ్ శుక్రవారం తెలిపింది. ఈ ఒప్పంద విలువ రూ.487.5 కోట్లు. ఈ వ్యూహాత్మక పెట్టుబడి ద్వారా ఐసిఇ వాహనాలు, విద్యుత్తు వాహనాల సర్వీసు, నిర్వహణలో క్యాస్ట్రాల్ ఇండియా తన ఉనికిని విస్తరించుకోనుంది. అందుకు 'మైటివిఎస్' డిజిటల్ సాధనాలు ఉపయోగపడతాయని కంపెనీ తెలిపింది. అలాగే ఇరు కంపెనీలు తమ కార్యకలాపాలను భారత్ వెలుపలకు కూడా విస్తరించేందుకు ఈ భాగస్వామ్యం దోహదం చేయనుంది. క్యాస్ట్రాల్‌కు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 110 పట్టణాల్లో 220 ప్యాసింజర్ కార్ వర్క్ షాప్‌లు, ద్విచక్రవాహనాల కోసం 42 ఎక్స్‌ప్రెస్ ఆయిల్ ఛేంజ్ ఔట్‌లెట్లు ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.